# శ్రీఅన్నపూర్ణావ్రతము–శ్రీపాదుకాకల్పము.

(శ్రీభవిష్యోత్తరపురాణోక్త విధానముననుసరించినది)

(శ్రీకాశీఅన్నపూర్ణాదేవి వ్రతవిధానము–స్తోత్రములు)

**రచన**

'సాహిత్యవిద్యాప్రవీణ','రాష్ట్రభాషాప్రవీణ'

'సంస్కృతభాషాకోవిద'

'విద్యావారిధి(పి.హెచ్.డి. వ్యాకరణ శిక్షాశాస్త్రములు)

**"శ్రీపాదుక" ఆచార్య కొల్లూరు అవతార శర్మ**

ఎం.ఏ. (సంస్కృతం)., ఎం.ఏ.(తెలుగు), బి.యస్.సి.,

బి.ఇడి., పి .హెచ్.డి. అలంకారశాస్త్రము.,

ఆంధ్రవిశ్వవిద్యాలయ స్వర్ణపతక గ్రహీత,

శ్రీపీఠపురస్కారగ్రహీత,

శ్రీకల్యాణానందభారతీపురస్కారసమ్మానితుడు,

విశ్రాంత సంస్కృతాచార్యుడు,

**"కాశీవాసి"**

అన్నిహక్కులు గ్రంథకర్తవి.

# శ్రీఅన్నపూర్ణావ్రతము-శ్రీపాదుకాకల్పము

ప్రథమ ముద్రణ - ప్రతులు - 500
జయనామ సంవత్సరం మార్గశీర్షమాసం (డిసెంబరు-2014)

మూల్యము - యథాశక్తి -యథామతి
(ఇచ్చిన విరాళము గ్రంథముద్రణకు మాత్రమే వినియోగించబడును)

ప్రాప్తి స్థానము -
'శ్రీపాదుక' ఆచార్య కొల్లూరు అవతారశర్మ
కాశీనివాస్.ఇంటి నం- డి.48/ 74
శ్రీకాశీ అన్నపూర్ణ ట్రస్ట్. వృద్ధాశ్రమం కాంపౌండ్.
మిశిర్ పోక్ర,
వారణాశి -221001
ఫోన్స్:- +91 9889376033

ప్రింటర్స్
పద్మనాభ ఆఫ్‌సెట్ ప్రింటర్స్
నాగేశ్వరరావు వీధి, రామారావుపేట,
కాకినాడ-533004
ఫోన్ - 0884-6588013

# విషయసూచిక

1. ముందు మాట .................................. 4
2. ప్రవేశిక ........................................ 6
3. శ్రీఅన్నపూర్ణావ్రతవిధానం ..................... 19
4. **శ్రీఅన్నపూర్ణాప్రాతఃస్మరణస్తోత్రమ్** .......... 24
5. శ్రీఅన్నపూర్ణా సుప్రభాతస్తోత్రమ్ ............... 25
6. పంచోపచార పూజ ........................... 27
7. వ్రతమంటపము ................................ 28
8. శ్రీఅన్నపూర్ణాయంత్రము ........................ 29
9. శ్రీఅన్నపూర్ణావ్రతము.................................. 30
10. నీరాజనమ్ ......................................... 61
11. శ్రీఅన్నపూర్ణావ్రతకథ.................................. 63
12. కథాసంగ్రహము ............................... 94
13. శ్రీఅన్నపూర్ణాష్టోత్తరశతనామస్తోత్రమ్.......... 97
14. శ్రీఅన్నపూర్ణాష్టోత్తరసహస్రనామస్తోత్రమ్........99
15. శ్రీఅన్నపూర్ణాష్టోత్తరసహస్రనామావళి.......... 120

---0---

# ముందుమాట

శ్రీకాశీఅన్నపూర్ణాదేవివ్రతం ఉత్తరభారతదేశంలో తత్రాపి కాశీలో విశేషంగా వ్యవహారంలో కనిపిస్తుంది. ఇది మార్గశీర్ష బహుళ పంచమి నుండి పుష్య శుద్ధషష్ఠి వరకు (17 దినములపాటు) దీక్షతో ఆచరించవలసిన వ్రతం. కాశీయాత్ర చేసి శ్రీఅన్నపూర్ణమ్మనారాధించే భక్తులలో నూటికి తొంభైమందికి పైగా తెలుగువారే ఉన్నా, తెలుగునాట మాత్రం ఈ అన్నపూర్ణావ్రతాచరణం- శ్రీసత్యనారాయణవ్రతం, వరలక్ష్మీవ్రతముల వలె ప్రచురంగా కనబడటం లేదు. కారణం, మన ప్రాంతీయ సంప్రదాయాచారాలకనుగుణమైన, ప్రామాణికమైన ఒక గ్రంథము మన తెలుగువారికి లభించకపోవడమే. ఈ లోటును తీర్చి ఆంధ్రులందరూ శ్రీఅన్నపూర్ణాదేవి అనుగ్రహమునకు పాత్రులు కాగలరనే ఆకాంక్షతో, ఆ తల్లిదయతో ఈ కృతినిలా ఆత్మీయులైన తెలుగు భక్తజనానీకానికి అంద జేస్తున్నాను. దీనిని ఆచరించి ఏ కొద్దిమంది తరించినా ఈ కృతి, కారణభూతుడుగా ఆ తల్లి యనుగ్రహపాత్రమైన ఈ శ్రీపాదుక, సుకృతులైనట్లే!

ఇది 17 రోజులపాటు దీక్షతో ఆచరించవలసిన వ్రతమని చెప్పుకున్నాం. తిథిద్వయం అంటే, ఒకరోజున రెండు తిథులు రావడం వంటివి సంభవిస్తే గనుక దినసంఖ్యలో హెచ్చుతగ్గులు కలుగవచ్చు. ఏది ఏమైనా వ్రతం మాత్రం మార్గశీర్ష బహుళ పంచమి నాడు ప్రారంభమై పుష్య శుద్ధషష్ఠి నాడు ముగుస్తుంది.

దీక్షా పూర్వాంగాలుగా, అంటే ప్రతిరోజూ ప్రాతఃస్మరణ, సుప్రభాతస్తోత్రములను. చివరగా నీరాజనస్తోత్రము చదువుకుంటే విశేషానుగ్రహం లభిస్తుంది.

దేశకాలపాత్రతలకనుగుణంగా ఆపద్ధర్మాలుగా, కర్మానుష్ఠానములో, స్త్రీబాలవృద్ధాతురులకోసం కొన్ని వెసులుబాట్లను ధర్మశాస్త్రం అంగీకరించింది. (ఉపవాసముండలేని వారికి ఫలాహారం, అస్వస్థులకు భస్మస్నానం, మంత్రస్నానం, వరసిద్ధివినాయకవ్రతంలో కథాశ్రవణం చేయజాలని వాళ్లకోసం కథాక్షతలను ధరించడంవంటివి కొన్ని ఉదాహరణలు).

నేడు బహుసమస్యలతో సతమతమౌతూ, యాంత్రికంగా జీవనాన్ని సాగిస్తున్న శ్రద్ధాళువులైన భక్తులకోసం ఈ విధమైన కొన్ని వెసులుబాట్లు ఈ కల్పంలో సూచించబడినాయి. యథాయోగ్యంగా వానిని వినియోగించుకుని,

శ్రీ అన్నపూర్ణామాత అనుగ్రహపాత్రులు కావచ్చును.



**--0--**

# ప్రవేశిక

**శ్లో॥ అన్నపూర్ణా కల్పలతా చింతారత్నం చ కామధుక్।**
**భుక్తిముక్తిప్రదా లోకే సైవ సర్వేశ్వరీశ్వరీ॥**

కల్పవృక్షం కామధేనువు, చింతామణి అనేవి సమస్తములైన కోరికలను అడిగినదే తడవుగా అందిస్తాయి. కాని అవి సర్వర్గలోకానికి మాత్రమే పరిమితమై ఉన్నాయి. అమ్మ అన్నపూర్ణ అన్నిలోకాల వారికి అందుబాటులో ఉంటూ, భక్తులైన వారికందరికీ అడగకుండానే అన్ని కోరికలను తీరుస్తుంది. ఆ సర్వేశ్వరేశ్వరి.

ఆమె అనుగ్రహాన్ని అతి సులభంగా పొందడానికి ఆచరించే అర్చావిధానమే ఈ అన్నపూర్ణ వ్రతం. అసలు మనం ఆ అన్నపూర్ణాదేవిని అనుగ్రహాన్ని ఎందుకు పొందాలి? పొందితే మనకొరిగేదిమిటి? పొందకుంటే పోయేదేమిటి? అనే మీమాంస లేదా సంశయములు కొందరికి కలుగవచ్చు. కలగడం మంచిదే. సంశయాలు తీరితే ఎవరూ చెప్పనవసరంలేకుండానే ఆ యమ్మ ఒడిని చేరుకుంటాడు మానవుడు. తత్త్వమాలోచిస్తే ఈ విధమైన ఆలోచన లేదా జిజ్ఞాసను కలుగజేసేది కూడా ఆ తల్లియే. ఇలా మనలో సంశయాలను కలిగించి, వాటిని నివృత్తి చేసి, జ్ఞానం తద్వారా ఆమె సాయుజ్యాన్ని అనుగ్రహించే మహామాయ అన్నపూర్ణ. అందుకే ఆమెను శృతి– **'సర్వచైతన్యరూపాం తాం ఆద్యాం విద్యాం చ ధీమహి, బుద్ధిం యానః ప్రచోదయాత్'** అని బుద్ధి ప్రదాత్రిగా కీర్తించింది. సరే.

అన్నపూర్ణమ్మను ఆరాధిస్తే మనకొరిగేదేమిటి? అనేది మొదటి ప్రశ్న. లోకంలో ప్రతీవ్యక్తీ **"సుఖం మే భూయాత్ – ధుఃఖం మా భూత్"** అంటే నాకు సుఖమే కావాలి దుఃఖం కొద్దిగా కూడా కలుగ కూడదనుకుంటాడు. లోకంలో దుఃఖాలన్నిటిలోను భయంకరమైనది ఆకలి వల్ల కలిగే దుఃఖం. **'కష్టాత్ కష్టతరం క్షుధా'**అని చెప్పబడింది. ద్వాదశ వర్షక్షామాన్ని వర్ణిస్తూ పంచతంత్రంలో **"క్వాపి యాన్తి శిశు పాచతాశనాః"** అంటే ఆకలి బాధతో తమ బిడ్డలను కూడా చంపి తింటూ తిరుగుతారు జనమని వర్ణించబడింది. వనవాస సమయంలో మన పురాణపురుషులైన రామలక్ష్మణులు, ధర్మరాజాదులు కూడా ఈ ఆకలిబాధచే అలమటించి నట్లు తరువాత మనం అన్నపూర్ణా వ్రత కథను చెప్పుకొనే సందర్భంలో తెలుసుకుంటాం.

***మనకు మన సంతతికి తరువాతి తరతరములవరకు ఎన్నడూ ఈ విధమైన ఆకలి బాధకలుగకుండా అనుగ్రహించే దైవము శ్రీ కాశీ అన్నపూర్ణాదేవి మాత్రమే ననే విషయాన్ని శ్రీ కృష్ణభగవానుడు ధర్మరాజుకు, రామలక్ష్మణులకు అగస్త్యమహర్షి బోధించినట్లు భవిష్యోత్తరపురాణంలో*** చెప్పబడింది.

కేవల క్షుద్బాధానివారణకు కాకుండా తరతరాలుగా తరగని సమస్తైశ్వర్యములను సత్సంతానాన్నీ కూడా అన్నపూర్ణాంబిక వ్రతాచరణ ఫలముగా అనుగ్రహిస్తుందనేది వ్రతాచరణ పరాయణలందరకు అనుభసిద్ధమైన విషయం.

ఇప్పటికి అన్నపూర్ణాదేవి సర్వులకు ఆరాధ్య అనగా అవశ్యమారాధింపదగినదనే విషయం తెలిసింది. ఇక ఆరాధన ఎలాగనే మరో సంశయం తలయెత్తడం సహజం.

**'జ్ఞాత్వా కర్మాణి కుర్వీత''** అని శాస్త్రం అంటే చేసే పనులను జ్ఞానము లేదా ఎఱుకతో చెయ్యాలని భావం. ఎవరో ఏదో చెప్పేరని ఏ పనినీ చేయకూడదు. ముఖ్యంగా బ్రహ్మవిద్యకు సంబంధించిన ఉపాసనలను అసలే చేయకూడదు. **"యోర్థజ్ఞ ఇత్ సకలం భద్రమశ్నుతే – నాకమేతి జ్ఞానవిధూత పాప్మా'** అంటున్నది శృతి. అంటే అర్ధజ్ఞానంతో ఉపాసించే వాడు సమస్తమంగళములను పొందుతాడు. తుదకు జ్ఞానముచే కడిగి వేయబడిన పాపములు కలవాడై స్వర్గాన్ని చేరుకుంటాడని భావం. అందుకే శ్రీకృష్ణ భగవానుడు అర్జునునకు భగవద్గీతను పూర్తిగా ఉపదేశించి చివరగా

**ఇతి తే జ్ఞాన మాఖ్యాతం గుహ్యాత్ గుహ్యతరం మయా**
**విమృశ్యైతదశేషేణ యథేచ్ఛసి తథా కురు॥ ( గీ॥18/63)**

అంటాడు. అంటే ''ఈ విధంగా నేను నీకు రహస్యాతి రహస్యమైన జ్ఞానాన్నుపదేశించేను. ఓ అర్జునా! నేనేదో చెప్పేనని కాకుండా నీ బుద్ధితో దీనిని నీవు సమగ్రంగా విమర్శించుకొని, నీ యిష్టానుసారంగా చెయ్యవయ్యా' అని ప్రబోధించేడు. కాబట్టి, మనం కూడా ఈ అన్నపూర్ణా వ్రతం చేసే ముందు అసలు వ్రత మంటే ఏమిటి? వ్రతాధిదేవత యైన ఈ అన్నపూర్ణాదేవి ఎవరు? ఈమె తత్త్వమేమిటి? వ్రతవిధానమేమిటి? దాన్ని ఎవరెవరికి ఉపదేశించేరు? ఎవరాచరించారు? ఎవరాచరించి తరించేరు? మనం ప్రస్తుతం దానిని ఆచరించిగలమా? అని విమర్శ చేసుకోవాలి.

**వ్రతమంటే ఏమిటి?** ఇది మన విమర్శలో మొదటి విషయం. **'వ్రియతే దేవః దేవీ వా అస్మిన్నితి వ్రతమ్'** అర్చన లేదా పూజను చేసుకునే ముందు ఎవరినో ఒక దేవుణ్ణి లేదా దేవీమూర్తిని అర్చామూర్తిగా వరిస్తాం. అలా వరించి ఆ మూర్తిని ఒక పద్ధతిలో అర్చించడాన్ని వ్రత మంటారు. సాధారణంగా వ్రతాన్ని వేదాంగములలో కడపటిదైన కల్పము నుసరించిగాని, పురాణోక్త పద్ధతిలో గాని ఆచరిస్తారు. ప్రస్తుతం మనం**భవిష్యోత్తర పురాణములో చెప్పడిన విధానంలో** శ్రీకాశీ అన్నపూర్ణాదేవిని అర్చామూర్తిగా వరించి శ్రీ కాశీఅన్నపూర్ణా వ్రతమును ఆచరించాలని సంకల్పించుకున్నామని గ్రహించాలి. మనకున్న త్రయస్త్రింశత్కోటి అంటే, ముప్పై మూడు కోట్ల దేవతలలో అన్నపూర్ణామాతనే వరించాము లేదా ఎన్నుకున్నామంటే ఆమె యొక్క తత్త్వమును తప్పకుండా తెలుసుకోవాల్సిందే. లేకుంటే, మన ఎన్నిక (వరణం) అవివేకమే అవుతుంది. కాబట్టి ఆ విషయాన్ని కొద్దిగా ముచ్చటించుకుందాం.

## శ్రీ అన్నపూర్ణాదేవి తత్త్వము

మనం ముచ్చటించుకోబోతున్నది. అన్నపూర్ణాదేవీతత్త్వాన్ని గుఱించి. ఈ సమస్తపదంలో **'అన్నపూర్ణాదేవి - తత్త్వము'** అని రెండు ఉప పదాలు ఉన్నాయి. మొదటిది మనం వరించిన అర్చామూర్తి. రెండవపదం తత్త్వం. ఇందులో మరల రెండు పదాలు కనిపిస్తాయి. **'తత్ - త్వం'** అనేవి. తత్ అంటే ఈ చరాచర ప్రపంచమంతా దేనినుండి ఆవిర్భవించి, విస్తరించి, దేనిలో లయిస్తున్నదో ఆ పరబ్రహ్మ తత్త్వము. అది మహామాయా స్వరూపము. అదేమిటో కాదు అది **త్వం**-నీవే నని బోధిస్తుంది రెండవదైన **'త్వమ్'** పదం, 'త్వమ్' పదానికి నీవు అని అర్థం. కాగా, మనమర్చిస్తున్న అర్చామూర్తి జగత్కారణమైన మహామాయా స్వరూపమేనని, దానినర్చించడంవల్ల అంటే ఈ వ్రతం చేయడం వల్ల ఆమెయే నీవైపోతావని **'తత్త్వం'** పదం బోధిస్తుంది. ఇదీ అన్నపూర్ణా తత్త్వ జ్ఞానం వల్ల కలిగే మహా ఫలం! అంటే, మనము మన సంతతి, పూర్తిగా బ్రతికి యున్నన్నాళ్ళూ సౌభాగ్య సమృద్ధులను అనుభవించి, చివరగా ఆమెలో ఐక్యమైపోతామన్నమాట. ఇంతకు మించి మన జన్మకు చరితార్థత ఏమిటి ఉంటుంది?

**ఎవరీ అన్నపూర్ణ?** మనం ఓటు వేసి అర్చామూర్తిగా స్వీకరించిన అన్నపూర్ణా దేవిని గురించి అవగాహన లేకుండా అర్చించడం అవివేకమే

అవుతుందని చెప్పుకున్నాం. అపారమైన (అనగా, మాటలకు, ఊహలకుకూడా అందని) ఆమె నామ, రూప, తత్త్వములను సమగ్రంగా తెలుసుకోవాలనుకోవడం కూడా అవివేకమేనేమోననిపిస్తుంది. కాని యథాశక్తి యథామతి తెలిసికోడానికి మనం ప్రయత్నిస్తే, ఆ తల్లి మనకు తగినట్లుగా తన తత్త్వాన్ని క్రమ క్రమంగా తెలియచేస్తుంది. అందుకే ఈ వ్రతాన్ని 16 సం.ల పాటు చేయాలని తరువాత 17వ యేట **'ఉద్యాపనము'** అంటే, మనకు వ్రతమును పూర్తిచేసి ఆమెయొక్క పరిపూర్ణ అనుగ్రమును పొందిన అర్హత లభించినట్లుగా వ్రతపరిసమాప్తి చెప్పబడినది. ఈ అర్హత జ్ఞానులకు కొద్ది క్షణాల్లోనే సిద్ధించవచ్చు. జ్ఞానులైనవారు ఆంతరంగా తత్త్వాన్ని దర్శిస్తారు. **'తస్య కార్యం నవిద్యతే'** అట్టివారికి విశేషమైన వ్రతాద్యనుష్ఠానములు అవసరముండదు.

## అంతా నేనే! 'అన్నీనేనే!!

దేవతలకు కూడా ఆమె తత్త్వము అవగతం కాకపోతే వారా తల్లిని **'క్వాసి త్వం మహాదేవీతి?'** అంటే నీవెవరివమ్మా? నీ యథార్థస్వరూపాన్ని తెలుపమని అడిగారు. సమాధానంగా ఆమె **'అహం బ్రహ్మస్వరూపిణీ, మత్తః ప్రకృతి పురుషాత్మకం జగత్– శూన్యం చా శూన్యం చ, అహమానందానానందే. అహం విజ్ఞానా విజ్ఞానే. అహం బ్రహ్మాబ్రహ్మణీ వేదితవ్యే. అహమఖిలం జగత్"** నేను పరబ్రహ్మమును. ప్రకృతిపురుషరూపమైన జగత్తు నానుండే ఆవిర్భవించింది. శూన్యమూ నేనే పూర్ణమూ నేనే. ఆనంద అనానందములు, జ్ఞానాజ్ఞానాలు, మొదలైన ద్వంద్వాలన్నీ నేనే. బ్రహ్మము బ్రహ్మేతరము, ఇలా సమస్తము నేనే అనగా నావిభూతియే నని వారికి తన తత్త్వాన్ని తెలియజేసిందని ఆథర్వశృతి ప్రవచనం.

అమ్మ అన్నపూర్ణ **మహామాయ** – ఈమె శివుని యోగమాయ అని పురాణ ప్రవచనం. భవిష్యోత్తర పురాణం అన్నపూర్ణను **శివుని మాయాశక్తిగా** ఇలా వర్ణించింది.

**యోగమాయాం సమాసాద్య క్రీడతే యో మహేశ్వరః।**
**శివ ఏష ఇయం శక్తిః మాయేయం పురుషస్త్వసౌ॥**
**ఏషా త్రైలోక్యజననీ స్యాన్నపూర్ణా మహేశ్వరీ।**
**దుఃఖ దారిద్ర్యశమనీ సర్వసంపత్సమృద్ధిదా॥**

అంటే తన యోగమాయాశక్తినా(శయించి మహేశ్వరుడు (క్రీడిస్తూ ఉంటాడు. ఆసమయంలో అతడు శివుడు. ఆమె మాయ. లోకవ్యవహారములో అతని యొక్క ఆ **మాయాశక్తి అన్నపూర్ణగా** దుఃఖ దారిద్ర్యములను పోగొట్టి సర్వసంపత్సమృద్ధులనుగ్రహించేదిగా కీర్తింపబడుతున్నదని చెప్పబడింది.

భవిష్యోత్తర పురాణం శివుణ్ణి **'విశ్వనాథుడు'** గాను అతని మాయా శక్తిని **'అన్నపూర్ణ'** గాను స్పష్టంగా నిర్దేశించింది.

**శివ శక్త్యాత్మకం విద్ధి జగదేతచ్చరాచరమ్।**
**యః శివః స హి విశ్వేశః శక్తిర్యా సా చ పార్వతీ॥**
**మాయేతి కీర్త్యతే సృష్టౌ, అన్నపూర్ణేతి పాలనే।**
**సంహృతౌ కాళరాత్రీతి త్రిధాసైవ ప్రకీర్తితా॥**

ఈ జగత్తంతా శివశక్తి స్వరూపమే. శివుడే విశ్వేశ్వరుడు లేదా విశ్వనాథుడు . అతని శక్తియైన పార్వతి సృష్టిసమయంలో **'మహామాయ'** గా పాలన లేదా రక్షణకార్యంలో **'అన్నపూర్ణగా'** సంహారకృత్యంలో **'కాళరాత్రి'** గా అతనికి మూడు రూపాలలోసహచరిగా ఉంటుందని భావం. సృష్టిస్థితిలయతిరోధానానుగ్రహము లనే పంచకృత్యములను నిర్వహించడం కోసం పరబ్రహ్మము శివశక్త్యాత్మకంగా సమష్టిగా, శివుడుగా మహామాయగా, అన్నపూర్ణగా, కాళరాత్రిగా భిన్న భిన్న రూపాలలో ఆవిర్భవిస్తూ ఉంటారు.

శివునియొక్క చైతన్య శక్తియే మహామాయ అని, ఆమె లేకుంటే శివుడు చైతన్య హీనుడైన శవప్రాయుడని సౌందర్యలహరి ప్రారంభశ్లోకంలో శంకరులు కీర్తిస్తారు. **'నచేదేవం దేవో నఖలు కుశలః స్పన్దితుమపి'** అనేదాతని ప్రవచనం. గ్రంథంలో ఆయన ఆ చైతన్యాన్ని మహామాయగా-

**"మహామాయా విశ్వం భ్రమయసి పరబ్రహ్మమహిషి!'** అని కీర్తిస్తారు.

(సౌం.ల శ్లో॥97.)

ఈ మహామాయావిలాసం సప్తశతిలో-

**"జ్ఞానినామపి చేతాంసి దేవీ భగవతీ హి సా।**
**బలాదాకృష్య మోహాయ మహామాయా ప్రయచ్ఛతి॥**
**తయా విసృజ్యతే విశ్వం జగదేతచ్చరాచరమ్।**
**సైషా ప్రసన్నా వరదా నృణాం భవతి ముక్తయే॥**
**సా విద్యా పరమా ముక్తేః హేతుభూతా సనాతనీ।**
**సంసారబంధహేతుశ్చ సైవ సర్వేశ్వరేశ్వరీ॥**

**( సప్తశతి 1/56-58)**

ఆ మహామాయా చైతన్యం కారణపురుషులైన హరి హరాదులను సైతం తన మోహజాలంలో బంధిస్తుంది. ఆమెయే ఈ చరాచర జగత్కార్యాన్ని నిర్వహిస్తూ ఉంటుంది. ఆమె ప్రసన్నురాలై భక్త మానవులకు భుక్తి ముక్తులను రెండింటినీ అనుగ్రహిస్తు అనుగ్రహిస్తుంది. జననమరణభ్రమణరూప సంసారంలో బంధించడం, అలా బంధింపబడినవారిని విముక్తులను గావించడం రెండూ ఆమెయొక్క లీలా విలాసాలు.

ఆమె యొక్క పుంరూపావిర్భావమే విశ్వనాథుడు. శైవాగమాలు శివుడే సృష్టిస్థితి సంహారాలను **'భవ-మృడ-హర'** నామధేయములతో నిర్వర్తిస్తాడని,

**"సంహారస్తు హరాయత్తః ఉత్పత్తిర్భవనిర్మితా।**

**రక్షా తు మృడసంలగ్నా సృష్టిస్థితిలయే శివః" ॥**- అని పేర్కొన్నాయి. భవుడుగా శివుడు సృష్టికార్యాన్ని నిర్వహించినపుడు మహామాయగా అతనికి సహకరించిన చైతన్యశక్తి **'భవాని'**. ఆమెయే పాలయిత్రిగా **'అన్నపూర్ణ'**గా కీర్తించబడుచున్నది.

**'మహామాయ' కాశిలో 'భవాని'గా 'అన్నపూర్ణ'గా ఆవిర్భవించుట-**

**"దేవానాం కార్య సిద్ధ్యర్థం ఆవిర్భవతి సాయదా**
**ఉత్పన్నేతి తదాలోకే సానిత్యా ప్యభిధీయతే"**

**(సప్తశతి 1/65)**

మహామాయ దేవకార్య నిర్వహణార్థమై లోక కల్యాణం కోసం ఆవిర్భవించి అంతర్హితమైపోతూ ఉంటుంది. యథార్థంగా ఆమె శాశ్వతమైన ఉనికి కలది.

లోక కల్యాణార్థమై ఆమె కాశీనగరంలో అన్నపూర్ణగా అవతరించిన వైనమును వివరించే ఉపాఖ్యానాలు కొన్నింటిని యథామతి (నాకు తెలిసినంతవరకు) వివరించే ప్రయత్నం చేస్తాను.

మహామాయ కాశిలో భవానిగా అన్నపూర్ణగా ఆవిర్భవించుట-

**1) భవానీ మాత** - పరబ్రహ్మమే ప్రకటితమై ఈక్షాసంకల్పములతో తననుండి జగత్తును సృష్టించి దానిలో ప్రవేశించిందని శృతి,

**"అసదేవ సోక్యుదమగ్ర ఆ సీత్తస్మాద సతో సదజాయత - తదైక్షత - సో కామయత బహుస్యాం ప్రజాయేయేతి...**

**తత్సృష్ట్వా తదేవానుప్రావిశదితి' (తైత్తరీయశృతి)**

దీని కనుగుణంగా పురాణం–

**స్వ విగ్రహాత్స్వయం సృష్టా స్వశరీరానపాయినీ।**

**... ... ... ... ... ... ... ... ... ... ... ... ...**

**సా శక్తిః ప్రకృతి ప్రోక్తా స పుమానీశ్వరః స్మృతః।**

**... ... ... ... ... ... ... ... ... ... ... ... ...**

**పంచక్రోశ పరీమాణే స్వపాదతలనిర్మితే।**
**మునే! ప్రళయ కాలేఽపి న తత్ క్షేత్రం కదాచన।**
**న విముక్తం హి శివాభ్యాం యదవిముక్తం తతో విదుః॥**

**... ... ... ... ... ... ... ... ... ... ... ... ...**

**పర్యంకభూతం శివయోర్నిరన్తర సుఖాస్పదమ్॥"**

**(కాశీఖండం- 26అధ్యా/శ్లో21-31)**

సృష్టికి పూర్వం అనభివ్యక్త స్థితిలో నున్న బ్రహ్మము సృష్టిచేయసంకల్పించి, తన శరీరమునుండి తన కన్న భిన్నముకాని ప్రకృతి – పురుషులను– శివశక్తులుగా ఆవిర్భవింపచేయగా వారు పంచభూతములు, సూర్యచంద్రులు గ్రహతారకల కన్నముందుగా తమ పాదతలమునుండి పంచక్రోశ పరిమాణముతో జ్యోతిర్మయ లింగరూపమైన కాశీ పట్టణాన్ని సృష్టించారు. ప్రళయకాలంలో కూడా వారు దానిని విడువక పరమానంద నిర్భరులై విహరిస్తారు కావున దానికి **'కాశి'** అనగా ప్రకాశ స్వరూపమైనది, **ఆనందవనము, అవిముక్తక్షేత్ర**మని, అన్వర్థనామధేయములేర్పడినవి.

సృష్టికర్తయైన భవుని రాణియైన **'భవాని'**గా పాలయత్రీ శక్తియైన **'అన్నపూర్ణ'** ప్రప్రథమంగా కాశీలో అవతరించింది.

## కాశీమాహాత్మ్యము

**శ్రీ కాళరాజః ప్రమథాధిప స్తథా।**
**నందీశ భృంగీశ మునీశ సూర్యాః।**
**ఆజ్ఞాం త్వదీయాం ప్రసమీక్షకా ముహుః**
**కాశ్యాం స్థితిః ప్రాప్నువతః సుఖాయ॥ (కాశీరహస్యం)**

కాలాధినేతయైన భైరవుడు, ప్రమథగణాధినాథుడైన నంది,భృంగి, మునులు, ఆదిత్యులు వీరంతా అన్నపూర్ణామాత ఆదేశంకోసం నిరీక్షిస్తూ ఉంటారు. ఆమె అభ్యనుజ్ఞ లభిస్తే చాలు, కాశీలో నివసించే భాగ్యం

లభిస్తుందని వారి ఆకాంక్ష!
**'స్వర్గవాసముకంటె కాశీ వాసమే గొప్పది!'** అని దేవతలు అనుకుంటూ ఉంటారు.

**వరమేతే పక్షిమృగాః పశవః కాశివాసినఃర।**
**యేషాం న పురనరావృత్తిః న దేవా నపునర్భవాః॥**
**కాశీస్థైః పతితైస్తుల్యాః న వయం స్వర్గిణః క్వచిత్।**
**కాశ్యాం పాతాద్భయం నాస్తి స్వర్గేపాతాద్భయం మహత్॥**
**శశకైర్మశకైః కాశ్యాం యత్పదం హేలయాప్యతే**
**తత్పదం నాప్యతేఽ_న్యత్ర యోగయుక్త్యాపి యోగిభిః॥**
**(కాశీఖండం 3 అధ్యా 74-78)**

అగస్త్యుని సందర్శించడానికై కాశీనగరమును ప్రవేశించిన దేవతలు కాశీవాసుల సౌభాగ్యాన్నిలా కీర్తిస్తారు 'కాశీలో నివసిస్తున్న పశుపక్షి కీటకాది నీచ ప్రాణులు కూడా మనకంటే భాగ్యశాలులు. ఎందుకంటే, వారికి మరల పునర్జన్మ ఉండదు. కాశిలోనున్న పతిత చండాలురు కూడా స్వర్గవాసుల మైన మనకన్నా ధన్యులు. వారికి కాశీవాసము వలన ముక్తి సునిశ్చితమై యున్నది. పుణ్యఫలము యొక్క అనుభవము పూర్తయిన వెఇటనే దేవతలమైన మనకు స్వర్గవాసము నశించి మరల జన్మింపవలసియున్నది. కాశిలో జన్మించిన శశకమశకాది క్షుద్రజంతు కీటకములు హేలగా పొందు ముక్తిని, యోగాభ్యాసనిరతులైన యోగీశ్వరులు సైతము పొందజాలరు" ఈ విధంగా దేవతలచే కాశికాపట్టణం **"విశ్వనాథనగరీ గరీయసీ'** అని కీర్తింపబడినది.

శివుని కట్టెదుట నిలచి ఒక్కసారి రెండు చేతులు జోడించి నమస్కరిస్తే చాలు మరుక్షణంలో మోక్షాన్ని అనుగ్రహిస్తాడు. అందుకే ఆ విశ్వనాథునికి **క్షణముక్తేశ్వరు**డని ప్రసిద్ధి. గోదావరీ తీరంలో ముక్తేశ్వరంలో ఆయన ముక్తి కాంతా సమేతుడై **'క్షణముక్తేశ్వరుడు'**గా అవతరించాడు.

ఎదురుగా పోనవసరంలేదు. చేతులు జోడించి నమస్కరింప నవసరం లేదు, స్మరింపనవసరంకూడా లేదు, స్మరిద్దామనుకుంటే చాలు, అమ్మ భవాని అతనికి సాయుజ్యముక్తిననుగ్రహిస్తుంది. అలాంటి దయాసముద్రయైన భవానీతత్త్వాన్ని శ్రీశంకరులు సౌందర్యలహరిలో-

**'భవాని! త్వం దాసే మయి వితర దృష్టిం సకరుణా-**
**మితి స్తోతుం వాంఛన్ కథయతి భవాని త్వమితి యః।**
**తదైవ త్వం తస్మై దిశసి నిజ సాయుజ్యపదవీం**
**ముకున్దబ్రహ్మేంద్రస్ఫుటముకుటనీరాజితపదామ్॥'**-అనే 22వ శ్లోకంలో చక్కగా వివరిస్తారు.**'భవాని!'** అనేది అమ్మవారి సంబోధన. భవుని రాణీ! అని అర్థం. **'భవాని' అనే క్రియాపదం**కూడా సంస్కృతభాషలో ఉంది. దాని అర్థం-'నేను (నీవు) అవుతాను' అని. ఒక భక్తుడు,"అమ్మా! భవానీ! దాసుడనైన నాపై నీ కృపాదృష్టిని సారించవమ్మా! అని ప్రార్థిద్దామనుకుని, తడబడి **'భవాని నీవు'**అని అన్నాడట! అంతే! ఆతల్లి భవాని అనే క్రియాపదం యొక్క అర్థాన్ని మాత్రమే సంభావించి, యుగయుగాలుగా తన సాయుజ్యాన్ని కోరుతూ, తలలువంచి తన పాదాలకు నమస్కరించి నిరీక్షిస్తున్న బ్రహ్మోపేంద్రమహేంద్రాదులను కాదని, ముందుగా ఆ భక్తార్భకునికి తన సాయుజ్యమును అనుగ్రహించినదట! అర్భకులైన బిడ్డలపై తల్లికి జాలి యెక్కువగా ఉండడం సహజం కదా!

ఈ భవానీమాత నేడు అన్నపూర్ణాలయంలోని రామమందిరంలో కాళీమాతకు మహాలక్ష్మికి మధ్యలో ప్రతిష్ఠింపబడి దర్శనమిస్తున్నది.

**2.విశ్వభుజాదేవి-ఆది అన్నపూర్ణ:-**దివోదాసు శివలింగప్రతిష్ఠచేసి, నిర్యాణము జెందిన పిమ్మట శివుడు బ్రహ్మాదిదేవతలచే కాశీనగరమునకు ఆహ్వానింపబడినవాడై, పార్వతీగణనాథులతోకూడ దివోదాసేశ్వర ప్రతిష్ఠా ప్రదేశమునకు విచ్చేసెను. శివుడు విశ్వనాథుడుగను, పార్వతీదేవి విశ్వభుజా దేవిగను, గణపతి ఆది ధుంఢిగణపతిగను, అవతరించారు. ఇచటి విశ్వభుజాదేవి ఆది అన్నపూర్ణగా ఆరాధింపబడుతున్నది. ప్రస్తుతము ధర్మేశ్వరాలయ ప్రాంగణములోని ధర్మకూపానికి ప్రక్కగా వటసావిత్రి మందిరమువద్ద ఆదిఅన్నపూర్ణేశ్వర్యాలయంలో దివోదాసేశ్వర, ఆదివిశ్వనాథ, విశ్వభుజా,(ఆది) ధుంఢిగణేశ్వరులను దర్శించవచ్చును.(కాశీఖండములో దివోదాసనిర్యాణము, విశ్వభుజాదుల అవతరణము వర్ణింపబడినది, కాని అన్నపూర్ణాదేవి పేరు మాత్రము ఎచ్చటను ప్రకటింపబడకపోవుట విశేషము.

## 3. అక్షినిమీలనక్రీడ:-

అమ్మ లీలావిలాసాలన్నీ జగత్కల్యాణం కోసమే! అవి ఆమెకు మాత్రం

వినోదక్రీడలు. ఈ అక్షినిమీలనక్రీడ అలాంటిదే! అక్షినిమీలనమంటే కన్నులను మూయడమని అర్థం. ఒకనాడు కైలాసంలో పరమేశ్వరుడు పద్మాసనంలో ఏకాంతంలో కూర్చునియున్న సమయంలో, పార్వతీమాత వెనుకగా వచ్చి, తన కోమలహస్తములతో అతని కన్నులను మూసివేసినదట! అంతే, మరుక్షణమే లోకాలన్నీ అంధకారబంధురములై, విలవిలలాడిపోయాయి. వెంటనే పరిస్థితిని గమనించి, పరమేశ్వరుడు గోముగా ఆమె చేతులను క్షణకాలంలోనే తొలగించి లోకాలననుగ్రహించేడు. లోకపాలకులమైన మనం మన వినోదంకోసమిలా లోకములకు బాధనుకలిగించడం తప్పిదమే అవుతుంది. కావున, దానిప్రాయశ్చిత్తముగా నీవు ముందుగా కాశీనగరమున **'అన్నపూర్ణ'**గా ఆవిర్భవించి, మన బిడ్డలవంటి ప్రాణులకు 'క్షుద్బాధ' లేక 'అన్నార్తి' కలుగకుండా సంరక్షించివలసినది' అని యాదేశిస్తాడు. ఆవిధంగా మహా మాయావతారమైన పార్వతి కాశీలో **'అన్నపూర్ణ'**గా ఆవిర్భవించింది.

**(ఈ కథ శ్రీగణపతి సచ్చిదానంద ఆశ్రమం వారు అక్టోబరు 2000 నవరాత్ర్యుత్సవాల సందర్భంగా ఆంగ్లభాషలో ప్రకటించిన, 'అన్నపూర్ణ' అనేపుస్తకంలో 9వదైన ప్రాచీనకథాధ్యాయంలో 23వ పుటలో 'కాశీపురాధిదేవత-అన్నపూర్ణ' అనే శీర్షికతో మొదటికథగా ప్రకటింపబడినది)**

## 4) ద్యూత క్రీడా వినోదము (పాచికలాట)

**'జ్ఞానినామపి చేతాంసి దేవీ భగవతీ హి సా।**
**బలాదాకృష్య మోహాయ మహామాయా ప్రయచ్ఛతి" (సప్తశతి)**

అమ్మ మహామాయ ఎలాంటి జ్ఞానుల మనస్సులనైనా మోహపాశంతో బలీయంగా ఆకర్షించి, బంధించేస్తుందని భావం. సర్వజ్ఞుడైన సదాశివుని, విశ్వరూపుడైన విష్ణువును కూడా సమ్మోహితులను చేసి వారికి, **'అన్నము మాయ పరిధిలోకి రాదు. పరబ్రహ్మ స్వరూపము,*'అన్నం బహ్మేతి' 'అన్నాద్భవన్తి భూతాని'*** అని ప్రబోధించడానికై కాశిలో భుక్తి ముక్తి ప్రదాయినిగా అన్న పూర్ణాదేవిగా ఆదిపరాశక్తి ఆవిర్భవించినదని ఒక ఐతిహ్యం ప్రచారంలోఉంది. ***(వీకీపీడియా- అన్నపూర్ణాదేవీ - అనే ఇంటర్నెట్ వెబ్‌సైట్‌లోను, హిందూ బ్లాగ్ సైట్‌లో కాపీరైట్ హక్కులతోను కనిపిస్తుంది).*** సంగ్రహంగా, ఆ దంతకథలు లేదా స్థలపురాణాలకు సంబంధించిన విషయాలను కొద్దిగా పరామర్శించి, తరువాత తత్త్వవిచారణ చేసుకుందాం.

**కథాసంగ్రహం:-**అది కైలాసం. ఆదిదంపతులు వినోదంకోసమని

పాచికలాడుకుంటున్నారు. ఆట చాలా పట్టుగా సాగుతోంది. వినోదం కాస్తా విజిగీష అంటే, గెలవాలనే కోరికగా మారింది. శివుడు తన త్రిశూలాన్ని, పార్వతి తన ఆభరణాలను పందెంగా పెట్టుకున్నారు. పార్వతీమాత పాచిక పారింది. శివుడు త్రిశూలాన్ని కోల్పోయాడు. దానిని తిరిగి గెలుచుకునేటందుకై మరల, మరల ఆడి తన సర్వాభరణములను, చంద్రకళను, తుదకు భిక్షాపాత్రనుకూడా కోల్పోయి, నిరాశా నిస్పృహలతో దేవదారువనంలో ఉండగా, విశ్వాత్మకుడైన విష్ణుమూర్తి గమనించి, అతనిని పరామర్శించి మరల పాచికలాడమని, ఈసారి గెలుపు తథ్యమని చెప్పి పంపిస్తాడు. ఆవిధంగానే శివుడు మరల ఆడి విజయం సాధిస్తాడు. పార్వతి విష్ణుమాయను (కనుకట్టు)గా గ్రహించి శివునిపై కోపిస్తుంది. వారి వివాదం చిలికిచిలికి గాలివానగా పరిణమిస్తున్న సమయంలో విష్ణుమూర్తి కలుగజేసుకుని వారిని శాంతపరుస్తాడు. ఈ సందర్భంగా వారిమధ్య పరస్పర ఆధిక్యాలకి సంబంధించి జరిగిన వేదాంత చర్చలో సర్వము– అనగా భుక్తి, తదాధారమైన అన్నము మెదలు అంతా మాయేనన్న శివుని వాదాన్ని నిరాకరించి నిరూపించడానికై హఠాత్తుగా తన(శక్తి)ని ఉపసంహరించి అదృశ్యమైపోతుంది పార్వతి. లోకాలన్నీ అన్నార్తితో అలమటించిపోసాగాయి. పాపం! శక్తిహీనుడైన పశుపతి, ప్రాణుల ఆన్నార్తిని వారించలేకపోయాడు.**తుదకు అన్నము పార్వతీమాత స్వరూపమే! పరబ్రహ్మమేనన్న ఆమె వాదాన్ని శివకేశవులిరువురూ ఒప్పుకున్నారు. శివుడు రోజూ విశ్వనాథునిగా ఆమెనుండి ఆదిభిక్షను స్వీకరిస్తానంటాడు.** దేవతలంతా ఆదిపరాశక్తినావిర్భవించి లోకాలను రక్షింపవలసినదిగా వేడుకున్నారు. బిడ్డల అన్నార్తిని వారించడంకోసం ఆమె నిరతాన్నదాత్రిగా, శివకేశవులకేకాక ముప్పైమూడు కోట్ల దేవతలకు అధివాసమైన వారణాసిలో భుక్తిముక్తులను తన నిరంతరకృపాకటాక్ష వీక్షణములనందిస్తూ సర్వలోక సంరక్షణపరాయణగా'**అన్నపూర్ణ**'గా, '**భవాని**'గా, మహాశక్తి పీఠాధిష్ఠాత్రియైన'**విశాలాక్షి**'గా మూడు రూపాలతో ఆవిర్భవించింది.

**అన్నపూర్ణ, భవాని, విశాలాక్షి,**అనే మూడూ పార్వతీదేవియొక్క విభవావతారాలు లేదా ప్రతిరూపాలనే విషయాన్ని,**అన్నపూర్ణోపనిషత్తు**లో ఋభువచనం ప్రమాణీకరిస్తున్నది. ఆయన తన ఉపాసనకు మెచ్చి అన్నపూర్ణాదేవి ప్రత్యక్షమై ఆత్మవిద్యాప్రబోధమును చేసిన **అన్నపూర్ణాదేవిని విశాలాక్షి, పార్వతి, భవానీనామములతో** సంబోధిస్తూ ఇలా కీర్తిస్తాడు–

*"ఏవం గతే బహుదినే ప్రాదురాసీన్మమాగ్రతః।*
*అన్నపూర్ణా విశాలాక్షీ స్మయమానముఖాంబుజా॥*
*అహెూ వత్స! కృతార్థో–సి వరం వరయ మా చిరమ్।*

*ఏవముక్తో భవాన్యా వై మయోక్తం మునిపుంగవ!*
*ఆత్మతత్త్వం మనసి మే ప్రాదుర్భవతు పార్వతి!"*

**(అన్నపూర్ణోపనిషత్తు-ప్రథమాధ్యాయం).**

ఇలానే నారాయణభట్టు తన త్రిస్థలీసేతుమాహాత్మ్యంలో అన్నపూర్ణాదేవిని శరణాగతి చేస్తూ 'పార్వతీ, విశాలాక్షీ, భవానీనామాలను ఆమెకు పర్యాయములుగా ఇలా ప్రస్తుతిస్తారు.

**శ్లో॥ శివే! సదానందమయే హృధీశ్వరి! శ్రీపార్వతి! జ్ఞానమయోంబికే! ఉమే!**
**మాతర్విశాలాక్షి! భవాని! సుందరి! త్వామన్నపూర్ణే! శరణం ప్రపద్యే॥**

(ఈ శ్లోకాన్ని బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మగారు కాశీలో విశాలాక్షీ శక్తిపీఠాన్ని గురించి ప్రవచించే సందర్భంలో ఉదహరించి స్వహస్తములతో నాకు తమ అభిప్రాయముతో పాటుగా వ్రాసి యిచ్చినారు.)

కథకు సంబంధించిన ప్రామాణికతను చర్చిస్తూ,శుష్కతర్కము నవలంబించి కాలాన్ని వ్యర్థంచేసుకునేకంటే, ఆస్తిక్యబుద్ధితో దేవతాస్వరూపాన్నారాధించి తరించడం మంచిదని నా వ్యక్తిగతమైన అభిప్రాయం. అందుకే జగద్గురువులెవరూ ఈ ఆవిర్భావాన్ని శంకించనూలేదు ఖండించనూలేదు. శ్రీశంకరులు తాత్త్వికంగా అన్నపూర్ణా, భవానీ, విశాలాక్షీ తత్త్వాలను తమ రచనలలో (అన్నపూర్ణాష్టకం- సౌందర్యలహరి,శ్లో॥ భవాని త్వం...22., శ్లో॥ దృశా ద్రాఘీయస్యా...57.) విశదపరిచారు.

**5.** ప్రస్తుత అన్నపూర్ణావ్రతకథలో అన్నపూర్ణాదేవి ధనంజయుడనే బ్రాహ్మణుని అనుగ్రహించి, అతనికి వ్రతమాహాత్మ్యాన్ని వివరిస్తూ, చివరగా కాశీవాసియైన అతనిని-

**" కురు వ్రతం సదా మహ్యం తవానుగ్రహకామ్యయా।**
**యాస్యామి కాశ్యాం, విశ్వేశాద్దక్షిణే మే గృహం కురు॥**
**(వ్రతకథ.శ్లో॥162॥)**

కాశీలో నీవు సదా నా వ్రతాన్ని చేస్తూ ఉండు. నిన్ననుగ్రహించడంకోసం నేను కాశీకి వస్తాను. కాశీలో అవతరించిన నాకోసం విశ్వనాథునకు దక్షిణంగా(కుడివైపు) నాకోసం ఒక మందిరాన్ని నిర్మించు''-అని ఆదేశించింది.ప్రస్తుతం విశ్వనాథునికి దక్షిణంగా ఉన్న అన్నపూర్ణాలయం ఇదేననిపిస్తుంది.

6.'చరిత్రపుటలని తిరగేస్తే...ఇందోర్ మహారాణి అహల్యాబాయి హోల్కర్ 1785లో ఇప్పుడున్న ఆలయాన్ని నిర్మించేరు. లాహోర్ రాజైన రాజా రంజిత్‌సింగ్ 1839లో ఆలయగోపురానికి బంగారురేకును తాపడం చేయించారు. అప్పటినుండి విశ్వనాథుని మందిరం **'బంగారుమందిరం'**గా పిలువబడుతోంది.' *(శ్రీకాశీ కథామృతం. చూ॥పుటలు-97-98)* మహారాష్ట్ర ప్రభువైన పీష్వాబాజీరావు 1729లో అన్నపూర్ణాలయాన్ని నిర్మించినట్లు, 1977లో ప్రస్తుతం అన్నపూర్ణాలయంలో **బంగారుతల్లిగా విరాజిల్లుతూన్న అన్నపూర్ణమ్మ,** ఆమెకు ఎడమభాగంలో **శ్రీదేవి,** కుడివైపు **భూదేవి**ల స్వర్ణవిగ్రహాలను, ఎదురుగా **భిక్షాపాత్రధారియైన శివుని** రజతవిగ్రహాన్ని, శ్రీశృంగేరీ జగద్గురువులు ఆవిష్కవించారు ***(Goddess Annapoornadevi Temple Near Kasi Viswanath Temple Kasi India* www.Astrology for you.com).**

**ఇక తాత్త్వికసమాలోచనవిషయానికొస్తే-**

చరాచరప్రాణికోటులను నిరతాన్నదానముచే పాలించే **మాతృమూర్తి అన్నపూర్ణ!** కాశీవాసుల కష్టాలను తీర్చి ఇష్టాలనిస్తూ రక్షించే **కాశీపురాధీశ్వరి అన్నపూర్ణ!** స్మరణమాత్రముచేతనే జ్ఞానవైరాగ్య సాయుజ్యములనిచ్చే **భవాని అన్నపూర్ణ.** భగవాన్ శ్రీరమణులకు నిత్యస్మరణీయుడైన ఋభుమహర్షికి అద్వైతపరమార్థమును బోధించిన **గురుమూర్తి అన్నపూర్ణ!** *(అన్నపూర్ణోపనిషత్తు -ఋభునిదాఘ సంవాదం-ప్రథమాధ్యాయం).*

తన కరుణాకటాక్షవర్షణముతో సాధకలోకాన్ని సంతృప్తి పరచే **విశాలాక్షి అన్నపూర్ణ!** సమష్టి, వ్యష్టి కుండలినిగా బాహ్యాంతరజగజ్జాలమును నడిపించే **మహామాయ అన్నపూర్ణ!**

ఈ విధంగా ఆమెను సంభావించి ఆతల్లి ప్రచోదనతో నేచేసుకున్న 'అక్షరార్చన' కు ప్రతిరూపమే ఈ ***"శ్రీపాదుకాకల్పము".*** అమ్మ మహామాయావిలాసవిభ్రమంగా దీనిని ఆమెపాదాలకే అంకితంచేస్తూ

**కాశీవాసి,**

**జయ కార్తీకశుద్ధ నవమీ స్థిరవారం.**

## శ్రీఅన్నపూర్ణావ్రతవిధానం

సంగ్రహంగా ఈ వ్రతవిధానాన్ని సమీక్షించుకుందాం. దీనికి ఆధారం భవిష్యోత్తరపురాణంలోని శ్రీకృష్ణయుధిష్ఠిర సంవాదరూపంలో నడిచిన శ్రీ అన్నపూర్ణావ్రతకథ.

**వ్రతమండపం**– వ్రతారంభానికి ముందుగా చక్కని వ్రతమండపమును ఏర్పాటు చేసుకోవాలి. అందుకుగాను రెండుమూరలు లేదా మూడడుగుల సమచతురస్ర మండపమును, అరటిమొక్కలు, మామిడాకుల తోరణములు, రక్తవర్ణపుష్పములు లేదా తత్కాలలబ్ధములైన రంగురంగుల పువ్వులతో అలంకరించి, దానిపై అష్టదళపద్మవము, లేదా స్వస్తికములను ముగ్గుగా వేసి, దానిపై సరిగంచు వస్త్రమును రెండుపొరలుగా పరచి, దానిపై శేఋంబావు (5పావుశేర్ల) ధాన్యమును ప్రస్థముగా పరచవలెను.

దాని మధ్యభాగములో బాగుగాపండిన వరివెన్నులతో, ధాన్యపు కంకులతో కల్పవృక్షమును దాని మూలములో, యథాశక్తి సింహాసనమును, దానిపై చంద్రకళతో కూడిన కిరీటమును ధరించి, నగుమోముతో, కుడి చేతిలో రత్నఖచితస్వర్ణకలశమును, యెడమచేతితో బంగారుగరిటను ధరించిన శ్రీఅన్నపూర్ణామాతయొక్క అర్చామూర్తిని, తూర్పుముఖంగా స్థాపించుకుని, దానిచుట్టూ షోడశదళపద్మమును వేసి,దాని దళములలో నందిన్యాది హసిన్యంతలైన పదహారుమంది పరివారదేవతలను ప్రతిమారూపంలోగాని, పుష్పాక్షతలతో ఆవాహనచేసిగాని అర్చించాలి. దక్షిణభాగంలో నేతిదీపాన్ని, ఉత్తరంగా తైలదీపాన్ని అఖండంగా వెలిగించాలి. వ్రతంచేసే యజమానుడు పశ్చిమముఖంగా గాని, ఉత్తరముఖంగాగాని కూర్చోవాలి.

### వ్రతవిధానం–నియమావళి

1.వ్రతాన్ని మార్గశీర్ష బహుళపఞ్చమినాడు ప్రారంభించాలి. ఆరోజున ఉదయాన్నే గంగాది పుణ్యనదీజలములో గాని, లేదా ఆయా తీర్థనదీమతల్లులను మనసా స్మరిస్తూ తలస్నానముచేసి, శ్రీఅన్నపూర్ణావిశ్వనాథులను ప్రార్థించి, వ్రతాచరణమునకుపక్రమించాలి.

2.ఇందుకు పూర్వాంగాలుగా ప్రచురింపబడిన ప్రాతఃస్మరణ,సుప్రభాతములను చదువుకొనవచ్చును.

**3.తోరము**–పట్టుదిగాని లేదా నూలుదారం 16పోగులుండేలా చుట్టి,

దానికి 17 గ్రంథులు (ముడులు) వేసి తోరముగాకట్టి, దానిని పూర్తిగా కుంకుమాంకితము గావించి, గ్రంథులకు గంధమునద్ది, ఆయా గ్రంథ్యధిదేవతలను, పూజించి, ఒక చిన్న పళ్లెములో ఐదుపిడికిళ్ల ధాన్యము లేదా బియ్యము పోసిదానిపై తోరమునుంచి, ప్రధానాధిష్ఠాన దేవతగా, శ్రీఅన్నపూర్ణాదేవినాహ్వానించాలి.

4. తరువాత ఆ తోరమును పురుషులు కుడిచేతికి, స్త్రీలు ఎడమచేతికి ధరించాలి.

5. అర్చన, కథాశ్రవణము పూర్తయినపిమ్మట, తోరమును చేతినుండి విడదీసి, మరునాడు పూజలో దానిని ధరించాలి.

6. పుష్యశుద్ధపంచమి వరకు 16 లేదా 17రోజులు వ్రతదీక్షబూనినవారు, అధఃశయనబ్రహ్మచర్యములను పాటిస్తూ, క్షారలవణవర్జితమైన సాత్త్వికమైన (ఉప్పుకారములులేని) ఆహారాన్ని మితంగా భుజిస్తూ, సదాచారపరాయణులై ఉండాలి. పుష్యశుద్ధపంచమినాడు సాయంకాలం విశేషపూజానంతరం, కథాకాలక్షేపం, మరునాడుదయం వ్రతపరిసమాప్తి గావించాలి,

**7.వ్రతోద్యాపన–**

16సం॥లు వ్రతముచేసి, 17వ సం॥ మరల యథావిధిగా వ్రతమును పూర్తిచేసి, ఉపదేష్టయైన గురువుకు యథాశక్తి మూడు పట్టువస్త్రములు, గో, భూ హిరణ్యదానములను చేసి అతని ఆశీస్సులను పొందాలి. ఇలా వ్రతమును సాంతము కొనసాగిస్తే, వారికి సర్వసంపత్సమృద్ధులు, మోక్షం లభిస్తాయి. వారి వంశం శాశ్వతంగా అన్నసంపత్సమృద్ధులతో సదా అభివృద్ధి చెందుతూనే ఉంటుంది.

## ప్రదక్షిణము – ప్రాధాన్యము

అన్నపూర్ణార్చనలో ప్రదక్షిణములకు ప్రాధాన్యం చెప్పబడింది. 'గృహం న కాశీ సదృశం' ... 'కాశ్యాం పూజా విశేషతః' కాశికి మించిన వాసము, కాశిలో అర్చనాదులు విశేషఫలితాలనిస్తాయి.

తతోఽపి కోటిగుణిత మన్తర్గేహ ప్రదక్షిణా।
అంతర్గేహాత్ బహుగుణం శ్రీభవాన్యా ప్రదక్షిణా॥
ప్రదక్షిణా కృతాయేన మహాపాతక నాశినీమ్।
అష్టవారం సుకృతిభిః న తేషాంభ్రమణం క్వచిత్॥

కాశీలో చేసిన సామాన్య అర్చనకంటే అంతర్గృహ ప్రదక్షిణ, దానికన్ననూ భవానీదేవి ప్రదక్షిణ బహుగుణిత (కోట్లాదిరెట్లు)ఫలమునిస్తుంది. మహాపాతకములను సైతం నశింపజేసే ఆ తల్లికి ఎనిమిది పర్యాయాలు ప్రదక్షిణ చేస్తే చాలు, మరి ఇకపై జనన మరణ చక్ర భ్రమణ ప్రదక్షిణమనేది ఉండదు. అనగా అతడు జీవన్ముక్తుడైపోతాడు. అతనికి మోక్షం తప్పక సిద్ధిస్తుందని భావం.

ఈ సందర్భంలో దేవీభాగవతం ప్రత్యేకంగా బృహద్రథోపాఖ్యానాన్ని ప్రస్తావించింది.

## బృహద్రథోపాఖ్యానం (శ్రీదేవీభాగవతం ఏకాదశస్కంధం)

పూర్వం బృహద్రథుడనే రాజు ధర్మవర్తనుడై రాజ్యంచేస్తూ ఉండేవాడు. అతనికి పూర్వజన్మపరిజ్ఞానం ఉండేది. ఈ విషయాన్ని తెలిసికొన్న కొందరుమహర్షులు అతనిని దర్శించి అసాధారణమైన జన్మాంతర స్మృతి ఎలా కలిగిందని ప్రశ్నిస్తారు.

బృహద్రథుడు సవినయంగా వారితో–

**శ్రూయతాం మనయః సర్వే మమ జ్ఞానస్య కారణమ్।**
**చక్రవాకః స్థితః పూర్వం నీచయోనిగతోఽ ప్యహమ్॥**
**అజ్ఞానతోఽ పి కృతవాన్ అన్నపూర్ణాప్రదక్షిణమ్।**
**తేన పుణ్యప్రభావేణ స్వర్గే కల్పద్వయ స్థితిః॥**
**త్రికాలజ్ఞానతాప్యస్మిన్న భూజ్జన్మని సువ్రతాః!**
**కో వేద జగదంబాయాః పదస్మృతిఫలం కియత్।**
**స్మృత్వా తన్మహిమానం తు పతంత్యశ్రూణి మేఽ నిశమ్॥**

"నాకు త్రికాల జ్ఞానం కలిగినందుకు గల కారణం వినండి. నేను గత జన్మలో నీచమైన పక్షిజాతిలో చక్రవాకపక్షిగా జన్మించాను. నాకు తెలియకుండగనే అన్నపూర్ణామందిరం చుట్టూ ఒక పర్యాయం ప్రదక్షిణం చేశాను. ఆ పుణ్యప్రభావం చేతనే కాశీవాసం, అక్కడే మృతి, తరువాత రెండు బ్రహ్మకల్పముల పర్యంతం స్వర్గలోక స్థితి, పిమ్మట ఈ విధమైన త్రికాలజ్ఞత్వం

పాటుగా మహారాజాధిరాజ వైభవం నాకు సిద్ధించేయి. జగదంబిక యైన శ్రీఅన్నపూర్ణా పదసేవార్చనాదుల వల్ల కలిగే మహాఫలాన్ని ఎవరు తెలిసికొనగలరు? ఆ మహాఫలాన్ని స్మరించినప్పుడల్లా నా కళ్లనుండి ఆనందబాష్పాలు జాలువారుతాయి' అని చెప్పాడు.

ఈ ఉపాఖ్యానం అన్నపూర్ణాదేవి ప్రదక్షిణ ప్రభావాన్ని వ్రతార్చనల మహాఫలాన్ని తెలియజేస్తుంది.

## దేశకాలాల కనుగుణంగా శ్రీపాదుకా కల్పంలో సూచింపబడుచున్న సవరణలు

1.వ్రత దీక్ష అంటే ఒక అర్చామూర్తిని వరించి దీక్షగా అంటే నియమంగా భక్తిశ్రద్ధలతో పూజించడం, దీక్షా–**"దీయతే శివ సాయుజ్యం –క్షీయన్తే సర్వ సంశయాః"**–అనగా సర్వవిధ సంశయములను నివృత్తి చేసి, జ్ఞానము తద్వారా సాయిజ్యమును అనుగ్రహించే అర్చా విధానమని అర్థం. జ్ఞానము తద్వారా ముక్తి ఒక క్షణ కాలంలోనే సిద్ధిస్తుందని శాస్త్రం. కాగా, దీక్షతో ఒక రోజులో నైనా దేవతానుగ్రహాన్ని పొందవచ్చు. కావున భక్తి శ్రద్ధలతో పదహారు దినముల వ్రతాన్ని **ఒక రోజులోనైనా** ఆచరించవచ్చు. అది **మార్గశీర్ష శుద్ధ పంచమి** పురాణప్రోక్తము కావున శ్రేష్ఠము.లేదా వసంత, శరదృతువులలో, ఏకాదశి, శుక్రవారాల్లో వీలైన శుభదినాల్లో, గృహప్రవేశ, కల్యాణములకు అంగభూతంగా, శుభావహమైన కార్యముగా అన్నపూర్ణా వ్రతము నాచరించి, ఆ తల్లి అనుగ్రహాన్ని పొందవచ్చు. అమ్మ భవాని కరుణా సముద్ర. ఏభావంతో ఎలా అర్చించినా తప్పక సాయుజ్యాన్ననుగ్రహిస్తుంది. **"స్వయం భుక్త్వాత్వలవణం రాత్రౌ కుర్యాన్మహోత్సవమ్"** అనియున్నందున వ్రతాన్ని సాయంసంధ్యలో ప్రారంభించి రాత్రి వ్రతానంతర భజనలు కథమున్నగు వానితో ఉత్సవం చేయాలి. దోరకవిసర్జనము, సకుటుంబక్షమా ప్రార్థనలతో వ్రతం ముగుస్తుంది.

2.పురాణోక్త ప్రకారము 16రోజులు వ్రతం చేయ సంకల్పించిన పక్షంలో, 16 రోజులు తోరమును ధరించి కథాశ్రవణం తప్పనిసరిగా చేయడం కుదరకపోవచ్చు. (ఈరోజుల్లో అంత సమయం ఉద్యోగస్తులకు సులభం కాకపోవచ్చు) కావున తోరమునకు, అంగదేవతలకు పంచోపచారపూజ చేసి, తోరమును ధరించి మొదటిరోజు కథను వినునప్పుడే ఒక పాత్రలో అక్షతలనుంచుకొని, ఆ పాత్రను కుడిచేత పట్టుకుని, కథను విని, కథాక్షతలున్న

పాత్రను- ఉద్యాపన చెప్పియుంచిన గణపతికి, తోరమునుంచి అన్నపూర్ణనావాహన చేసిన కలశమునకు నడుమ-నుంచుకుని, ఆ కథను స్మరించి శ్రద్ధతో కథాక్షతలను ధరించవచ్చును.(మన సంప్రదాయంలో వరసిద్ధివినాయకవ్రతకథాశ్రవణం, పంచాంగశ్రవణం చేయజాలని భక్తులకోసం కథాక్షతలను ధరించి తరించే విధానం ఒక వెసులుబాటుగా కల్పించబడినది కదా. ఇది మనకందరకు అనుభవములో నున్న విషయం.)

3.కల్పోక్తప్రకారంగా రాగి లేక ఇత్తడితో చేయబడిన అర్చామూర్తికి స్వర్ణకిరీటము, చంద్రవంక, ఎడమచేతిలో స్వర్ణకలశము, కుడిచేతిలో బంగారుగరిటెలను అలంకరించడమందరికీ సాధ్యంకాదు. కావున దానికి బదులుగా కాశీవంటి పుణ్యక్షేత్రములలో మనకు అందుబాటులో లభించిన అన్నపూర్ణామూర్తులనే ప్రతిష్ఠించుకుని వానినే స్వర్ణమయములుగా భావించి పూజించుకొనవచ్చును. లేదా సర్వాలంకారసుశోభితగా చిత్రించబడిన చిత్రపటమును గాని, అన్నపూర్ణా మాత యంత్రమును(చూ॥పుట-29)గాని అర్చించుకోవచ్చును.

4. మహానగరములలోను,దేశాంతరములలోను ధాన్యపుకంకులను తెచ్చి కల్పవృక్షమును సమకూర్చుట కష్టము. దానికి బదులుగా, బొమ్మకల్పవృక్షమును తయారుచేసికొని అలంకరించుకొనవచ్చును. అట్లే ధాన్యమునకు బదులుగా బియ్యమును ఉపయోగించవచ్చును.

5. అమ్మ అన్నపూర్ణమ్మ దయాసముద్ర. భక్తులపాలిట కల్పవృక్షము. మన అర్చనలోని అపరాధములను గణింపక, భక్తినే ప్రధానముగా తలచి మనకు సర్వాభీష్టములను, చివరగా సాయుజ్యమును అనుగ్రహిస్తుందనే పరిపూర్ణ విశ్వాసంతో, వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరించాలి.

6.వ్రతపరిసమాప్త్యనంతరము విశేషపూజచేసి, అన్నకూటము (బహువిధములైన అన్నములను, అనగా పాయసాన్నము, చిత్రాన్నము, పులగము, పొంగలి వంటి అన్ననైవేద్యములను, లడ్లు, జిలేబీ కోవా, హల్వాలవంటి స్వీట్లను యథాశక్తి వివిధపాత్రలలో నివేదించి, యథాశక్తి 5,8 లేదా 16మంది బ్రాహ్మణులను, ముత్తయిదువులను మృష్టాన్న, వస్త్రతాంబూల,దాన,దక్షిణాదులతో సత్కరించాలి. ఆహ్వానించిన బంధు, మిత్రులనుకూడ యథోచితముగా, యథాశక్తి సత్కరించుకోవచ్చు.

**7.అర్చనలో మంత్రములను చదవలేని వారు వానిని విడిచి పూజ చేసుకోవచ్చును. అపస్వరాలతో మంత్రములను చదువరాదు.**

---0---

# శ్రీఅన్నపూర్ణాప్రాతఃస్మరణస్తోత్రమ్

ప్రాతర్నమామ్యద్య! పదాంబుజం తే– యన్నిస్సృతజ్ఞానసుధాప్రవంతిః।
ఆపీయతే భక్తజనై స్సదైవ– భృంగాయమాణై ర్మహితే ఽ న్నపూర్ణే! ॥

మాతస్తవాంఘ్రిమపరం భజామి– యత్సేవ్యమానం విదధాతి భుక్తిమ్।
ముక్తిం కరోత్యేవ కరస్థలస్థం– త్వత్పాదయుగ్మం దిశ మే ఽ న్నపూర్ణే! ॥

ప్రాతర్భజే ఽ హం తవ హస్తయుగ్మం–దర్వీసమాశ్లిష్టసుధాన్నపూర్ణం।
భిక్షాప్రదం చైవ మహేశ్వరాయ– తద్ధస్తయుగ్మం శుభమాతనోతు॥

ప్రాతర్భజామీశి! తవాన్నపూర్ణే!– ముఖారవిందం దరహాసశోభి।
భృంగీకృతారాధితవిశ్వనాథం– లసత్త్రిణేత్రం కరుణాకటాక్షైః॥

నామస్తువే ఽ హం తవ హేఽ న్నపూర్ణే! విశ్వేశజాయేతి విశాలనేత్రీ–
త్యేవం భవానీతి మహేశ్వరీతి– నిత్యాన్నదాత్రీతి చ మోక్షదేతి॥

## ఫలశ్రుతి

యః శ్లోక పంచకమిదం పఠతి ప్రభాతే।
శ్రీపాదుకా విరచితం శుభదేఽ న్నపూర్ణే!
తస్మై ప్రయచ్ఛ కరుణావరుణాలయా త్వం।
విద్యాం శ్రియం సౌఖ్య మనన్తకీర్తిమ్॥



## శ్రీఅన్నపూర్ణా సుప్రభాతస్తోత్రమ్

అన్నపూర్ణే! విశాలాక్షి! కరుణావరుణాలయే!
ఉత్తిష్ఠ! లోకమాతస్త్వం కర్తవ్యం లోకరక్షణమ్॥

ఉత్తిష్ఠోత్తిష్ఠ!మాతస్త్వం– ఉతిష్ఠ జగదీశ్వరి!
ఉత్తిష్ఠ! కాశికామాతః! కర్తవ్యం మంగళం మహత్॥

శ్రీపాదుకార్చితపదే! శ్రీచక్రస్థే! శివంకరి!
అన్నపూర్ణే! సముత్థాయ త్రైలోక్యం మంగళం కురు॥

అన్నపూర్ణే! చాంతరస్థే! సుషుమ్నామధ్యగే! శివే!
ఉతిష్ఠ! కుణ్డలీమాతః! కురుష్వామృతవర్షణమ్॥

శమితసకలబాధా రాత్రిరస్తంగతేయం।
అరుణకిరణజాలై రంశుమానప్యుదేతి।
హరిహరవిధిముఖ్యాశ్చాగతాశ్చాన్నపూర్ణే!
ప్రభవతు తవ మాతః సుప్రభాతం ప్రభాతమ్॥

ఆరుణకిరణజాలై రంచితాశావకాశాం।
కనకకలితదర్వీ స్వర్ణపాత్రాఢ్యహస్తాం।
తరణి రరుణభాసై రర్చితుం త్వాం ప్రపన్నః।
ప్రభవతు తవ మాతః సుప్రభాతం ప్రభాతమ్॥

జనని! తవ హి వీక్షాం ప్రాతరభ్యర్థయన్తో
సకలమునిగణానాం చారణానాం సమూహాః।
లలిత లలిత సూక్తైస్త్వాం స్తువన్త్యన్నపూర్ణే!
ప్రభవతు తవ మాతః సుప్రభాతం ప్రభాతమ్॥

గుహగణపతిముఖ్యాః దణ్డపాణ్యాదయస్తే।
వరతను! తనుమధ్యాః కాశి వారాహికాద్యాః।
పరమ శుభద తీర్థాశ్చాద్య ప్రాప్తాస్తవాంఘ్రిం।
ప్రభవతు తవ మాతః సుప్రభాతం ప్రభాతమ్॥

హే ఆదిభిక్షుపరితర్పణబద్ధచిత్తే!
నిత్యాన్నదాననిరతే! నిఖిలామరార్చ్యే!
వైరాగ్యమోక్షవరదాననిబద్ధదీక్షే!
హే విశ్వనాథదయితే! తవ సుప్రభాతమ్॥

సుప్రభాతమమరాది వందితే! సుప్రభాతమరవిందలోచనే!
సుభ్రాతమధునా–రుణోదయే– సుప్రభాతమిదమన్నదాత్రి! తే॥

ఫలశ్రుతి

శ్రీపాదుకీయమనఘం తవ సుప్రభాతం।
గాయంతి యే ప్రతిదినం పరయా సుభక్త్యా।
ధ్యాయన్తి యే తవ మనోహరదివ్యరూపం।
తే ఘోరమాతృజఠరం న పునర్విశన్తి॥

-----0------



## అతి తక్కువ సమయంలో శ్రీకాశీఅన్నపూర్ణాదేవిని అర్చించుకునే
# పంచోపచార పూజ

### ధ్యానమ్

**వామే మాణిక్య పాత్రం మధురసభరితం బిభ్రతీం పాయసాన్నమ్।**
**దివ్యై రత్నైః ప్రపూర్ణాం ధృతమణివలయే దక్షిణే రత్నదర్వీమ్।**
**స్మేరాస్యాం కంబుకంఠీం స్తనభరనమితాం తారహారోపసేవ్యామ్।**
**వన్దే పూర్ణేందుబిమ్బ ప్రతిభటవదనామంబికామన్నపూర్ణామ్॥**

---0---

లం పృథ్వీ తత్త్వాత్మికాయై అన్నపూర్ణాదేవ్యై నమః గంధం లేపయామి
హం ఆకాశతత్త్వాత్మికాయై అన్నపూర్ణాదేవ్యై నమః పుష్పం పూజయామి
**యం వాయుతత్త్వాత్మికాయై అన్నపూర్ణాదేవ్యై నమః ధూపమాఘ్రాపయామి.**
రం వహ్నితత్త్వాత్మికాయై అన్నపూర్ణాదేవ్యై నమః దీపం దర్శయామి.
**వం అమృతతత్త్వాత్మికాయై అన్నపూర్ణాదేవ్యై నమః అమృతోపహారనైవేద్యం**
**-సమర్పయామి.**
**సం సర్వతత్త్వాత్మికాయై అన్నపూర్ణాదేవ్యై నమః సర్వోపచారపూజాం**
**-సమర్పయామి.**



# శ్రీఅన్నపూర్ణాదేవి

# వ్రతమంటపము



# శ్రీఅన్నపూర్ణాదేవి యంత్రము












# శ్రీఅన్నపూర్ణావ్రతం

## వ్రతానికి సమకూర్చుకొనవలసిన సంభారాలు-

మంటపనిర్మాణానికి అవసరమైన రెండుమూరల చదరపు స్థలము.
మంటపాలంకరణసామగ్రి
అరటిమొక్కలు-2.
మామిడి రెమ్మలు,
పూవులు,తోరణాలు వగైరా)
అన్నపూర్ణాదేవి ప్రతిమ/యంత్రము/ చిత్రపటము.
జైగంట,
అన్నపూర్ణా దేవిని ఆవాహనము చేయుటకు కలశము.
గంగచెంబు.
గంగాజలము/శుద్ధోదకము.
పంచపాత్ర లేదా గ్లాసు.
ఉద్ధరిణె లేదా చెంచా.
హరివేణం/పళ్లెం.
**చిన్న రాగిపళ్ళెంలో 5గుప్పెట్ల బియ్యం దానిపై తములపాకులో పసుపు గణపతి,**
అక్షతలు,
వస్త్రయుగ్మయజ్ఞోపవీతములు ,
16పోగుల పట్టు/నూలు దారం/ తోరము-(17ముడులువేసి వానిపై కుంకుమ చందనములు అద్దబడినది),
ధూపకణికలు/ అగరువత్తులు,
**అఖణ్డదీపం(ఆవునేతిది ప్రశస్తం),**
తైలదీపం,
**రెండుపొరల మంటపవస్త్రం. (అంచులతో నున్నది).**
శేరుంబావు(5పావుల) బియ్యం.
అష్టగంధం.
పూజాపుష్పాలు, గరిక, తులసీ బిల్వదళములు, మామిడాకులు,
కర్పూరము, హారతిపళ్లెం,
అరటిపళ్ళు,
తములపాకులమోద,
వక్కలు,
200 గ్రా॥ల ఎండు ఖర్జూరములు,
అగ్గిపెట్టె,
5/16 నైవేద్యపు పాత్రలు/ దొన్నెలు (సువాసినీస్త్రీలకు).
5/16 నైవేద్యపు పాత్రలు/ దొన్నెలు (సువాసినీస్త్రీలకు).
ఆహ్వానించిన బంధుమిత్రులకు యథాశక్తి చందనతాంబూలాది సత్కారములకవసరమైన వస్తువులు.

---0---

**వ్రతారంభం-** యజమానుడు ఉదయముననే గంగాది పుణ్యనదులలోగాని, గంగాది పుణ్యనదులను స్మరిస్తూ బావినీటితో గాని, తలస్నానంచేసి, సంప్రదాయానుగుణంగా తిలకమును ధరించి, శ్రీఅన్నపూర్ణావ్రతం చేస్తానని సంకల్పించి, పూజా మందిరములో వ్రతమంటపానికి ఈశాన్యదిశగా గంగచెంబును ఉంచి, శ్రీఅన్నపూర్ణాదేవి ప్రాతఃస్మరణ, సుప్రభాతస్తోత్రములను చదివి, వ్రత మంటపానికి పశ్చిమాభిముఖంగా గాని, ఉత్తరాభిముఖంగా గాని, సతీతమేతంగా, దర్భాసనం లేదా సముచితమైన ఆసనముపై ప్రశాంతచిత్తముతో కూర్చుని, పంచపాత్రలోని జలములను-

**"ఓం అపవిత్రః పవిత్రో వా సర్వావస్థాం గతోపి వా।**
**యః స్మరేత్పుండరీకాక్షం స బాహ్యాభ్యంతరశ్శుచిః॥"** అని పఠిస్తూ,
**"పుండరీకాక్షాయ నమః"**-అని ముమ్మారు తలపై చల్లుకోవాలి.

**ఆచమనం-** కుడిచేతిని గోకర్ణంలా(బొటనవ్రేలిమీద చూపుడు వ్రేలిని ఉంచి) మడచి మినపగింజ మునిగేటంతటి పరిమాణంలో ఉద్ధరిణెతో నీళ్లుతీసికుని కేశవనామాలతో అనగా-***"ఓం కేశవాయ స్వాహా, ఓం నారాయణాయ స్వాహా, ఓం మాధవాయ స్వాహా,"***-అని మూడు సార్లు నీళ్లు త్రాగి, తరువాత-

**ఓం గోవిందాయ నమః,**
**ఓం విష్ణవే నమః।**
**ఓం మధుసూదనాయ నమః।**
**ఓం త్రివిక్రమాయ నమః।**
**ఓం వామనాయ నమః।**
**ఓం శ్రీధరాయ నమః।**
**ఓం హృషీకేశాయ నమః।**
**ఓం పద్మనాభాయ నమః।**
**ఓం దామోదరాయ నమః।**
**ఓం సంకర్షణాయ నమః।**
**ఓం వాసుదేవాయ నమః।**
**ఓం ప్రద్యుమ్నాయ నమః।**
**ఓం అనిరుద్ధాయ నమః।**
**ఓం పురుషోత్తమాయ నమః।**
**ఓం అధోక్షజాయ నమః।**
**ఓం నారసింహాయ నమః।**
**ఓం అచ్యుతాయ నమః।**
**ఓం జనార్దనాయ నమః।**
**ఓం ఉపేన్ద్రాయ నమః।**
**ఓం హరయే నమః।**
**ఓం శ్రీకృష్ణాయ నమః। ఓం శ్రీకృష్ణపరబ్రహ్మణే నమః** -అని చెప్పుకోవాలి.

*(ఇలా కేశవనామాలను కీర్తించడంవల్ల విష్ణుసహస్రనామ పారాయణఫలం సిద్ధిస్తుందని పెద్దలు చెబుతారు).* తరువాత–

**భూతోచ్చాటనం–** **'ఉత్తిష్ఠంతు భూతపిశాచాః ఏతే భూమిభారకాః।**
**ఏతేషామవిరోధేన బ్రహ్మకర్మ సమారభే'–** అని భూతోచ్చాటనమంత్రాన్ని చెప్పుకుని–

**ప్రాణాయామం: –** కుడిముక్కురంధ్రాన్ని కుడిచేతి బొటనవ్రేలితో మూసిపట్టి గాలిని నెమ్మదిగా లోనికి ఎడమముక్కురంధ్రంగుండా పీలుస్తూ– **'ఓం భూః– ఓం భువః– ఓగ్ం సువః– ఓం మహః– ఓం జనః– ఓం తపః– ఓగ్ం సత్యమ్'–**అని చెప్పి, (మధ్యవ్రేలు, ఉంగరంవ్రేళ్లతో ఎడమముక్కు రంధ్రాన్ని మూసి నెమ్మదిగా కుడిముక్కురంధ్రంగుండా గాలిని విడుస్తూ...)– **"ఓం తత్సవితుర్వరేణ్యం– భర్గోదేవస్య ధీమహి–ధియో యో నః ప్రచోదయాత్ –ఓమాపోజ్యోతీరసోమృతం – బ్రహ్మ భూర్భువస్సువరోమ్"–** అని ఉపాంశువుగా, అంటే మీకుమాత్రమే వినిపించేలా అనుకోవాలి.

**ఘంటానాదం: –** ఘంటను మ్రోగించేటప్పుడు దేవతలను స్వాగతిస్తూ–

**"ఆగమార్థం తు దేవానాం గమనార్థం తు రక్షసామ్।**
**కుర్యాద్ఘంటారవం తత్ర దేవతాహ్వాన లాంఛనమ్॥"** –అనే శ్లోకం చదవాలి. పిమ్మట–

## (కాశీ) సంకల్పం

**మమ ఉపాత్త దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం, శుభే శోభనే ముహూర్తే, శ్రీ మహావిష్ణో రాజ్ఞయా ప్రవర్తమానస్య, ఆద్య బ్రహ్మణః, ద్వితీయ పరార్థే, శ్వేతవరాహకల్పే, వైవస్వతమన్వంతరే,అష్టావింశతితమే కలియుగే, ప్రథమపాదే, జంబూద్వీపే భరతవర్షే, భరతఖండే, విక్రమశకే, బౌద్ధావతారే, మేరోర్దక్షిణదిగ్భాగే, వింధ్యస్య ఉత్తరార్యావర్తైకదేశే, అసీవరుణయోర్మధ్యే, అవిముక్త వారాణసీ క్షేత్రే, ఆనన్దవనే, మహాస్మశానే, గౌరీముఖే, త్రికణ్టకవిరాజితే, ఉత్తరవాహిన్యాః భాగీరథ్యాః పశ్చిమతీరే, బ్రహ్మనాళే, మణికర్ణికాక్షేత్రే, శ్రీకాశీవిశ్వనాథాది త్రయస్త్రింశత్కోటిదేవతా గో బ్రాహ్మణ హరి**

హర గురుచరణ సన్నిధౌ అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన ... సంవత్సరే ... అయనే (హేమంత).... ఋతౌ, (మార్గశీర్ష )....మాసే, (కృష్ణ) . పక్షే. (పంచమ్యాం).. తిథౌ...... వాసరే శుభ నక్షత్రే, శుభ యోగే, శుభ కరణ ఏవం గుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ శ్రీమాన్ గోత్రః (గోత్రము చెప్పుకోవాలి) ............... నామధేయః (పేరు చెప్పుకోవాలి) (వివాహితుడైనచో) ధర్మపత్నీ సమేతః (స్త్రీలు వివాహతలైనచో) సౌభాగ్యవతీ శ్రీమతః......... గోత్రస్య........ నామధేయస్య ధర్మపత్నీ సమేతస్య (స్త్రీలైనచో) శ్రీమత్యాః ......... గోత్రవత్యాః........... నామధేయ వత్యాః సౌభాగ్యవత్యాః-

మమ జన్మనక్షత్రవశాత్, నామనక్షత్ర వశాత్, జన్మరాశి, నామరాశి వశాత్, జన్మలగ్న - నామలగ్న వశాత్ - జన్మ, అనుజన్మ, త్రిజన్మ సాంఘాతిక, సాముదాయక ఫలవశాత్ - ఆధ్యాత్మిక, ఆధిభౌతిక, ఆధిదైవిక దుఃఖత్రయ నివృత్త్యర్థం - గోచారానువర్తిత సకల గ్రహదోష పరిహారార్థం - అకాలమృత్యు దోష పరిహారార్థం, పరకీయమాన యంత్ర, మన్త్ర, తన్త్ర, విషశల్య, మూలికాచూర్ణ ప్రయోగ ఆభిచారక్రియాదిజనిత దుష్టారిష్ట పరిహారార్థం- మమ క్షేమ, స్థైర్య, విజయ, అభయ, ఆయుః, ఆరోగ్య, ఐశ్వర్య అభివృద్ధ్యర్థం- ధర్మార్థ కామమోక్ష ఫల సిద్ధ్యర్థం. యేయే గ్రహాః అరిష్టస్థాన స్థితాః, తేషాం గ్రహాణాం అరిష్టస్థాన స్థితకృత దోష నిర్హరణ ద్వారా సర్వేషాం గ్రహాణాం శుభైకాదశ స్థాన ఫలావాప్త్యర్థం- మమ ఇహజన్మని జన్మాంతరేషు జాగ్రత్స్వప్న సుషుప్త్యవస్థాసు, బాల్య, యౌవన వ్యవస్థాసు మనో వాక్కాయేంద్రియ సకల వ్యాపారైః రహసి ప్రకాశకృత అజ్ఞానతో జ్ఞానతశ్చ మయాకృత సమస్త పాపక్షయార్థం- మమ దేహగత, చర్మగత, అస్థిగత, మాంసగత, రోమగత, నాడీగత సమస్త బాధానివృత్త్యర్థం- దీర్ఘాయుః, విపుల ధనధాన్య, హిరణ్య, రత్నాది అవిచ్ఛిన్న అనంత కీర్తి, లాభ, స్థిరలక్ష్మీ, శతృపరాజయ పూర్వక సకలాభీష్ట సిద్ధ్యర్థం- సమస్త సుఖభోగపూర్వక శతవర్ష జీవన సిద్ధ్యర్థం- పరివారదేవతా సమేత శ్రీకాశీ అన్నపూర్ణేశరీ దేవతా ప్రీత్యర్థం- పరివారదేవతా సమేత శ్రీకాశీ అన్నపూర్ణేశరీవ్రతార్చనం, సంభవద్భిర్ద్రవ్యైః సంభవద్భిరుపచారైః,

**సంభవతా కల్పేన యథాశక్తి యథావకాశ మహం కరిష్యే**(అని పంచపాత్రలోని జలమును స్పృశించాలి).

**సూచన**–**అర్చనలో మంత్రములను చదవలేని వారు వానిని విడిచి పూజ చేసుకోవచ్చును. మంత్రములు పూవు గుర్తు–* తో ప్రత్యేకముగా చూపబడివి.** **అపస్వరాలతో మంత్రములను చదువరాదు**.

## గణపతిపూజ

**ఆదౌ నిర్విఘ్నేన పరిసమాప్త్యర్థం శ్రీ మహాగణాధిపతి పూజాం కరిష్యే** –(అని అక్షతలు నీళ్లు పళ్లెంలో విడిచిపెట్టాలి.)**తదంగ కలశారాధనం కరిష్యే** –(అని అక్షతలు నీళ్లు పళ్లెంలో విడిచిపెట్టాలి.)

**కలశారాధనమ్:–** ఒక రాగికలశ చుట్టూ గంధం, కుంకుమబొట్లు పెట్టి, కలశలో అక్షతలు, గంధం, పుష్పాలు, తులసిపత్రి, గరిక పోచలు, సుగంధ ద్రవ్యములు, కాశీగంగ వేసి, కుడిచేయి మూతవేసి, క్రింది శ్లోక మంత్రములు పఠించవలెను. (భార్యాభర్తలైనచో ముందు భార్య కుడిచేయి, పైన భర్తచేయి మూత వేయవలెను)

**శ్లో॥ కలశస్య ముఖే విష్ణుః కంఠే రుద్రస్సమాశ్రితః।**
**మూలే తత్ర స్థితో బ్రహ్మా మధ్యే మాతృగణా స్మృతాః॥**

**శ్లో॥ కుక్షౌ తు సాగరా స్సర్వే సప్తద్వీపా వసుంధరా।**
**ఋగ్వేదో–థయజుర్వేద స్సామవేదో హ్యథర్వణః॥**
**అంగైశ్చ సహితా స్సర్వే కలశాంబు సమాశ్రితాః॥**

**శ్లో॥ అత్ర తిష్ఠతు గాయత్రీ సావిత్రీ చ సరస్వతీ ।**
**స్కందో గణపతిశ్చైవ శాంతిః పుష్టికరీ తథా॥**

(మం*॥ఓం ఆ కలశేషుధావతి పవిత్రే పరిషిచ్యతే ఉక్థైర్యజ్ఞేషువర్ధతే॥
మం॥ ఓం ఆపోవా ఇదగ్ం సర్వం విశ్వా భూతాన్యాపః ప్రాణావా ఆపః పశవ ఆపోన్న మాపోమృతమాప స్స్ర్వరాడాపో విరాడాపస్స్వరాడాపశ్ఛన్దాగ్ స్యాపో జ్యోతీగ్ ష్యాపో యజూగ్ష్యాపస్సత్యమాపస్సర్వా దేవతా ఆపో భూర్భువస్సువరాప ఓమ్॥)

శ్లో॥ గంగేచ యమునే కృష్ణే గోదావరి సరస్వతి।
నర్మదే సింధు కావేరీ జలేస్మిన్ సన్నిధిం కురు॥
కావేరీ తుంగభద్రా చ కృష్ణ వేణీ చ గౌతమీ।
భాగీరథీ చ విఖ్యాతాః పంచ గంగాః ప్రకీర్తితాః॥

ఆయాన్తు పరివారదేవతా సహిత శ్రీకాశీఅన్నపూర్ణావిశ్వనాథయోః ప్రీత్యర్థం, శ్రీమహాగణాధిపతి పూజార్థంచ దురితక్షయకారకాః, ఇతి కలశోదకేన గాయత్ర్యా దేవం, ఆత్మానం, పూజాద్రవ్యాణి చ సంప్రోక్ష్య-

(అని కలశములోని జలములను పువ్వుతో గణపతిపైన, పూజాద్రవ్యముల పైన చల్లి, తమపైన కూడా చల్లుకోవాలి. తరువాత పసుపు గణపతిపై పుష్పాక్షతలనుంచి (ప్రాణప్రతిష్ఠ చేయాలి)

## ప్రాణప్రతిష్ఠ

(మం*॥ ఓం అసునీతే పునరస్మాసు చక్షుఃపునః ప్రాణ మిహనో దేహిభోగమ్ జ్యోక్పశ్యేమ సూర్య ముచ్చరన్త మనుమతే మృడయానః స్వస్తి। అమృతం వై ప్రాణా అమృత మాపః ప్రాణా నేవ యధాస్థాన ముపహ్వయతే ॥)

మహాగణాధిపతిం సాంగం సాయుధం సవాహనం సశక్తిపత్నీపుత్ర పరివారసమేతం ఆవాహయామి స్థాపయామి పూజయామి. శ్రీమహాగణాధిపతి ప్రాణప్రతిష్ఠాపనముహూర్త స్సుముహూర్తో ఽస్తు.

శ్రీ సిద్ధలక్ష్మీసహిత మహాగణపతయే నమః॥ఓం గం గణపతయే నమః



## ధ్యానమ్

(మం*॥ఓం గణానాం త్వా గణపతిగ్ం హవామహే కవిం కవీనా ముపమశ్రవస్తమమ్। జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత ఆనశ్శృణ్వ న్నూతిభిస్సీద సాదనమ్॥.)

శ్లో॥ వక్రతుణ్డ! మహాకాయ! సూర్యకోటిసమప్రభ!

అవిఘ్నం కురు మే దేవ! సర్వకార్యేషు సర్వదా॥

శ్రీ మహాగణాధిపతయే నమః॥ ధ్యాయామి॥ (గణపతివద్ద పుష్పాక్షతలు ఉంచాలి)

## ఆవాహనమ్

శ్లో॥ అత్రాగచ్ఛ జగద్వంద్య! సురరాజార్చితేశ్వర!।

అనాథనాథ! సర్వజ్ఞ! గౌరీగర్భసముద్భవ!॥

శ్రీమహాగణాధిపతయే నమః ॥ ఆవాహయామి॥(గణపతివద్ద పుష్పాక్షతలు ఉంచాలి)

## ఆసనమ్

శ్లో॥ మౌక్తికైః పుష్యరాగైశ్చ నానారత్న విరాజితమ్।

రత్న సింహాసనం చారు ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్॥

శ్రీమహాగణాధిపతియే నమః । రత్నఖచితసింహాసనం సమర్పయామి॥

(గణపతివద్ద పుష్పాక్షతలు ఉంచాలి)

## పాద్యం (నీళ్లు జల్లాలి)

శ్లో॥ గజవక్త్ర నమస్తే-స్తు సర్వాభీష్ట ప్రదాయక!।

భక్త్యాపాద్యం మయా దత్తం గృహాణ ద్విరదానన!॥

శ్రీమహాగణాధిపతయే నమః। పాదయోః పాద్యం సమర్పయామి॥

(గణపతిమీద పుష్పంతో నీళ్లుచల్లాలి)

## అర్ఘ్యమ్ (నీళ్లు జల్లాలి)

శ్లో॥ గౌరీపుత్ర నమస్తే-స్తు శంకర ప్రియనందన!

గృహాణార్ఘ్యం మయా దత్తం గంధపుష్పాక్షతైర్యుతమ్॥

శ్రీమహాగణాధిపతయే నమః। హస్తయోః అర్ఘ్యం సమర్పయామి॥
(గణపతివద్ద పుష్పంతో నీళ్లుచల్లాలి)

## ఆచమనమ్ (నీళ్లు జల్లాలి)

శ్లో॥ అనాథనాథ సర్వజ్ఞ । గీర్వాణ సురపూజిత ।
గృహాణాచమనం దేవ । తుభ్యం దత్తం మయా ప్రభో ॥
శ్రీమహాగణాధిపతయే నమః । ముఖే ఆచమనీయం సమర్పయామి॥
(గణపతి పైన పుష్పంతో నీళ్లు చల్లాలి)

## స్నానం (నీళ్లు జల్లాలి)

(మం*॥ ఓం ఆపోహిష్ఠా మయో భువస్తాన ఊర్జే దధాతన।
మహేరణాయ చక్షసే। యోవశ్శివతమోరసస్తస్య భాజయతేహనః।
ఉశతీరివ మాతరః।తస్మా అరఙ్గమామవో యస్యక్షయాయ జిన్వథ ।
ఆపో జనయథాచనః॥)
శ్లో॥ గణాధిపతయే తుభ్యం। ఆనీతం సర్వసిన్ధుభిః।
సౌగంధి సుజలం స్నాతుం గృహాణ గణనాయక!॥
శ్రీమహాగణాధిపతయేనమః। శుద్ధోదకస్నానం సమర్పయామి।
స్నానానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి॥
(గణపతి పైన పుష్పంతో నీళ్లుచల్లాలి)

## వస్త్రమ్ (పత్తితో చేసిన వస్త్రద్వయం)

(మం*॥ఓం అభివస్త్రాసువసనాన్యర్షాభిధేనూ స్సుదుఘాః పూయ మానః।
అభిచన్ద్రా భర్తవేనో హిర ణ్యాభ్యశ్వాన్రథినో దేవసోమ॥)
శ్రీమహాగణాధిపతయే నమః। వస్త్రయుగ్మం సమర్పయామి॥
(గణపతికి పత్తితో చేసిన వస్త్రములు సమర్పించాలి)

## యజ్ఞోపవీతమ్

(మం*॥ ఓం యజ్ఞోపవీతం పరమం పవిత్రం ప్రజాపతే ర్యత్సహజం పురస్తాత్।
ఆయుష్య మగ్రియం ప్రతిముంచ శుభ్రం యజ్ఞో పవీతం బలమస్తు తేజః॥)

శ్రీ మహాగణాధిపతయే నమః యజ్ఞోపవీతం సమర్పయామి॥
(గణపతికి యజ్ఞోపవీతమును సమర్పించాలి)

## గంధం

(మం*॥ఓం గన్ధద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాం కరీషిణీమ్।
ఈశ్వరీగ్ం సర్వ భూతానాం తామిహోపహ్వయే శ్రియమ్॥)
శ్రీమహాగణాధిపతయే నమః గంధం సమర్పయామి।(గణపతికి పుష్పముతో గంధమును సమర్పించాలి)

## అక్షతలు-పుష్పాలు-గరికలతోపూజ

(మం॥ ఓం ఆయనేతే పరాయణే దుర్వా రోహన్తుపుష్పిణీః। హ్రదాశ్చ పుండరీకాణి సముద్రస్య గృహా ఇమే॥) శ్రీ మహాగణధిపతయే నమః ॥ అలంకరణార్ధ ం పుష్పాక్షతాన్ సమర్పయామి॥ పుష్పాక్షతైః పూజయామి
(16 సార్లు గరెకె లేదా పుష్పములతో అర్చన చేయాలి)

ఓం సుముఖాయ నమః।
ఓం ఏకదన్తాయ నమః।
ఓం కపిలాయ నమః।
ఓం గజకర్ణకాయ నమః।
ఓం లంబోదరాయ నమః।
ఓం వికటాయ నమః।
ఓం విఘ్నరాజాయ నమః।
ఓం గణాధిపాయ నమః।
ఓం ధూమకేతవే నమః।
ఓం గణాధ్యక్షాయ నమః।
ఓం ఫాలచన్ద్రాయ నమః।
ఓం గజాననాయ నమః।
ఓం వక్రతుండాయ నమః।
ఓం శూర్పకర్ణాయ నమః।
ఓం హేరంబాయ నమః।
ఓం స్కందపూర్వజాయ నమః।
ఓం సర్వసిద్ధి ప్రదాయకాయనమః।
ఓం కుమారగురవే నమః।

శ్రీ మహాగణాధిపతయే నమః నానావిధ పరిమళ పత్రపుష్పాక్షతైః షోడశనామపూజాం సమర్పయామి॥

## ధూపం

శ్లో॥ వనస్పత్యుద్భవై ర్దివ్యైర్నానా గంధైస్సు సంయుతః।
ఆఘ్రేయ స్సర్వదేవానాం ధూపోఽయం ప్రతిగృహ్యతామ్ ॥

శ్రీమహాగణాధిపతయే నమః। ధూపమాఘ్రాపయామి॥ (గణపతికి అగరు ధూపాన్ని చూపాలి)

## దీపం

శ్లో॥సాజ్యం త్రివర్తి సంయుక్తం వహ్నినా యోజితం ప్రియం ।
గృహాణ మంగళం దీపం త్రైలోక్యతిమిరాపహమ్॥
భక్త్యా దీపం ప్రయచ్ఛామి దేవాయ పరమాత్మనే।
త్రాహి మాం నరకాద్ఘోరా ద్దివ్యజ్యోతి ర్నమో –స్తుతే॥
అనాథనాథ సర్వజ్ఞ గీర్వాణ ప్రణతిప్రియ ।
దీపం గృహాణ భగవన్నుమాపుత్ర! నమో –స్తు తే॥
శ్రీమహాగణాధిపతయే నమః। సాక్షాత్ దీపం దర్శయామి॥
ధూప, దీపానన్తరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి॥
(దీపానికి నమస్కరించాలి)

## నైవేద్యం

(బెల్లం, అరటిపండ్లు పైన నీరు చల్లుతూ)

మం*॥ఓం భూర్భు వస్సువః। తత్స వితుర్వరేణ్యమ్
భర్గోదేవస్య ధీమహి। ధియోయోనః ప్రచోదయాత్।
సత్యం త్వర్తేన పరిషించామి
(రాత్రి సమయంలో – ఋతం త్వా సత్యేన పరిషించామి). అమృతమస్తు। అమృతోపస్తరణమసి॥ శ్రీమహాగణాధి పతయే నమః।
గుడసహిత కదళీఫల నైవేద్యం సమర్పయామి॥ (అయిదుసార్లు చేయి చూపించాలి.)
* ఓం ప్రాణాయస్వాహా। ఓం అపానాయస్వాహా।ఓం వ్యానాయ స్వాహా।
ఓం ఉదానాయ స్వాహా। ఓం సమానాయ స్వాహా॥

మధ్యే మధ్యే పానీయం సమర్పయామి। అమృతాపిధానమసి। ఉత్తరాపోశనం సమర్పయామి॥ హస్తౌ ప్రక్షాళయామి । పాదౌ ప్రక్షాళయామి। శుద్ధాచమనీయం సమర్పయామి॥

## తాంబూలం

**(మూడుఆకులు - చెక్క, అరటిపండు, దక్షిణ చేతిలో తీసుకోవాలి)**

**శ్లో॥ పూగీ ఫలైస్స కర్పూరై ర్నాగవల్లీదళై ర్యుతమ్।**

**ముక్తాచూర్ణ సమాయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్॥**

**శ్రీమహాగణాధిపతయే నమః । తాంబూలం సమర్పయామి॥** (గణపతివద్ద తాంబూలమును సమర్పించాలి.)**తాంబూల చర్వణానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి॥** (గణపతిపై పుష్పముతో నీళ్లు చల్లాలి.)

## కర్పూరనీరాజనమ్

**(మం*॥ ఓం యశస్కరం బలవంతం ప్రభుత్వం తమేవ రాజాధిపతిర్బభూవ। సం కీర్ణనాగాశ్వపతీర్నరాణాం సుమంగల్యం సతతం దీర్ఘ మాయుః॥)**

**శ్లో॥ కర్పూరదీప తేజస్త్వం అజ్ఞానతిమిరాపహ।**

**దేవప్రీతికరం చైవ మమ సౌఖ్యం వివర్ధయ॥**

**శ్రీ మహాగణాధిపతయే నమః నీరాజనం దర్శయామి॥**

(గంటకొడుతూ గణపతికి హారతిని చూపించాలి.)

**అనంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి॥** (హారతిపళ్లెంలో పుష్పంతో నీళ్లు చల్లాలి.)

## మన్త్ర పుష్పమ్

**(మం*॥ఓం తత్పురుషాయ విద్మహే । వక్రతుండాయ ధీమహి । తన్నో దన్తిః ప్రచోదయాత్॥ )**

**శ్రీమహాగణాధిపతయే నమః। మన్త్రపుష్పం సమర్పయామి॥**

## ప్రార్థన నమస్కారములు

(పుష్పాక్షతలు పట్టుకొని నమస్కరిస్తూ)

**శ్లో॥ వక్రతుండ మహాకాయ సూర్యకోటి సమప్రభ ।**

**అవిఘ్నం కురు మే దేవ సర్వకార్యేషు సర్వదా॥**

మన్త్రహీనం, క్రియాహీనం, భక్తియుక్తం గణాధిప।
యత్పూజితం మయాదేవ పరిపూర్ణం తదస్తు తే॥
ఆవాహనం న జానామి న జానామి విసర్జనం।
పూజాకర్మ న జానామి క్షమస్వ గణనాయక ॥
ఆయు ర్దేహి యశో దేహి శ్రియం సౌఖ్యం చ దేహి మే।
పుత్రాన్ పౌత్రాన్ ప్రపౌత్రాంశ్చ దేహిమే గణనాయక॥
శ్రీ మహాగణాధి పతయే నమః॥ క్షమాపణపూర్వక ప్రార్థన నమస్కారాన్ సమర్పయామి॥

(అక్షతలు, నీళ్లు కుడిచేతిలో వేసుకొని విడిచిపెట్టవలెను)

అనయా ధ్యానావాహనాది షోడశోపచార పూజాయా చ భగవాన్ సర్వాత్మకః శ్రీ మహాగణాధిపతి స్సుప్రీతస్సుప్రసన్నో వరదో భవతు॥.

ప్రసాద స్వీకరణమ్

(మం*॥ ఓం సహస్ర పరమాదేవీ శతమూలా శతాంకురా।
సర్వగ్ం హరతుమే పాపం దూర్వా దుస్స్వప్న నాశనీ॥)
(అనిపూజ చేసిన అక్షతలు, పుష్పాలు శిరస్సున ధరించాలి.)

## ఉద్వాసనమ్

(పసుపుతో చేసిన గణపతిని తీసి ఈశాన్య భాగంలో పెట్టాలి)

(మం*॥ఓం యజ్ఞేన యజ్ఞమయజన్త దేవా స్తాని ధర్మాణి ప్రధమాన్యాసన్।
తేహనాకం మహిమాన స్సచన్తే యత్ర పూర్వే సాధ్యాస్సన్తి దేవాః॥)
శ్రీ మహాగణాధిపతయే నమః యథాస్థానం ప్రవేశయామి॥
శ్రీ సిద్ధలక్ష్మీసహిత మహాగణాధిపతిప్రసాద సిద్ధిరస్తు.



పరివారదేవతా సహితశ్రీకాశీ అన్నపూర్ణేశరీదేవ్యై నమః

పునస్సంకల్ప్య - ఓం కేశవాయ స్వాహా। ఓం నారాయణాయ స్వాహా ఓం మాధవాయ స్వాహా! ... హరే శ్రీ కృష్ణాయ నమః ॥ ప్రాణాయామే వినియోగః ॥ శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం శుభాభ్యాం, శుభేశోభనే ముహూర్తే శ్రీ మహావిష్ణో రాజ్ఞయా ప్రవర్తమానస్య .......... పూర్వసంకల్పిత ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ శ్రీమాన్.... గోత్రః.... నామధేయః, ధర్మపత్నీసమేతః, శ్రీమతః,..... గోత్రస్య.... నామధేయస్య.... ధర్మపత్నీ సమేతస్య... అస్మాకం సహకుటుంబానాం క్షేమస్థైర్య, విజయ, అభయ, ఆయురారోగ్య, ఐశ్వర్యాభివృద్ధ్యర్థం, మమ జన్మకాల ప్రభృత్యే తత్క్షణ పర్యంతం జ్ఞానాజ్ఞానకృత సకల దురిత పరిహారార్ధం, ఆధ్యాత్మిక - ఆధి భౌతిక - ఆధి దైవిక తాపత్రయ పరిహారార్థం. జన్మనక్షత్ర, నామనక్షత్ర, జన్మరాశి, నామరాశి, జన్మలగ్న, నామలగ్న వశాత్ సర్వవిధ దోష పరిహారార్థం అనులోమ - విలోమ దశా, అంతర్దశా విదశా, సూక్ష్మదశా, ప్రాణదశా విదశ సర్వగ్రహ దోష నివారణార్థం. మమ గృహే స్థిరలక్ష్మీ, కీర్తి, లాభ, శత్రు పరాజయ సిద్ధ్యర్థం, సర్వకార్యేషు దిగ్విజయతా సిద్ధ్యర్థం, మనోభీష్టఫలసిద్ధ్యర్థం, అఖండ విద్యాభివృద్ధ్యర్థం, సర్వదేవతానుగ్రహ సిద్ధ్యర్థం, ధర్మార్థకామమోక్ష చతుర్విధ ఫలపురుషార్థ సిద్ధ్యర్థం - భక్తి జ్ఞాన వైరాగ్య -కైవల్యసిద్ధ్యర్థం, పరివార దేవతాసహిత శ్రీకాశీఅన్నపూర్ణేశ్వరీదేవతా ప్రీత్యర్థం, సంభవద్భిః ద్రవ్యైః, సంభవతా నియమేన, శ్రీభవిష్యోత్తరపురాణోక్త దిశా ప్రణీత శ్రీపాదుకాకల్పోక్త విధానేన, యావచ్ఛక్తి ధ్యాన ఆవాహనాది షోడశోపచార పూజాం కరిష్యే.

(అని పంచపాత్రలోని జలమును స్పృశించాలి).

## అఖణ్డదీపారాధన

మంటపానికి దక్షిణదిగ్భాగంలో, గోమయం లేదా పసుపుతో శుద్ధిచేసి, త్రికోణాకార మండలంలో, అఖణ్డదీపారాధనమహం కరిష్యే- అని అక్షతలను వేసి, పాలికలో నేతిని పోసి అఖణ్డదీపాన్ని వెలిగించాలి. (16రోజులు వ్రతంచేసేవారు దీపం ఘనమైపోకుండా జాగ్రత్త వహించాలి)

తరువాత దీపానికి–

**అఖణ్డదీపజ్యోతిషే నమః లం పృథ్వీ తత్త్వాత్మనే గంధం లేపయామి.**

**అఖణ్డదీపజ్యోతిషే నమః హం ఆకాశ తత్త్వాత్మనే పుష్పం పూజయామి.**

**అఖణ్డదీపజ్యోతిషే నమః యం వాయు తత్త్వాత్మనే ధూపమాఘ్రాపయామి.**

**అఖణ్డదీపజ్యోతిషే నమః వం అమృతతత్త్వాత్మనే అమృతనైవేద్యం నివేదయామి.**

**అఖణ్డదీపజ్యోతిషే నమః సం సర్వతత్త్వాత్మనే సర్వోపచరపూజాం సమర్పయామి.**

అని పంచోపచారపూజ చేసి, పిమ్మట–

**మం॥ దీపదేవి నమస్తుభ్యం కర్మసాక్షిన్నవిఘ్నకృత్।**

**యావత్కర్మ సమాప్తిః స్యాత్ తావత్త్వం సుస్థిరో భవ॥–** అని అఖణ్డ దీపాన్ని ప్రార్థించాలి.

## తైలదీపం

తరువాత మంటపానికి ఉత్తరభాగంలో గోమయం లేదా పసుపుతో శుద్ధిచేసి, త్రికోణాకార మండలంలో, **తైలదీపారాధనమహం కరిష్యే–** అని అక్షతలను వేసి, పాలికలో నువ్వులనూనెను పోసి తైలదీపాన్ని వెలిగించాలి. తరువాత–

**దీపజ్యోతిషే నమః లం పృథ్వీ తత్త్వాత్మనే గంధం లేపయామి.**

**దీపజ్యోతిషే నమః హం ఆకాశ తత్త్వాత్మనే పుష్పం పూజయామి.**

**దీపజ్యోతిషే నమః యం వాయు తత్త్వాత్మనే ధూపమాఘ్రాపయామి.**

**దీపజ్యోతిషే నమః వం అమృతతత్త్వాత్మనే అమృతనైవేద్యం నివేదయామి.**

**దీపజ్యోతిషే నమః సం సర్వతత్త్వాత్మనే సర్వోపచరపూజాం సమర్పయామి.**

అని పంచోపచారపూజ చేసి, పిమ్మట–

**మం॥ దీపదేవి నమస్తుభ్యం కర్మసాక్షిన్నవిఘ్నకృత్।**

**యావత్కర్మ సమాప్తిః స్యాత్ తావత్త్వం సుస్థిరో భవ॥** – అని ఆ దీపాన్ని ప్రార్థించాలి.

## భూశుద్ధి

మంటప మధ్యభాగంలో అష్టగంధం కలిపిన జలముతో–

**శ్లో॥సర్వకర్మ సముద్భూతే సర్వ సస్యాభివృద్ధయే।**

**దేహి మే సర్వసౌభాగ్యమస్మిన్కర్మణి మేదినీ॥** –అనే మంత్రంతో ప్రోక్షించి, దానిపై స్వస్తిక, అష్టదళపద్మ, సర్వతోభద్ర, శ్రీమణ్డలములలో నొకదానిని ముగ్గుగా వేసి, దానిపై అంచుగల వస్త్రాన్ని రెండు పొరలుగా పరచి, దానిపై శేరుంబావు(5పావులు) ధాన్యము లేదా బియ్యమును ప్రస్థముగా పరచి, దానిమధ్య కలశములో కొద్దిగా గంగాజలమును పోసి, 'ఓం వరుణాయ నమః'–అని వరుణుని ఆవాహన చేసి, ఆ కలశములో యథాశక్తి సువర్ణ,నవరత్న, నవధాన్యములను వేసి,దానిపై పూర్ణఫలముగా నారికేళము (కొబ్బరికాయ)నుంచి, చుట్టూ మామిడాకులను పద్మదళాకృతిలో నలంకరించి, శ్రీఅన్నపూర్ణాదేవి ముఖము, ఎడమ చేతిలో రత్నకలశము, కుడిచేతిలో బంగారుగరిటను అమర్చి, ఎరుపు లేదా ఆకుపచ్చని పట్టుచీరను కట్టబెట్టి దానికి వెనుకభాగంలో పండిన ధాన్యపు కంకులతోకల్పవృక్షమును నిలపాలి.(ఈ అలంకరణ సాధ్యం కాకపోతే– శ్రీఅన్నపూర్ణాదేవి విగ్రహం గాని, ఈ పుస్తకం,.... పేజీలోని యంత్రాన్ని గాని, చిత్రపటమును గాని కలశమునకాన్చి నిలబెట్టుకొనవచ్చును.)

కలశమునకు నాలుగు మూలకోణములో క్రమంగా–

**1.ఈశాన్యాం విశ్వనాథమావాహయామి స్థాపయామి పూజయామి.** –అని ఈశాన్యంలో  తములపాకులో వక్క, ఖర్జూరము, రాగినాణెము/అక్షతలు ఉంచి విశ్వనాథుని ఆవాహన చేయాలి.

2.ఆగ్నేయ్యాం ఢుంఢిరాజ గణపతిమావాహయామి స్థాపయామి పూజయామి. -అని ఆగ్నేయకోణంలో తములపాకులో వక్క, ఖర్జూరము, రాగినాణెము/ అక్షతలు ఉంచి ఢుంఢిరాజగణపతిని ఆవాహన చేయాలి.

**3.నైఋత్యాం లోలార్కాదిత్యమావాహయామి స్థాపయామి పూజయామి.** -అని నైఋతిమూలలో తములపాకులో వక్క, ఖర్జూరము, రాగినాణెము/అక్షతలు ఉంచి లోలార్కాదిత్యుని ఆవాహన చేయాలి.

**4.వాయవ్యకోణే బిన్దుమాధవమావాహయామి స్థాపయామి పూజయామి.**-అని వాయవ్యంలో తములపాకులో వక్క, ఖర్జూరము, రాగినాణెము/అక్షతలు ఉంచి బిన్దుమాధవుని ఆవాహన చేయాలి.

## రక్షాసూత్రబంధనం

**శ్లో॥ పట్టసూత్రమథోసూత్రం గృహీత్వా కుంకుమారుమ్।**
**దద్యాత్ సప్తదశ గ్రంథీన్ చందనాగరుచర్చితాన్॥**
**స్థాపయిత్వాన్నపూర్ణాం చ డోరరకం ధారయేత్పునః।**
**పూజయేదమ్బికాం దేవీముపచారైర్మనోరమైః॥**

పట్టుదారాన్ని పదహారు పోగులుండేలా చుట్టి, దానికి 17 ముడులు వేసి, ఆ ముడుల చివర కుంకుమనద్ది, ఆ తోరమును పూజించి, కలశముపై

ఉంచి, దానిపై అన్నపూర్ణాదేవిని ఆవాహన చేయాలి. ఈ తోరమునే రక్షాసూత్రమని, రక్షాబంధనమని, డోరకమని కూడా వ్యవహరిస్తారు.

## డోరకప్రతిమాదిశోధనమ్

తోరమును కలశముపైనుంచి-

**"ఓం శివప్రసాదసంభూతే! గ్రంథిరమ్య పవిత్రక!**
**దేవీకార్యం సముద్దిశ్య సమానీతా శివాజ్ఞయా॥**-అని సంప్రోక్షించి,

తరువాత-**పంచామృతాలతో-**

**మం॥ స్నానం పంచామృతైర్దేవి! గృహాణ పరమేశ్వరి!**

**రక్షాసూత్రం పవిత్రం చ కృత్వా దీక్షాం ప్రయచ్ఛ మే ॥** అనే మంత్రంతో 17ముడులను విడివిడిగా ప్రోక్షించాలి. తరువాత తోరమునకు **పంచోపచారపూజ-**

**ఓం ఐం హ్రీం శ్రీం పవిత్రదేవతాభ్యో నమః లం గంధం లేపయామి.**
(గంధం కొద్దిగా చల్లాలి.)

**ఓం ఐం హ్రీం శ్రీం పవిత్రదేవతాభ్యో నమః హం పుష్పం పూజయామి.**
(పుష్పాలు పూజించాలి.)

**ఓం ఐం హ్రీం శ్రీం పవిత్రదేవతాభ్యో నమః యం ధూపమాఘ్రాపయామి.**
(అగరువత్తి లేదా ధూపకణికను వెలిగించాలి.)

**ఓం ఐం హ్రీం శ్రీం పవిత్రదేవతాభ్యో నమః రం దీపందర్శయామి.**
(దీపాన్ని చూపించాలి.)

**ఓం ఐం హ్రీం శ్రీం పవిత్రదేవతాభ్యో నమః వం నైవేద్యం నివేదయామి.**
(అరటిపండు లేదా ఖర్జూరం సమర్పించాలి.)

**ఓం ఐం హ్రీం శ్రీం పవిత్రదేవతాభ్యో నమః సం తాంబూలాది సర్వోపచారాన్ సమర్పయామి.**

**గ్రంథిపూజ-**

**మం॥ ప్రణవం చంద్రమా వహ్నిః - బ్రహ్మా నాగో గుహో రవిః।**

**సాంబం చ సర్వదేవాంశ్చ - నవగ్రంథిషు పూజయేత్॥**

**తతో గ్రంథ్యష్టకే ప్యేవం - మాతృకాష్టకమర్చయేత్॥**

*'పూజయామి' అన్నప్పుడల్లా క్రమంగా 17 గ్రంథులలో ఆయా అధిదేవతలను దూర్వాక్షతలతో పూజించాలి.*

**ఓం ప్రథమ గ్రంథౌ ప్రణవం ఆవాహయామి స్థాపయామి పూజయామి.**

ఓం ద్వితీయ గ్రంథౌ చన్ద్రమసం ఆవాహయామి స్థాపయామి పూజయామి.
ఓం తృతీయ గ్రంథౌ వహ్నిం ఆవాహయామి స్థాపయామి పూజయామి.
ఓం చతుర్థ గ్రంథౌ బ్రహ్మాణం ఆవాహయామి స్థాపయామి పూజయామి.
ఓం పఞ్చమగ్రంథౌ నాగదేవతామావాహయామి స్థాపయామి పూజయామి.
ఓం షష్ఠ గ్రంథౌ గుహం ఆవాహయామి స్థాపయామి పూజయామి.
ఓం సప్తమ గ్రంథౌ రవిం ఆవాహయామి స్థాపయామి పూజయామి.
ఓం అష్టమ గ్రంథౌ సాంబం ఆవాహయామి స్థాపయామి పూజయామి.
ఓం నవమ గ్రంథౌ సరాన్ దేవానావాహయామి స్థాపయామి పూజయామి.

## శ్రీమహాలక్ష్మీసహిత అష్టమాతృకావాహనమ్

శ్రీం దశమ గ్రంథౌ మహాలక్ష్మీ మావాహయామి స్థాపయామి పూజయామి.
శ్రీం ఏకాదశ గ్రంథౌ బ్రాహ్మీమావాహయామి స్థాపయామి పూజయామి.
శ్రీం ద్వాదశగ్రంథౌ మాహేశ్వరీమావాహయామి స్థాపయామి పూజయామి.
శ్రీం త్రయోదశగ్రంథౌ కౌమారీమావాహయామి స్థాపయామి పూజయామి.
శ్రీం చతుర్దశ గ్రంథౌ వైష్ణవీమావాహయామి స్థాపయామి పూజయామి.
శ్రీం పంచదశ గ్రంథౌ వారాహీమావాహయామి స్థాపయామి పూజయామి.
శ్రీం షోడశ గ్రంథౌ ఇన్ద్రాణీమావాహయామి స్థాపయామి పూజయామి.
శ్రీం సప్తదశ గ్రంథౌ చాముణ్డామావాహయామి స్థాపయామి పూజయామి.
కలశస్య పరితః షోడశదళపద్మం విలిఖ్య షోడశదళేషు క్రమశః–

"పూర్వాదిపత్రేషు లిఖేన్నన్దినీమథ మేదినీమ్।
భద్రాం గఙ్గాం బహురూపాం తితిక్షాం దేశికోత్తమమ్।
మాయాం హేతిం స్వపాశంచ రిపుహన్త్రీం తథాన్నదామ్।
నన్దాం పూర్ణాం రుచినేత్రాం స్వామిసిద్ధాం చ హాసినీమ్॥" కలశము

చుట్టూ లిఖించబడిన షోడశదళపద్మ దళములలో, తూర్పుదిశలోనున్న దళంనుండి ప్రారంభించి, నందిన్యాది హసిన్యంత పరివారదేవతలను 16 మందిని 16 దళములలో ఆవాహన చేసి తములపాకు,వక్క,ఖర్జూరము, దక్షిణాక్షతలతో అర్చించాలి.

**1.** **శ్రీం నన్దిన్యై నమః నన్దినీమావాహయామి స్థాపయామి పూజయామి.**

**2.** **శ్రీం మేదిన్యై నమః మేదినీమావాహయామి స్థాపయామి పూజయామి.**

**3.** **శ్రీం భద్రాయై నమః భద్రామావాహయామి స్థాపయామి పూజయామి.**

**4.** **శ్రీం గఙ్గాయై నమః గఙ్గామావాహయామి స్థాపయామి పూజయామి.**

**5.** **శ్రీం బహురూపాయై నమః బహురూపామావాహయామి స్థాపయామి పూజయామి.**

**6.** **శ్రీం తితిక్షాయై నమః తితిక్షామావాహయామి స్థాపయామి పూజయామి.**

**7.** **శ్రీం మాయాయైనమః మాయామావాహయామి స్థాపయామి పూజయామి.**

**8.** **శ్రీం హేత్యై నమః హేతిమావాహయామి స్థాపయామి పూజయామి.**

**9.** **శ్రీం స్వస్రే నమః స్వసారమావాహయామి స్థాపయామి పూజయామి.**

**10.** **శ్రీం రిపుహన్త్ర్యై నమః రిపుహన్త్రీమావాహయామి స్థాపయామి పూజయామి.**

**11.** **శ్రీం అన్నదాయై నమః అన్నదామావాహయామి స్థాపయామి పూజయామి.**

**12.** **శ్రీం నన్దాయై నమః నన్దామావాహయామి స్థాపయామి పూజయామి.**

**13.** **శ్రీం పూర్ణాయైనమః పూర్ణామావాహయామి స్థాపయామి పూజయామి.**

**14.** **శ్రీం రుచినేత్రాయై నమః రుచినేత్రామావాహయామి స్థాపయామి పూజయామి.**

**15.** **శ్రీం స్వామిసిద్ధాయై నమః స్వామిసిద్ధామావాహయామి స్థాపయామి పూజయామి.**

**16.** **శ్రీం హసిన్యై నమః హసినీమావాహయామి స్థాపయామి పూజయామి.**

**తరువాత–**

**'ఓం హ్రీం శ్రీం క్లీం పరివారదేవతాసహిత శ్రీఅన్నపూర్ణాదేవ్యై నమః'** –అని కలశ, ప్రతిమా, తోర,యంత్రములను అర్చామూర్తులుగా భావించి,

స్పృశిస్తూ, ప్రాణప్రతిష్ఠ చెయ్యాలి.

## ప్రాణప్రతిష్ఠ

**ఆచమ్య–***'ఓం కేశవాయ స్వాహా, ఓం నారాయణాయ స్వాహా, ఓం మాధవాయ స్వాహా,"*–అని మూడు సార్లు నీళ్లు త్రాగి, తరువాత–
**ఓం గోవిందాయ నమః, ఓం విష్ణవే నమః ,ఓం మధుసూదనాయ నమః**
**ఓం త్రివిక్రమాయ నమః,ఓం వామనాయ నమః,ఓం శ్రీధరాయ నమః**
**ఓం హృషీకేశాయ నమః,ఓం పద్మనాభాయ నమః, ఓం దామోదరాయ నమః**
**ఓం సంకర్షణాయ నమః,ఓం వాసుదేవాయ నమః,ఓం ప్రద్యుమ్నాయ నమః**
**ఓం అనిరుద్ధాయ నమః ,ఓంపురుషోత్తమాయనమః,ఓం అధోక్షజాయ నమః**
**ఓం నారసింహాయ నమః,ఓం అచ్యుతాయ నమః,ఓం జనార్దనాయ నమః**
**ఓం ఉపేన్ద్రాయ నమః,ఓం హరయే నమః,ఓం శ్రీకృష్ణాయ నమః**
**ఓం శ్రీకృష్ణపరబ్రహ్మణే నమః** –అని చెప్పుకోవాలి. **తరువాత–**

## ప్రాణాయామం:

కుడిముక్కురంధ్రాన్ని కుడిచేతి బొటనవ్రేలితో మూసిపట్టి గాలిని నెమ్మదిగా లోనికి ఎడమముక్కురంధ్రంగుండా పీలుస్తూ– **'ఓం భూః– ఓం భువః– ఓగ్ం సువః– ఓం మహః– ఓం జనః– ఓం తపః– ఓగ్ం సత్యం'**–అని చెప్పి, (మధ్యవ్రేలు, ఉంగరంవ్రేళ్లతో ఎడమముక్కు రంధ్రాన్ని మూసి నెమ్మదిగా కుడిముక్కురంధ్రంగుండా గాలిని విడుస్తూ...)– **"ఓం తత్సవితుర్వరేణ్యం–భర్గోదేవస్య ధీమహి–ధియో యో నః ప్రచోదయాత్ –ఓమాపోజ్యోతీరసోమృతం – బ్రహ్మ భూర్భువస్సువరోమ్"**– అని ఉపాంశువుగా, అంటే మీకుమాత్రమే వినిపించేలా అనుకోవాలి.

పిమ్మట–

**మమ ఉపాత్త దురితక్షయద్వారా శ్రీఅన్నపూర్ణా వ్రతాంగత్వేన పరివార దేవతా సహిత శ్రీఅన్నపూర్ణాదేవీప్రాణప్రతిష్ఠామహం కరిష్యే–**

**అస్యశ్రీ అన్నపూర్ణా ప్రాణప్రతిష్ఠా మహామంత్రస్య బ్రహ్మావిష్ణు రుద్రా ఋషయః ఋగ్యజుస్సామాథర్వాణి ఛన్దాంసి చైతన్యస్వరూపా ప్రాణశక్తిః అన్నపూర్ణేశ్వరీ పరాదేవతా హ్రాం బీజం, హ్రీం శక్తిః, హ్రూం కీలకమ్, మమ**

శ్రీ అన్నపూర్ణేశ్వరీదేవతా ప్రసాదేన ప్రాణప్రతిష్ఠాసిద్ధ్యర్థే జపే వినియోగః

## ధ్యానమ్

వామే మాణిక్యపాత్రం మధురసభరితం బిభ్రతీం పాయసాన్నమ్।
దివ్యై రత్నైః ప్రపూర్ణాం ధృతమణివలయే దక్షిణే రత్నదర్వీమ్।
స్మేరాస్యాం కంబుకంఠీం స్తనభరనమితాం తారహారోపసేవ్యామ్।
వన్దే పూర్ణేందుబిమ్బప్రతిభటవదనా మంబికామన్నపూర్ణామ్॥

ఓం-ఆం-హ్రీం-క్రోం-యం-రం-లం-వం-శం-షం-సం-హం-ళం-క్షం- పరివార దేవతా సమేతాయాః శ్రీ అన్నపూర్ణాపరాంమ్బాయాః ప్రాణాః, సర్వేంద్రియాణి, వాఙ్మనశ్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణాదీనిహాగత్య అస్మిన్ బింబే చిరం తిష్ఠన్తు స్వాహా.

ఓం॥అసునీతే పునరస్మాసు చక్షుః । పునః ప్రాణమిహ నో ధేహి భోగమ్। జ్యోక్పశ్యేమ సూర్యముచ్చరన్తమనుమతే। మృడయాన స్వస్తి। అమృతంవైప్రాణా। అమృతమాపః। ప్రాణేనేవ యథాస్థాన ముపహ్వయతే॥ - (అని అన్నపూర్ణా దేవి ప్రతిమ, యంత్రం లేదా పటము (అర్చామూర్తి)పై పూవునుంచి)

ఆవాహితా భవ! స్థాపితా భవ! సుప్రీతా భవ! సుప్రసన్నా భవ! స్థిరా భవ! వరదా భవ! స్థిరాసనం కురు కురు స్వాహా -

అన్నపూర్ణే! విశాలాక్షి! భక్తాభీష్టవప్రదే!
యావత్త్వాం పూజయిష్యామి తావత్త్వం సుస్థిరా భవ!

పరివారదేవతా సహిత శ్రీ అన్నపూర్ణాదేవ్యాః ప్రాణప్రతిష్టాపన ముహూర్తః సుముహూర్తోఽస్తు।



## తోరధారణమ్

శ్లో॥ సర్వశక్తిమయి యస్మాదన్నపూర్ణే! త్వముచ్యసే।
సర్వపుష్పమయి దూర్వా తస్మాత్తుభ్యం నమోఽస్తుతే॥ -అని ఈ మంత్రాన్ని చెబుతూ పురుషులు కుడిచేతికి, స్త్రీలు ఎడమచేతికి తోరాన్ని

కట్టుకోవాలి.

## ఉపచారార్చన

**ధ్యానమ్–** శ్లో॥అన్నపూర్ణాం పరాం దేవీం విశ్వనాథం పరాత్పరం।
ధ్యానమాత్రాభిసంతుష్టా ధ్యాయేమానన్యచేతసా॥

**పరివారదేవతా సహిత శ్రీ అన్నపూర్ణాదేవ్యై నమః ధ్యాయామి** (పుష్పమును అన్నపూర్ణాదేవి ప్రతిమపై ఉంచవలెను).

**ఆవాహనమ్ – శ్లో॥ ఏహ్యేహి! దేవ దేవేశి! అన్నపూర్ణే! మహేశ్వరి!**
**పూజాం గృహాణ మే మాతః! కరుణావరుణాలయే!**

**పరివారదేవతా సహిత శ్రీ అన్నపూర్ణాదేవ్యై నమః**(ఆవాహనముద్రతో ఆవాహన చేసుకోవాలి)

**సింహాసనం –**పరివారదేవతా సహిత శ్రీ అన్నపూర్ణాదేవ్యై నమః నవరత్న ఖచిత దివ్య సింహాసనం సమర్పయామి **(సింహాసనార్థం పుష్పాక్షతాన్ సమర్పయామి)**

**పాద్యం –**పరివారదేవతా సహిత శ్రీ అన్నపూర్ణాదేవ్యై నమః పాదయోః పాద్యం **సమర్పయామి** (పుష్పముతో పాదములపై నీళ్ళు చల్లవలెను)

**అర్ఘ్యం – శ్రీం గిరిశకాన్తాయై నమః హస్తయోః అర్ఘ్యం సమర్పయామి** (పుష్పముతో చేతులపై నీళ్ళు చల్లవలెను)

**ఆచమనమ్ – శ్రీం ఉమాయై నమః ముఖే ఆచమనమ్ సమర్పయామి** (పుష్పముతో నీళ్ళు చల్లవలెను.)

**మధుపర్కమ్ – శ్రీం జగన్మాత్రే నమః మధుపర్కం సమర్పయామి**

## పంచామృత స్నానమ్

**శ్రీం పరివారదేవతా సహిత శ్రీ అన్నపూర్ణాదేవ్యై నమః పంచామృత స్నానమ్ సమర్పయామి.**

### పాలు

**(మం*॥ ఓం ఆప్యాయస్వసమేతుతే విశ్వతః సోమవృష్ణియమ్ భవా వాజస్య సంగధే॥)**

**శ్రీం పరివారదేవతా సహిత శ్రీ అన్నపూర్ణాదేవ్యై నమః క్షీరాభిషేకం సమర్పయామి**
(విగ్రహమైతే ఉద్ధరిణెతో పాలు పోయాలి లేకుంటే పుష్పంతో పాలు కొద్దిగా చల్లాలి.)

## పెరుగు

**(మం*॥ ఓం దధిక్రావ్ణ్ణో అకారిషం జిష్ణోరశ్వస్యవాజినః।**
**సురభినో ముఖాకరత్ ప్రణ ఆయూగ్ంషి తారిషత్॥)**

**శ్రీం పరివారదేవతా సహిత శ్రీ అన్నపూర్ణాదేవ్యై నమః దధ్నా అభిషిఞ్చామి.**
(విగ్రహమైతే ఉద్ధరిణెతో పెరుగును పోయాలి లేకుంటే పుష్పంతో పెరుగును కొద్దిగా చల్లాలి.)

## నెయ్యి (ఆజ్యం)

**(మం*॥ ఓం ఘృతం మిమిక్షిరేఘృతమస్య యోనిర్ఘృతే శ్రితో ఘృతమవస్యధామ। అనుష్వధ మావహ మాదయస్వ స్వాహాకృతం వషభవక్షిహవ్యమ్॥)**

**శ్రీం పరివారదేవతా సహిత శ్రీ అన్నపూర్ణాదేవ్యై నమః ఆజ్యేనాభిషిఞ్చామి.**
(విగ్రహమైతే ఉద్ధరిణెతో నేతిని పోయాలి లేకుంటే పుష్పంతో నేతిని కొద్దిగా చల్లాలి.)

## తేనె

**(మం*॥ఓం మధు వాతాఋుతాయతే। మధు క్షరంతి సింధవః ।**
**మాధ్వీర్నస్సంత్వోషధీః । మధునక్త ముతోషసి । మధుమత్పార్థి వగ్ం రజః।**
**మధుద్యౌ రస్తునః పితా। మధుమాన్నో వనస్పతిర్మధుమాగ్ం అస్తు సూర్యః।**
**మాధ్వీర్గావోభవంతు నః॥)**

**శ్రీంపరివార దేవతా సమేత శ్రీ అన్నపూర్ణాదేవ్యై నమః। మధునా అభిషిఞ్చామి.** (విగ్రహమైతే ఉద్ధరిణెతో తేనెను పోయాలి లేకుంటే పుష్పంతో తేనెను కొద్దిగా చల్లాలి.)

## శర్కర (పంచదార)

**(మం*॥ ఓం స్వాదుః పవస్వ దివ్యాయ జన్మనే । స్వాదు రింద్రాయ సుహవీతు నామ్నే।స్వాదుర్మిత్రాయ వరుణాయ వాయవే బృహస్పతయే మధుమాం**

అదాభ్యః॥)

శ్రీంపరివార దేవతా సమేత శ్రీ అన్నపూర్ణాదేవ్యై నమః। శర్కరాభిరభిషిఞ్చామి. (విగ్రహమైతే ఉద్ధరిణెతో పంచదారను పోయాలి లేకుంటే పుష్పంతో పంచదారను కొద్దిగా చల్లాలి.)

## శుద్ధోదక స్నానమ్

(మం*॥ ఓం ఆపోహిష్ఠా మయో భువ స్తాన ఊర్జే దధాతన।

మహేరణాయ చక్షసే। యోవశ్శివతమోరస స్తస్య

భాజయతేహనః। ఉశతీరివ మాతరః। తస్మా అరఙ్గమామవో

యస్య క్షయాయజిన్వథ। ఆపో జనయథాచనః॥)

మం॥ గంగాది సర్వతీర్థేభ్యః సమానీతైః శుభైర్జలైః।

స్నానం పంచామృతైర్దేవి! స్వీకురుష్వ మహేశ్వరి!!

శ్రీంపరివార దేవతా సమేత శ్రీ అన్నపూర్ణాదేవ్యై నమః। పంచామృత స్నానాంతరం శుద్ధోదక స్నానం సమర్పయామి.(విగ్రహమైతే ఉద్ధరిణెతో నీళ్ళు పోయాలి లేకుంటే పుష్పంతో నీళ్ళను కొద్దిగా చల్లాలి.)

**<u>చందనమ్</u>** – శ్రీం గిరిజాయై నమః దివ్య శ్రీచందనం సమర్పయామి (అష్టగంధం లేదా చందనమును పుష్పంత కొద్దిగా చల్లాలి)

**<u>సిందూరభూషణమ్</u>** – శ్రీం పరివారదేవతా సహిత అన్నపూర్ణాదేవ్యై నమః సిందూరభూషణమ్ సమర్పయామి! (సిందూరమును పాపటలో అలంకరించాలి)

**<u>వస్త్రయుగ్మమ్</u>** – నమో గిరీంద్ర తనయే! జగన్మంగళ మంగళే!

శ్రీమహేశాత్మమహిషి! స్కందమాతర్నమోఽస్తుతే!

శ్రీం పరివారతేవతా సహిత అన్నపూర్ణా దేవ్యై నమః వస్త్రయుగ్మమ్ సమర్పయామి(చీర, జాకట్టు లేదా రెండు పత్తితో చేసిన పసుపు పొత్తములు సమర్పించాలి)

**<u>ఆభరణాని</u>** – నమో గిరీంద్ర తనయే! జగన్మంగళ మంగళే!

శ్రీమహేశాత్మమహిషి! స్కందమాతర్నమోఽస్తుతే!

శ్రీం పరివారతేవతా సహిత అన్నపూర్ణా దేవ్యై నమః సర్వాణి ఆభరణాని

**సమర్పయామి**(బొట్టు, కాటుక, గాజులు, అద్దం, దువ్వెన, గోరింట పారాణి, మట్టెలు, తిలకం, స్వర్ణాభరణాలు యధాశక్తిగా ఒక పళ్లెంలో పెట్టి సమర్పించాలి, లేకుంటే పుష్పాక్షతలు సమర్పించాలి)

## పుష్పార్చనమ్

**నమో గిరీంద్ర తనయే! జగన్మంగళ మంగళే!**

**శ్రీమహేశాత్మమహిషి! స్కందమాతర్నమోஉస్తుతే!**

**శ్రీం పరివారదేవతా సహిత అన్నపూర్ణా దేవ్యై నమః పుష్పైః పూజయామి.**

(నమఃఅన్నప్పుడల్లా అమ్మపాదాలపై పుష్పములు/పసుపు/కుంకుమ/అక్షతలను పూజ చేయాలి)

## అథాంగపూజా

**శ్రీం శ్రీపాదుకార్చిత పదాయై నమః - పాదౌ పూజయామి.**
**శ్రీం చారుజంఘాయై నమః - జంఘే పూజయామి**
**శ్రీం వామోర్వై నమః - ఉరూం పూజయామి**
**శ్రీం భాస్వత్కట్యై నమః - కటిం పూజయామి**
**శ్రీం విశాల వక్షాయై నమః - వక్షః పూజయామి**
**శ్రీం కలశదర్వీ ధృతకరాయై నమః - కరౌ పూజయామి**
**శ్రీం కంబుకంఠ్యై నమః - కంఠం పూజయామి**
**శ్రీం బింబోష్ఠ్యై నమః - ఓష్ఠౌ పూజయామి**
**శ్రీం లసచ్చాంపేయనాశికాయై నమః- నాశికాం పూజయామి**
**శ్రీం రాజీవ నేత్రాయై నమః - నేత్రాణి పూజయామి**
**శ్రీం విశాల ఫాలాయై నమః - ఫాలం పూజయామి**
**శ్రీం లోలాలకాయై నమః - అలకాన్ పూజయామి**
**శ్రీం చంద్రముకుటాయై నమః - ముకుటం పూజయామి**

## అథ అష్టోత్తర శతనామార్చనమ్

**శ్రీఅన్నపూర్ణాదేవి నామావళి**

శ్రీమాత్రే నమః
శ్రీమహాదేవ్యై నమః
శ్రీమత్యై నమః
శ్రీప్రదాయిన్యై నమః
అన్నపూర్ణాయై నమః
సదాపూర్ణాయై నమః
పూర్ణబ్రహ్మస్వరూపిణ్యైనమః
ఆనందపూర్ణాయై నమః
చానందాయై నమః
ఆనందవనవాసిన్యై నమః -10

నిత్యాన్నదాననిరతాయై నమః
నిత్యానందప్రదాయిన్యై నమః
అన్నదాయై నమః
వసుదాయై నమః
శ్రీదాయై నమః
ఆఖణ్డలసమర్చితాయై నమః
అన్నార్తిహారిణ్యై నమః
నిత్యాయై నమః
నిఖిలాగమసంస్తుతాయై నమః
అన్నప్రదానసంతుష్టాయై నమః -20
క్షుద్బాధావినివారిణ్యై నమః
అన్నాహుతిసమారాధ్యాయై నమః
అన్నరాశికృతాలయాయై నమః।
భిక్షాన్నదాననిరతాయై నమః
భిక్షుకీకృతశంకరాయై నమః
**కుక్షిస్థాఖిలబ్రహ్మాణ్డసంరక్షణ**
**-పరాయణాయై నమః**
కనత్కనకదర్వీకాయై నమః
కలశాంచత్కరాంబుజాయై నమః
**దరహాసకృతాహ్వానసమర్చిత**
**-సదాశివాయై నమః।**
**అవ్యాజకరుణాపూర్ణాయై నమః।** 30
కరుణావరుణాలయాయై నమః।
కాశీపురాధినాథాయై నమః
కాశీవాసఫలప్రదాయై నమః।
విశ్వేరప్రాణనాథాయై నమః
విశాలాక్ష్యై నమః
విభూతిదాయై నమః
విశ్వనాథసమారాధ్యాయై నమః
విశ్వకల్యాణకారిణ్యై నమః
విశ్వసూత్ర్యై నమః
విశ్వనాథాయై నమః -40
విశ్వనాథవిలాసిన్యై నమః
మాధవార్చ్యాయై నమః
మాధవశ్రియై నమః
మాధవీపరిసేవితాయై నమః
శ్రీఢుంఢిరాజజనన్యై నమః
దణ్డపాణిసమర్చితాయై నమః
కాలభైరవసంసేవ్యాయై నమః
వారాహీపరిరక్షితాయై నమః
కాశికాకాశిన్యై నమః
కాశ్యై నమః -50
కాశికాపురగౌరవాయై నమః
కాశికాకల్పలతికాయై నమః
కాశీనాథకుటుంబిన్యై నమః
గుహాంబాయై నమః
గురుమూర్త్యై నమః
గుహ్యకేశార్చితాంఘ్రికాయై నమః।
గుహావాసాయై నమః
గుహారాధ్యాయై నమః
గుహ్యగోప్త్యై నమః
గుణిప్రియాయై నమః -60
గంగారాధ్యాయై నమః
గంభీరాయై నమః
గంగాతీరకృతాలయాయై నమః।
గంగాజలాభిషేకార్చ్యాయై నమః
గంగాధరప్రియాంగనాయై నమః
భవాన్యై నమః
భావనాగమ్యాయై నమః
భవసాగరతారిణ్యై నమః
మణికర్ణికాభిషిక్తాంఘ్ర్యై నమః
మణికర్ణీపవిత్రిణ్యై నమః -70
షట్పంచాశద్గణేశార్చ్యాయై నమః

షడాననసమర్చితాయై నమః
గణేశార్చనసంతుష్టాయై నమః
మూలాధారసముత్థితాయై నమః
హవ్యవాహనసంసేవ్యాయై నమః
స్వాధిష్ఠానసముజ్జ్వలాయై నమః
మణిపూరార్చితాయై నమః
సౌమ్యాయై నమః
జలతత్త్వానుభావితాయై నమః
విశుద్ధిచక్రసంపూజ్యాయై నమః **80**
శుద్ధవిద్యాయై నమః
సదాశివాయై నమః
ఆజ్ఞాచక్రాంతరాళస్థాయై నమః
చిత్కళాయై నమః
చిన్మయ్యై నమః
శివాయై నమః
సహస్రారసమారూఢాయై నమః
సుధాసారాభివర్షిణ్యై నమః
షట్చక్రమధ్యగాయై నమః
శాంతాయై నమః। **-90**
సదాశివసమన్వితాయై నమః।
శివదాయై నమః
శర్మదాయై నమః
శ్రీదాయై నమః
సుఖదాయై నమః
శాంతిదాయై నమః
శుభాయై నమః
శాంభవ్యై నమః
శాంభవారాధ్యాయై నమః
శంకర్యై నమః **-100**
శంకరాన్నదాయై నమః
నిత్యానురక్తభిక్షాన్నసంతర్పిత
-సదాశివాయై నమః
నమస్కృతజనాభీష్టవరదాన
-సముత్సుకాయై నమః
ఆదిశక్త్యై నమః
అమేయాత్మాయై నమః
జ్ఞానవైరాగ్యమోక్షదాయై నమః
శ్రీపాదుకార్చితపదాయై నమః
సర్వదాయై నమః
సర్వమంగళాయై నమః **-108.**

**శ్రీం పరివారదేవతా సహిత అన్నపూర్ణా దేవ్యై నమః నానావిధ పరిమళపుష్ప/ హరిద్రా/ కుంకుమార్చనాం సమర్పయామి.**

## ధూపమ్

**నమో గిరీంద్ర తనయే! జగన్మంగళ మంగళే!**
**శ్రీమహేశాత్మమహిషి! స్కందమాతర్నమోఽస్తుతే!**

**శ్రీం పరివారదేవతా సహిత అన్నపూర్ణా దేవ్యై నమః ధూపమాఘ్రాపయామి.**
(అగరువత్తి లేదా ధూపకళికను వెలిగించాలి)

## దీపమ్

**నమో గిరీంద్ర తనయే! జగన్మంగళ మంగళే!**
**శ్రీమహేశాత్మమహిషి! స్కందమాతర్నమోఽస్తుతే!**

**శ్రీం పరివారదేవతా సహిత అన్నపూర్ణా దేవ్యై నమః దీపం దర్శయామి.**
(దీపాన్ని చూపించాలి)

## నైవేద్యమ్

నమో గిరీంద్ర తనయే! జగన్మంగళ మంగళే!
శ్రీమహేశాత్మమహిషి! స్కందమాతర్నమోఽ స్తుతే!
పాత్రాణ్యేతాని పక్వాన్నైః పూర్ణాని చ శుభాని తే।
సప్తదశమితాని త్వం స్వీకురుష్వ మహేశ్వరి!

శ్రీం పరివారదేవతా సహిత అన్నపూర్ణా దేవ్యై నమః యథాశక్తి అన్నకూటం నివేదయామి.

ఓం ప్రాణాయ స్వాహా - ఓం అపానాయ స్వాహా - ఓం వ్యానాయ స్వాహా-
ఓం ఉదానాయ స్వాహా- ఓం సమానాయ స్వాహా- ఓం బ్రహ్మణే స్వాహా॥
మధ్యే మధ్యే పానీయం సమర్పయామి. (పూవుతో నీటిని చల్లాలి).
హస్తౌ ప్రక్షాళయామి. (పూవుతో నీటిని చల్లాలి).
పాదౌ ప్రక్షాళయామి. (పూవుతో నీటిని చల్లాలి).
శుద్ధాచమనీయం సమర్పయామి. (పూవుతో నీటిని చల్లాలి).
**ముఖశుద్ధ్యర్థం తాంబూలం** సమర్పయామి (మూడు తమలపాకులు, వక్క, అరటిపండ్లు(2) సమర్పించాలి).

## నీరాజనం

శ్రీం పరివారదేవతా సహిత అన్నపూర్ణా దేవ్యై నమః ఆనందకర్పూర నీరాజనం దర్శయామి. కర్పూర హారతి సమర్పించాలి. (చూ॥ నీరాజనం 59వ పేజీ.)

## మంత్రపుష్పం

శ్రీంపరివారదేవతా సహిత అన్నపూర్ణా దేవ్యై నమః।
సువర్ణమంత్రపుష్పాంజలిం సమర్పయామి. (పుష్పాంజలిని పాదాలపై సమర్పించాలి,)

## ప్రదక్షిణ నమస్కారము

శ్లో॥ యాని కాని చ పాపాని జన్మాంతర కృతానిచ
తానితాని ప్రణశ్యన్తు ప్రదక్షిణ పదే పదే॥

శ్లో॥ పుణ్యోఽహం పుణ్యకర్మాఽహం పుణ్యాత్మా పుణ్యసంభవః।
త్రాహి మాం కృపయా దేవి! శరణాగత వత్సలే! ॥

శ్లో॥ అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ।
తస్మాత్కారుణ్యభావేన రక్ష! రక్ష! మహేశ్వరి! ॥

**శ్లో॥ప్రదక్షిణం కరిష్యామి సర్వభ్రమనివారణమ్।**
**సంసార సాగరాన్మాం సముద్ధర!సదాశివే! ॥**
**శ్రీంపరివారతేవతా సహిత అన్నపూర్ణా దేవ్యై నమః ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి.** (అవకాశముంటే మండపం చుట్టూ ఈ శ్లోక మంత్రం చదువుతూ మూడు ప్రదక్షిణములు చేయాలి. లేకుంటే నిలుచున్న చోటనేప్రదక్షణనమస్కారములను చేయాలి. యథాశక్తి 8ప్రదక్షిణములు చెయ్యడం మంచిది.)

## సాష్టాంగ నమప్కారాః

**ఉరసా శిరసా దృష్ట్యా మనసా వచసా తథా ।**
**పద్భ్యాం కరాభ్యాం కర్ణాభ్యాం ప్రణామోఽష్టాంగ ఉచ్యతే ॥**
**శ్రీంపరివారతేవతా సహిత అన్నపూర్ణా దేవ్యై నమఃసాష్టాంగ నమస్కారాన్ సమర్పయామి**

## రాజోపచారాః

**శ్రీంపరివారతేవతా సహిత అన్నపూర్ణా దేవ్యై నమః- ఛత్రం ధారయామి। చామరేణ వీజయామి । నృత్యం దర్శయామి । గీతం శ్రావయామి। ఆందోళికాం ఆరోపయామి। సమస్త దేవోపచారాన్ సమర్పయామి.**
(ఈ సేవలను యథాశక్తి యథావకాశముగా జరుపవలెను.)

## అపరాధ క్షమాపణ

**అపరాధ సహస్రాణి క్రియన్తేఽహర్నిశం మయా।**

**పుత్రోఽయ మితిమాం మత్వా క్షమేస్వ పరమేశ్వరి!॥**
**శ్రీంపరివారతేవతా సహిత అన్నపూర్ణా దేవ్యై నమః। అపరాధక్షమాపణ నమస్కారాన్ సమర్పయామి.**

## సమర్పణ

**మంత్రహీనం క్రియాహీనం భక్తియుక్తం మహేశ్వరి!**
**యత్పూజితం మయా దేవి! పరిపూర్ణం తదస్తు తే॥**
**అనయా ధ్యానావాహనాది యథాశక్తికృత శ్రీఅన్నపూర్ణార్చనయా శ్రీ అన్నపూర్ణా మహాదేవీ సుప్రీతా సుప్రసన్నా వరదా భవతు.**

## ప్రసాద స్వీకరణ

**శ్రీంపరివారతేవతా సహిత అన్నపూర్ణాంబికాప్రసాదం శిరసా గృహ్ణామి** (అని పూజచేసిన పుష్పాలుగాని అక్షతలు గాని తలపై ధరించాలి)

## శ్రీఅన్నపూర్ణామంగళాష్టకమ్

మంగళం నందివాహాభ్యాం కాశీశాభ్యాం సుమంగళమ్।
విశ్వనాథాఽన్నపూర్ణాభ్యాం దంపతీభ్యాం సుమంగళమ్॥

మంగళం ఢుంఢిరాజాయ మంగళం దణ్డపాణయే।
మంగళం తేఽన్నపూర్ణాయై విశ్వనాథాయ మంగళమ్॥

అన్నపూర్ణే! నమస్తుభ్య మన్నార్తిహరణోద్యతే!
మంగళాశాసనం కుర్యాం తన్మే భవతు మంగళమ్॥

మంగళం తే విధాస్యేహం త్వద్గతైర్విమలైః పదైః।
మంగళం భవతాత్తుభ్యం తన్మే భవతు మంగళమ్॥

మంగళం కాశికేశ్వర్యై విశాలాక్ష్యై సుమంగళమ్।
మంగళం శ్రీభవాన్యై చ అన్నపూర్ణేశి! మంగళమ్॥

సిందూరారుణవిగ్రహా త్రిణయనా స్మేరాననా శ్రీకరీ।
ఢుంఢీశార్చితపాదపద్మయుగళా శ్రీదణ్డపాణ్యర్చితా।
వారాహీపరిసేవితా భగవతీ మణికర్ణికారాధితా।
శ్రీకాశీపురపాలినీ పరమదా కుర్యాత్సదా మంగళమ్॥

ఐంహ్రీంశ్రీంపరక్లీంవిభావ్యమహిమా మంత్రార్థసిద్ధిప్రదా।
నిత్యంచాన్నమభీష్టమాదధతి సా మాతా కృపాపాలినీ।
కాశీవాసిజనార్తిహారిణి పరా కాశీపురాధీశ్వరీ।
మాంగల్యం విదధాతు మంగళకరీ మాతాన్నపూర్ణేశ్వరీ॥

విశ్వనాథసమాశ్లిష్ట వామాంగీ వరదాయినీ।
అన్నపూర్ణేశ్వరీ మాతా కుర్యాద్వై నిత్యమంగళమ్॥

------0------

తరువాత–

## వ్రతకథను వినాలి.

వ్రతకథ యథాతథంగా(63వపేజీనుండి), సంగ్రహంగా(93వ పేజీనుండి) చదువుకొన వచ్చును. **కథను విన్న తరువాత–**

## డోరకావతరణమ్

తోరాన్ని చేతికి కట్టినదానిని విడదీసి –

**మం।। సర్వసంపత్ప్రదే దేవి! డోరకం విధృతం మయా।**
**వ్రతం సంపూర్ణ మభవత్ గృహాణ జగదంబికే! ।।**
**భృత్యోహంతవ దేవేశి! పాల్యం తవ జగత్త్రయమ్।**
**వ్రతేనానేన వరదే! పాహి మాం పరమేశ్వరి!।।**

(అని ప్రార్థించి తోరమును అమ్మ పాదాల వద్ద నుంచాలి).

**భోజనాదులను సమర్పించాలి.**

కథా శ్రవణానంతరము 17 మంది బ్రాహ్మణులకు/ 17 మంది సువాసినీ స్త్రీలకు మృష్టాన్నపాత్రలను, వస్త్ర భోజనాదులను సమర్పించి వారి ఆశీస్సులను తీసుకోవాలి.

వ్రత కర్త మాత్రం క్షారలవణ వర్జిత పదార్థములను మాత్రమే భుజించాలి. భోజనానంతరం యథాశక్తి భజన కథాదులతో జాగరణం చేయాలి.

మరునాడుదయం స్నానంచేసి సకుటుంబముగా అన్నపూర్ణాదేవి కెదురుగా నిలచి–

**"అహమేష వధూరేషా శిశవో మే తవానుగాః**
**మాతస్త్వాంఘ్రి కమలం భజామ శరణం సదా।।**
**క్షమస్వ త్రిజగద్ధాత్రి! కురు నిత్యం కృపాం మయి!"**అని ప్రార్థించాలి.

తర్వాత అమ్మవారిమూర్తిని తీసి మండపంలోని ధాన్యమును, కల్పవృక్షంగా పెట్టిన ధాన్యపుకంకులలోని ధాన్యమును వ్యవసాయదారులైతే విత్తనాలుగా దాచుకొని విత్తవచ్చు.మంటపంలో బియ్యం పోస్తే, ఆ బియ్యాన్ని అందరకు ప్రసాదంగా కొద్దికొద్దిగా పంచి మిగిలిన వానిని తమ నిత్య భోజనమునకు ఉపయోగించే బియ్యంలో కలుపుకోవాలి.

**ఇతి శ్రీకల్పోక్తమన్నపూర్ణావ్రతం సర్వం సంపూర్ణమ్।**

**।।శుభం భూయాత్।।**

# నీరాజనమ్

అన్నపూర్ణాదేవి! అందుకోవమ్మా! నీ భక్తులందిచ్చు
నీరాజనం! నిత్యనీరాజనం!
కలహంసగతితోడ కదిలేటి పాదాల–తలదాల్చు పాదుకకు
నీరాజనం! శ్రీదనీరాజనం!
వేదాలు వినుతించు వరదశుభదములైన–నీ పాదములకస్తు
నీరాజనం! నిండునీరాజనం!
మేఖలాకటితటీ పరిశోభిమధ్యమకు –మా అన్నపూర్ణకు
నీరాజనం! మహితనీరాజనం!
కదలాడు కటిపైన క్వణనిక్వణముచేయు– చిరుతగంటలకస్తు
నీరాజనం! చిత్రనీరాజనం!
సంగీతసాహిత్య సన్నిధానములైన– స్తనయుగ్మమునకస్తు
నీరాజనం! సాంద్రనీరాజనం!
**పసిడిగరిటనుబట్టి పాయసాన్నపు భిక్ష– పశుపతికి పెట్టేటి వరకరములకస్తు**
నీరాజనం! పరమనీరాజనం!
విశ్వనాథుని విమల చరితమును వినిపించు– కలకంఠమునకస్తు
నీరాజనం! కాంతనీరాజనం!
ముద్దుమురిపెములాడ గిరిశగిరిరాజులే– చేబట్టు చిబుకముకు
నీరాజనం! చిత్రనీరాజనం!
విశ్వేశుముఖబింబ బింబితములైనట్టి– చెలువుచెక్కిళ్లకు
నీరాజనం! చకితనీరాజనం!
దరహాసరుచులతో శివతర్పణముచేయు– బింబోష్ఠమునకస్తు
నీరాజనం! భద్రనీరాజనం!
చాంపేయగౌరాభ చారుశోభలనీను– నాసికాదండముకు
నీరాజనం! నవ్యనీరాజనం!
చంద్రసూర్యులనెపుడు చెవికమ్మలుగదాల్చు– కర్ణయుగ్మముకస్తు
నీరాజనం! క్రమనీరాజనం!

ముఖశోభసౌందర్య ఝురిలోన చరియించు– కనుచేపలకునగుత
నీరాజనం! కలితనీరాజనం!
అలకలనలరారు అళికమధ్యమునొప్పు– కస్తూరితిలకముకు
నీరాజనం! కాంతనీరాజనం!
అష్టమిచందురు నాకృతి తలపించు– అళికఫలకముకస్తు
నీరాజనం! అమలనీరాజనం!
చీకటుల చీల్చేటి తరణికిరణముఁబోలు– సీమంతసరణికి
నీరాజనం! సిద్ధనీరాజనం!
నందనవనసుమ శోభితంబైనట్టి– నీ కొప్పుముడికిదే
నీరాజనం! నిరతనీరాజనం!
ద్వాదశాదిత్యులే దనరార మణులుగా – శోభిల్లు మకుటముకు
నీరాజనం! శుద్ధనీరాజనం!
పాదుకామకుటాన్త నీరాజనస్తుతికెపుడు– అన్నిశుభచులనిచ్చు
అన్నపూర్ణమ్మకు–నీరాజనం! భక్తి నిలువెత్తు నీరాజనం!!

అన్నపూర్ణాదేవి! అందుకోవమ్మా! నీభక్తులందిచ్చు నీరాజనం!
నిండు నిలువెత్తు నీరాజనం! నిండు నిలువెత్తు నీరాజనం!!

**---0---**

# శ్రీఅన్నపూర్ణావ్రతకథా

## యుధిష్ఠిర ఉవాచ

భగవన్దేవదేవేశ! దేవక్యానందవర్ధన!
మయా కిల మహద్దుఃఖం సంప్రాప్తం వసతా వనే ॥
న జానేఽన్నంచ భోగాయ జఠరస్యాపి కేశవ!
క్వచిద్దివా క్వచిద్రాత్రౌ క్వచిదల్పం క్వచిద్బహు।
క్వచిదృక్షం క్వచిత్ స్నిగ్ధం క్వచిత్స్వాదు క్వచాన్యథా।
అశ్నామి వికలః క్వాపి క్షుధితః క్షామతలేశయః ॥
కన్దై ర్మూలై ః ఫలైః శాకైర్మాంసైర్వృత్తిం ప్రకుర్వతః ।
నమే భవేత్ ధృతిః కృష్ణ! తృష్ణయా క్లాన్తచేతసః ॥
రాజ్యంమేఽపహృతం దుష్టైర్బంధుభిర్విరహోఽభవత్ ।
గాండీవధన్వనా సార్థం ధ్రియమాణే వృకోదరే।
తత్కేనైతన్మహాభాగ పద్మనాభ! మమాభవత్?
కథం వా కృష్ణ లోకేస్మిన్నాన్నదుఃఖం నృణాం భవేత్? **(1-6)**

## అన్నపూర్ణా వ్రతకథా ప్రారంభము

**ధర్మరాజు అడిగెను -**

ఓ దేవకీపుత్రుడవైన కృష్ణా ! తమ్ములతోను ద్రౌపదితోను కలిసి, యీ యరణ్యమున నివసించుచు మహాదుఃఖము ననుభవించుచున్నాను. నాకేమియు తోచుటలేదు. కడుపునిండ అన్నములేదు. రాత్రి అని కాని, పగలని కాని, ఎక్కువ అని కాని, తక్కువ అని కాని లేదు. (నీరసమైన) రుచిలేని పదార్థములు, అపక్వ పదార్థములు తిని, వికలమయిన మనస్సుకలవాడనై యున్నాను. ఆకలితో బాధ పడుచున్నాను. నేలమీద పండుకొనుచున్నాను. గడ్డలు, ఆకులు, మొదలగునవి భుజించుచున్నాను.

ఏ విధముగను నాకు తృప్తి కలుగుటలేదు. భీమార్జున నకుల

సహదేవులతో సహా నేను దుర్మార్గులచేత నా ఐశ్వర్యమును పోగొట్టుకొనబడినాను. బంధు వియోగము కలిగినది. నేను యీ దుఃఖ మెట్లు అనుభవించగలను? మానవులకు అన్న దరిద్ర మెందులకు వచ్చినది?

**నా లక్ష్మీ ర్నైవ విరహో న ద్వేషో నైవ దీనతా।**
**భవే ద్యేన కృతే నేహ తన్మమాచక్ష్వ మాధవ!**

ఏమిచేస్తే అన్న దరిద్రము బంధు జనవియోగము దైన్యము ద్వేషము పోవును? చెప్పవలసినదని అడుగగ శ్రీ కృష్ణ భగవానుడు ధర్మరాజుతో నిట్లు చెప్పుచున్నాడు. । (1-7)

**శ్రీకృష్ణ ఉవాచ**

**పిత్రాజ్ఞా త్యక్త సామ్రాజ్యో రామో రాజీవలోచనః।**
**సహ సౌమిత్రిసీతాభ్యాం న్యవసద్దండకావనే॥**
**ఏకదా లక్ష్మణో రాజన్నాహారార్థం వనే భ్రమన్।**
**నాససాద క్వచి త్సాయం వనన్దే రఘునన్దనమ్॥**
**నిషసాద తతస్తూష్ణీం విషణ్ణః సాశ్రులోచనః ।**
**తమువాచ తతో రామో భ్రాతరం శ్లక్ష్ణయా గిరా ॥**
**వత్స! మా కురు సంతాపం లోకోహి నిజదిష్టభుక్।**
**యద్దదాతి నరః పూర్వం తదాప్నోతి న చాన్యయా॥**
**యేన దత్తాని భోజ్యాని రమ్యాణి రసవన్తిచ।**
**సంప్రాప్నోతి మహాబాహో భక్ష్యభోజ్యాన్యనేకశః॥**
**యైర్న దత్తం క్వచిత్కించిత్తే నిన్దన్తు యథా వయమ్।**
**పృథివ్యామన్నపూర్ణాయా వయమన్నస్య కాంక్షిణః॥**
**సౌమిత్రే! మానమస్మాభిర్న బ్రాహ్మణముఖే హుతమ్।**
**తస్మాదదృష్ట మన్వీక్ష్య చిన్తాం జహి మహామతే!॥**

**ఏవం కథయతస్తస్య తదా కుంభోద్భవో మునిః।**
**అజగామ సముత్థాయ తం వవన్దే రఘూత్తమః॥**
**సత్కృతం సుఖమాసీన మగస్త్యం రాఘవోఽబ్రవీత్।**
**ఇమమేవార్థ ముద్దిశ్య యన్మాం త్వం పరివృచ్ఛసి॥ (8-16)**

## శ్రీకృష్ణుడు చెప్పుచున్నాడు-

ఓ ధర్మరాజా! వినుము పూర్వము రామచంద్రమూర్తి తండ్రి ఆజ్ఞవలన రాజ్యమును వదలి తమ్ముడైన లక్ష్మణుని, భార్యయైన సీతను పిలుచుకొని దండకారణ్యములో నివసించుచుండెను. ఒకనాడు లక్ష్మణుడు ఆహారము సంపాదించు కొనుటకు అడవికి వెళ్ళి ఆ రోజంతయు తిరిగిన కాని ఏవిధమైన ఆహారము దొరకనందున విసిగి సాయంకాలమునకు పర్ణశాలకు వచ్చెను. (అన్నకు) రామచంద్రునకు నమ్కరించి ఆహారము దొరకలేదని చెప్పలేక మౌనముతో నిలబడి చింతాక్రాంతుడయ్యెను. రామచంద్రుడు. లక్ష్మణుని అభిప్రాయమును గ్రహించి మృదువుగ నిట్లనుచున్నాడు. లక్ష్మణా! దుఃఖింపవలదు. మానవుడు సదా పూర్వభాగ్య ఫలము ననుభవించుచుండును. పూర్వజన్మమున రుచివంతమయిన భోజనపదార్థమును యిచ్చివుండినట్లయితే, యీ జన్మమున భక్ష్యభోజ్యములు లభించును. ఆ జన్మమునందేమి యివ్వనిచో, యీ జన్మమునందేమియు నుండదు. అన్నపూరిత పృథివిమీద మనము అన్నముకొరకు ఆతురత పడుతున్నాము. పూర్వ జన్మమున మనము ఏ బ్రాహ్మణునికి అన్నము పెట్టలేదు. అందుచేత మనకు ఆహారము దొరకలేదు. ఇది నిశ్చయము. నీవు దుఃఖింపవలదు. ఇట్లు రామలక్ష్మణులు మాట్లాడుకొనుచుండగ అక్కడకు అగస్త్యమహాముని వచ్చెను. అంత రామచంద్రుడు లేచి అగస్త్యులవారిని యథోచితముగ సత్కరించి యిప్పుడు నీవు నన్నడిగినట్లు రామచంద్రమూర్తి అగస్త్యులవారిని అడిగెను.(8-16).

## అగస్త్య ఉవాచ-

అస్తి వారణాసీ నామ నగరీ గిరిశప్రియా ।
అపారతర సంసారాంభోధి పారనిదర్శినీ ॥

తస్యాం బభూవతు ర్విప్రౌ దేవదత్త ధనంజయౌ।
భ్రాతరౌ దేవదత్తోఽభూదాఢ్యో దుఃఖీ ధనంజయః ॥

తస్యచిన్తా సముత్పన్నా దరిద్రస్య కుటుంబినః।
అహెూ కిమ్మే కృతం పాపం యేనాన్నం మే సుదుర్లభమ్॥

కిమ్మయైకాకినా భుక్తం త్యక్త్వా గర్భవతీం శిశుం।
కిమ్మమాపగతో గేహాదతిథిర్విముఖో ద్విజః॥

కిమ్మయోపేక్షితం దత్తమన్నం భుక్తం స శ్రద్ధయా।
నిన్దితం వాన్నకాలే కిం క్షిప్తం రోషేణ వాన్యతః ॥

కిమ్మయాన్నవతా లోభాత్ దుర్భిక్షం శ్రియై।
కింవా రథ్యాసు పతితం మయాన్నం సముపేక్షితం॥

కింవా గర్వా దతృప్తేన త్యక్త మన్నం మయార్చితం।
శ్రాద్ధేనిమన్త్రితో వాహం న గతో ధనగర్వితః॥

అనర్చయిత్వా దేవాన్ వా ప్రతిభుక్తం మయాన్వహం ।
కులదైవత కార్యేషు నిన్దితా వా కులస్త్రియః॥

కిం మమాలయభోక్తారః సదా తృప్తి వివర్జితాః।
సదన్నే సతి కింవా మే కదన్నం బాంధవేఽర్పితం॥

కిం వా శ్రాద్ధదినే విఘ్నో మయా వ్యాజేన దర్శితః।
పితృదేవద్విజాతీనాం కృతే వాహం నిషేధవాన్॥

దుర్లభమ్మమ యేనా భూన్నిత్య మన్నం కుటుంబినః।
నిత్యమాహార పర్యాప్తో పురుషార్థో-ఽస్తి నాన్యథా॥

క్షుత్ క్షామానర్భకాన్ దృష్ట్వా హృదయం మే విదీర్యతే।
దృష్ట్వాధ్య శిశుభక్ష్యాణి ప్రార్థయన్తి మమార్భకాః॥ (17-28)

**అగస్త్యుడు చెప్పుచున్నాడు-**

ఓ రామచంద్రా! నీరసమయిన యీ సంసార సాగరమును దాటించు పరమేశ్వరునికి ప్రియమైన పట్టణము కాశి. ఆ పట్టణమునందు దేవదత్తుడు, ధనంజయుడు అను యిద్దరు అన్నదమ్ములు బ్రాహ్మణులుండిరి. పెద్దవాడగు దేవదత్తుడు ధనవంతుడై సుఖంబున నుండెను. తమ్ముడగు ధనంజయుడు దరిద్రముతో నిట్లు దుఃఖించుచుండెను. నా భార్య గర్భిణి , యింటిలో చిన్న పిల్లలున్నారు వారికి నేనేమి కొంచెము కూడా అన్నము పెట్టలేక పోతిని అయ్యో! నేను చేసిన పాపమేమి? నాయింటికి వచ్చిన అతిథి నిరాశచేత వెనుకకు తిరిగి పోయినాడా? ఎవరైన యిచ్చిన అన్నమును గౌరవించలేదా! ఆ అన్నమును శ్రద్ధతో తీసుకొనలేదా! ఆ అన్నమును నిందించితినా! భోజనము చేయుచు కోపముతో లేచి పారవైచితినా! ధనలోభముచేత అన్నము లేదని తలచితినా! త్రోవలో పడిన అన్నమును ఉపేక్షించితినా! దానిని తీసుకొనలేదా? ఏమి! అహంకారముచేత అన్నమును పారవేసితినా! శ్రాద్ధమునందు నియమింపబడిన వాడనై మోసము చేసితినా? నిత్యము దేవతా పూజలు చేయుచున్న స్త్రీలను నిందించినానా ఏమి? ఇంటిలోని వారిని ఎప్పుడు అసంతృప్తి కలవారినిగా చేసితినా? మంచి భోజనము పెట్టవలసిన బంధువులకు చెడు పదార్థములను పెట్టితినా? దేవ పిత్రు బ్రాహ్మణ పూజలను నిషేధించితినా? నా కుటుంబమునకు నిత్యము అన్నము దొరుకుటలేదు. నేను పురుష ప్రయత్నము చేయలేదా? ఆకలిచేత బాధపడుచున్న పిల్లలను చూచి నా హృదయము పగిలిపోవుచున్నది. (17-28)

**రుదన్తో రోదయ న్త్యేవ కర్షన్తో దీనమాతరమ్।**
**అగతస్య యదా బాలాః పరిమ్లాన ముఖశ్రియః ॥**
**యదాన్నం మృగయన్తే మే హ్యన్నకామాః కృతజ్వరాః।**
**తదా జానామ్యహం హన్త! విశామి వసుధాతలమ్॥**

**అన్యచ్చ మమదారిద్ర్యం కేనేదృక్ సముపస్థితమ్।**
**న సదా భగవాన్ విష్ణురర్చితః క్లేశనాశనః ॥**
**న మయా కాంచనం దత్తం న గౌర్నైకాదశీ కృతా।**
**ప్రాయశో నగ్న వనితా మయాన్యేషాం విలోకితాః॥**
**శయ్యా వామే సమాక్రాన్తా వృషల్యా కామముగ్ధయా।**
**వృషలీ కిల విప్రాణాం లక్ష్మీ బ్రాహ్మణ్యహారిణీ॥**
**కిం మయా మాతురాక్రోశః పితుర్వా విహితో రుషా।**
**అథవా నిన్దితా నార్యో దృష్ట్వా నేపథ్య మద్భుతం॥**
**ఋతౌ త్యక్తాఽథవా భార్యా భుంజానా వాపభాషితా।**
**పరాపవాద పైశున్య పరహింసా రతోఽథవా॥**
**నిత్యం మిథ్యా జనద్వేషీ నిత్యం వా కలహప్రియః।**
**విద్వాన్ ప్రష్ట మశక్తోఽన్యం జగ్రాహ నియమం వృథా॥ (29-36)**

నా పిల్లలు ధనికులు తినుచున్న రుచివంతమైన పదార్థముల నడుగుచున్నారు. వారు దీనురాలైన తల్లిని పట్టుకొని లాగుచున్నారు. ఏడుస్తున్నారు. ఏడిపించుచున్నారు. అయ్యో ఇంటికి వెళ్లి అన్నము కొరకు తపించుచున్న పిల్లలు నన్ను చుట్టుముట్టి ఆహారము తెచ్చినాడని చూచుచుందురు. నేనేమి చేయుదును. ఇక్కడనే వుండిపోదును. నా కిటువంటి దరిద్ర మెందులకు వచ్చినది. నేను పాపములను బోగొట్టు విష్ణు పూజ చేయలేదా? నేను బంగారు దానము, గోదానము నేదైన చేయలేదా? ఏకాదశీ వ్రతము ఆచరింపలేదా? వస్త్రహీనమైన ఇతర స్త్రీని చూచితినా ఏమి? ఏదైనా కామాతురయైన శూద్రస్త్రీతో కలిసి యేక శయ్యమీద పరుండితినా ఏమి? శూద్ర స్త్రీసంగమము చేత బ్రాహ్మణుని సంపదయే గాక బ్రాహ్మణత్వము కూడా నశించుచున్నది. నేను మాతా పితృ దూషణ చేసితినా ఏమి? స్త్రీల అందమును జూచి వారిని నిందించితినా ఏమి? ఋతు కాలమునందు భార్యను వదలితినా ఏమి? భార్య భోజనము

చేయునపుడు కటువచనము చెప్పితినా ఏమి? ఇతరులకు అబద్ధమయిన కళంకము కలిగించితినా? నీచత్వముతో యితరులు చేయు హింసలో పాల్గొంటినా? యితరులతో వ్యర్థముగ ద్వేషము పెట్టుకుంటినా? సర్వదా యితరులతో తగవులాడుచుంటినా? యితరులు అడుగగనే సమాధానము చెప్పలేదా? నేను పండితుడనను అహంకారముతో యితరులకు అడుగకుండ నిరుపయోగముగ నిర్ణయము చేయుచుంటినా? ఏమి.

(29-36)

**సుస్నాత్వా మణికర్ణ్యాన్తు నత్వా విశ్వేశ్వరం శివమ్।**
**రుద్ర సూక్తం జపన్ముక్తి మండపేష్వనయద్దినమ్॥**
**రాత్రౌ పరతరప్రఖ్యైర్దర్భైరాస్తీర్య మేదినీమ్ ।**
**తత్కార్యం హృదయే న్యస్య నమస్కృత్య పినాకినమ్॥**
**సుష్వాప ప్రయతో దేవి మంబాం సంచిత్య పార్వతీమ్।**
**తతః స్వప్నేఽవద ద్విప్రో బ్రాహ్మణో జటిల శ్శుభః॥ (37-39)**

**విప్రోవాచ**

**పురా కాంచీ పురే రాజ్ఞః పుత్రోఽ భూచ్ఛతృమర్దనః ।**
**తస్య మిత్ర మభూత్కోఽపి శూద్రో హేరంబ సంజ్ఞకః॥**
**యౌవరాజ్యం పితుః ప్రాప్య కుమారః శతృమర్దనః।**
**హేరంబమాత్మన స్తుల్యం చక్రే భక్త్యా పరాయణః॥**
**క్వచిద్ధేరంబ సహితః కుమారో మృగయాం గతః।**
**విఘ్నాన్ వరాహాన్ మహిషాన్గన్డకా న్హరి ణాన్పృశాన్॥**
**చచార మృగయాం హృష్టః కుమారః సహ సైనికైః।**
**తత్రైకః పర్వతాకారో వరాహః సముపస్థితః॥ (39-43)**

ఆ ధనంజయుడు యీ విధముగా నాలోచించుచు నొకానొకనాడు మణికర్ణికా ఘట్టమునందు స్నానము చేసి, ముక్తి మంటపమునందు కూర్చుని, రుద్ర పారాయణము చేయుచుండెను. పగలిట్లు గడపి రాత్రి

కాగానే పవిత్రమయిన కుశలను భూమిమీద పరచుకొని దానిమీద పరుండి వుండెను. తనకు గల మనోవేదనను గురించి ఆలోచించుచు పార్వతీ పరమేశ్వరులకు నమస్కరించుకొని నిద్రించెను. ధనంజయునికి ఆ నిద్రలో స్వప్నము వచ్చినది. ఆ స్వప్నములో అందముగ జడలు ధరించిన ఒకా నొక బ్రాహ్మణుడు కనుపించి యిట్లు చెప్పుచున్నాడు. (37-39)

## స్వప్న వృత్తాంతము

పూర్వకాలమున కాంచీ నగరము నందొక రాజు గలడు. ఆయనకు శత్రుమర్దనుడను కొమరుడు గలడు. ఆ రాజ కుమారునికి హేరంబుడను శూద్రుడు స్నేహితుడుండెను. రాజు తన కుమారుని యువరాజ పట్టాభిషేకమునందు హేరంబుని కూడా గౌరవించెను. ఒకనాడు యువరాజగు శత్రుమర్దనుడు సంతోషముతో సైన్య పరివృతుడై అడవి పందులను,అడవి దున్నలను, జింకలను ఇతర క్రూర మృగములను వేటాడుచు వుండగ, పర్వతాకారముగ నున్న అడవి పంది వచ్చినది.

(39-43)

**దారయన్నివ భూభాగం గ్రసన్నివ చమూం రుషా।**
**తచ్చ ప్రాణార్దినః శస్త్రైర్జిఘ్నుః పరితః శితైః॥**
**శ్వాసః సహస్రాణ్యాజఘ్రుః కుర్వన్తః శబ్దముల్బణమ్।**
**సో ఽ పి కోలో యువా సర్వానవమత్య తృణం యథా॥**
**వ్యదార యచ్ఛునః క్రోడో నృణాం జంఘాన్తరం బహుః।**
**హయాశ్చ వృషణైర్హీనాః కృతా స్తేన చ విధృతాః॥**
**తతః కోలాహలే జాతే స గతః శత్రుమర్దనః।**
**తంజఘాన శరేణాశు స్వర్ణపుంఖేన వేగినా॥**
**తముపేక్ష్య ప్రహారం స వరాహో రాజవాజినమ్।**
**అభిదుద్రావ వేగేన పుప్లువే సతురంగమః॥**

**పశ్చాన్ముఖో నృపసుతో జఘాన సూకరం పునః।**
**శస్త్రేణాభ్యర్దితః కోలః పలాయన పరోऽభవత్॥**
**తమను ప్రయయౌ వీరః సముత్థాప్యాసి ముత్తమమ్।**
**న చానుగన్తుం శక్తోऽభూ దన్యస్తాదృ గ్ఘయం వినా॥**
**హేరంబోऽను యయా దేకో యస్య తుల్యతురంగమః ।**
**స హత్వా యోజనశతే సూకరం శత్రుమర్దనః॥ (44-51)**

అది భూమిని బ్రద్దలు చేయును. సైన్యమును చెల్లాచెదురు చేయునని అనిపించుచున్నది. ఆత్మ రక్షణ కొరకు సైన్యము నాలుగు వైపులనుండి వాడిగల బాణములతో దానిని కొట్టు చుండిరి. వేట కుక్కలు భయంకరముగ అరచుచు దాని మీదికి పరుగెత్తుచు వచ్చినవి. ఆ భయంకరమైన పంది. వారిని లక్ష్య పెట్టక వారిని చీల్చి వేసినది. మనుష్యుల వక్షస్థలములు పిక్కలు కూడా బ్రద్దలగునట్లు చేసినది. గుర్రముల యొక్క అండకోశములు పడిపోవునట్లు చేసినది. యీ కారణముచేత సైన్యము గుర్రములు వెనుకకు పరుగెత్తి పోయినవి. యీ భయంకర మయిన కోలాహల ధ్వనిని విని శత్రుమర్దనుడు వచ్చి ఆ విజృంభించిన ఆ పందిని వేగముగల బాణములతో కొట్టెను. ఆ పంది యువరాజు బాణములను సరకుగొనక బెదిరి,పరుగెత్తినది. రాజకుమారుడు గుర్రమును మరల వెనుకకు త్రిప్పుకొని యా పందిని కొట్టెను. బాణములచేత దెబ్బలు తిని పంది పరుగెత్తినది. రాజకుమారుడు మంచి ఖడ్గమును ధరించి దానిని వెంబడించెను. వేగముగ బోవు గుర్రము లేక దానిని వెంబడించలేదు కదా? అట్లే కొన్ని వందల ఆమడల దూరము వెళ్లి తుదకు ఆ రాజకుమారుడగు శత్రుమర్థనుడు ఆ పందిని చంపెను.

**ఉత్తీర్య శ్లథపర్యాణం తురగం సమచాలయత్।**
**హేరంబోऽపి గతః పశ్చాదుత్తీర్య తురగం దధే॥**

**క్షణం విశ్రమ్య తౌ వీరౌ క్షుత్పిపాసా సమాకులౌ।**
**పప్రచ్ఛతుర్జలం కశ్చిన్మునిం కుశసమిర్ధరమ్॥**
**స నీత్వా స్వాశ్రమన్తౌ తు మునిశ్చక్రే గతశ్రమౌ।**
**స్నాతయోః పీతజలయోః శ్యామ సక్తూనుపాహరత్॥**
**ఉంఛవృత్త్యాహృతాన్ మేధ్యాన్పిత్రు దేవాగ్ని శేషితాన్।**
**తా న్గృహీత్వా ప్రహృష్టాత్మా కుమారో బుభుజే సుధీః।**
**అచిర ప్రాప్తసంపత్తిర్గర్వితః సన్నృపానుగః ।**
**ఉపవిశ్య విని న్త్వాథ వికృతం బుభుజేఽల్పకమ్॥**
**వికిరన్నవనౌ భూయో వైరస్యం ప్రతి దర్శయన్।**
**తత్యాజ్యానాదరాన్మూఢః రాజ పుత్రస్తు సాదరమ్॥**
**భూమౌ పతిత మప్యన్న ముత్థాప్యాశ్నాతి శ్రద్ధయా।**
**అలోడ్య పత్రపుటకం పపౌ భూరిజలేన చ॥**
**తతో విశ్రామ్య మునినా భ్యనుజ్ఞాతో నృపాత్మజః**
**ప్రణమ్య సహ హేరంబో జగామ నిజపత్తనమ్॥ (52-59)**

రాజ కుమారుడు గుర్రమును దిగి తీను సద్దుతు నుండెను. అంతలో వెనుకనుండి హేరంబుడు గూడా వచ్చి శత్రుమర్దనుని కలుసుకొని, గుర్రమును దిగి రాజ కుమారుని గుర్రమును పట్టుకొనెను. ఆకలి దప్పులచేత అలసిపోయిన ఆ వీరు లిద్దరు కొంచము విశ్రాంతి తీసుకొనుచుండిరి. అచ్చట హెూమము కొరకు కుశ, సమిధలు ఏరుకొనుచున్న మునిని చూచి" అయ్యా! ఇచ్చట మంచి నీరెక్కడ దొరుకు"నని యడిగిరి. ఆ ముని వారలను తన యాశ్రమమునకు కొనిపోయి వారి కుపచారములు చేసెను. ఆ ముని ఆ పురుషులకు స్నానమునకు నీరు త్రాగుటకు చల్లని తీర్థము, తినుటకు పవిత్రమయిన సత్తుపిండిని యిచ్చెను. అయ్యలారా! ఇది ఉంఛవృత్తితో సంపాదింపబడిన పవిత్రమైన అన్నము. (రైతు పైరు కోసి తీసుకొనిపోవునపుడు

క్రిందపడిపోయిన ధాన్యమును సంపాదించి దానితో జీవించుటను ఉంఛవృత్తి అందురు). దీనిని దేవ, పితృ పూజలందు, అగ్నిలో హోమము చేయుదుము. మిగిలిన సత్తును ప్రీతిగ మేము భుజించు చుందుము. అని చెప్పెను. చాలా రోజులనుండి యవరాజు ననుసరించుచు అనంత భోగముల ననుభవించుచున్న హేరంబుడు గర్వితుడై యీ సత్తును తీసుకొని వాసన చూచి కొంచెము మాత్రమే తిని, మిగిలినది క్రింద పారవైచెను. ఆ రాజకుమారుడైన శతృమర్దనుడు క్రింద పడిన సత్తును (అన్నమును) ప్రేమతో తీసుకొని భుజించెను. చివర అన్నము పెట్టిన దొప్పను కూడ కడిగి ఆ నీరుకూడా త్రాగెను. పిదప శతృమర్దనుడు హేరంబుడు ఆ మునికి నమస్కారము చేసి,అతని అనుజ్ఞను తీసుకొని తిరిగి తమ పట్టణమును జేరిరి. (52-59)

**యోఽసౌ రాజకుమారః స దేవదత్త స్తవాగ్రజః ।**
**ధన ధాన్య సుతైర్యుక్తో లేభే మోక్షపురే వపుః॥**
**ఉంఛాన్నభోగాత్, హేరంబో యః స చ త్వం ద్విజోత్తమః।**
**ఉంఛాన్నం యత్వయా భుక్తం కించి జ్ఞాత స్తతో ద్విజః॥**
**అన్నానాదర దోషేణ దరిద్రోఽన్న వివర్జితః।**
**యే కుర్వన్తి నరా హేలామన్నస్య ద్విజసత్తమ!**
**అన్నహీనాః ప్రజాయన్తే దరిద్రాః దుఃఖ భాగినః।**
**తస్మా ద్విస్వాదమన్నం భుంజీతాఽమృత వత్సుధీః॥**
**దద్యా దనుదినం చాన్నం బ్రాహ్మణాయ సుసత్కృతమ్।**
**తత్కురు ష్వాధునా బ్రాహ్మణాఽన్నపూర్ణా వ్రతం శుభమ్॥**
**లప్స్యసే నాన్నదుఃఖాని సంపదిభశ్చ న మోక్ష్యసే।**
**ఇతి శృత్వా వ్రతం ప్రష్టు ముత్సుకో బ్రాహ్మణ స్తదా॥ (60-65)**

స్వప్నమునందు జడలు ధరించిన యా బ్రాహ్మణుడిట్లు చెప్పుచున్నాడు. ఓ ధనంజయా! ఆనాడు ప్రేమతో అన్నమును గౌరవించి

భుజించిన రాజకుమారుడు యీనాడు మోక్షదాయిని యైన కాశీ పట్టణమునందు మీ యన్న అయిన దేవదత్తుడుగ జన్మించి, ధనధాన్యపుత్ర పౌత్రవంతుడై సుఖంబున నున్నాడు. అక్కడ వున్న హేరంబుడు కొంచెము అన్నము తినుటచేత బ్రాహ్మణుడవుగ నీవు పుట్టినావు అన్నమును గౌరవించకుండ పారవేయుటచేత దరిద్రుడవైనావు. ఎవరు అన్నమును గౌరవించరో వారు అన్నహీనులు అవుతారు. దుఃఖ భాగులవుతారు. బుద్ధిమంతులయిన వారు రుచిలేని అన్నమునైన అమృతమువలె పారవేయక గౌరవించి భుజించెదరు. ఓ బ్రాహ్మణుడా! నీవు అన్నపూర్ణా వ్రతమును చేయుము. దాని వలన నీకు అన్నదారిద్ర్యము పోవును. సంపదకూడా నీకు సిద్ధించును. అని చెప్పగ విని ఆ ధనంజయుడు ఆ వ్రతవిధానము నడుగ సంకల్పించెను. యింతలోనే ఆ ధనంజయునికి మెళకువ వచ్చినది. (60-65)

**తత్యాజ నిద్రాం భూయః సవ్రత చిన్తా మవాన్తవాన్॥**
**పప్రచ్ఛ వృద్ధా నన్యాశ్చ నానాదేశ సమాగతాన్॥**
**గ్రంథానాలోద్య భూరీంశ్చ నాధ్యగచ్ఛద్వ్రతోత్తమం।**
**తద్వ్రతా హృతచేతాః స తతో బభ్రామ మేదినీమ్ ॥**
**నానావిధాని తీర్థాని భ్రమన్ప్రాగ్జ్యోతిషం గతః।**
**స సమభ్యర్చ్య కామాక్షీం పరిసర్ప న్నిత స్తతః॥**
**ఉత్తరే సరసస్తీరే మేరో రుత్తర సంకులే।**
**దివ్య కౌశేయ సంవీతాః దివ్య నే పథ్య పేశలం॥**
**దివ్యస్త్రీ సార్థ మద్రాక్షీదర్చ యన్త్య శ్శివ ప్రియామ్।**
**ఉపసృత్య తతో విప్రః ప్రాహేదం వినయాన్వితః॥**
**సాధ్వ్యః కిమేతదారబ్ధం వ్రతం కోఽస్య విధిః స్మృతః।**
**కిం ఫలం కుత్ర సమయే క్రియతే వ్రత ముత్తమమ్॥ (66-71)**

అది మొదలుకొని  అన్నపూర్ణా వ్రతవిధానమును తెలుసుకొనుటకు ఆలోచించుచుండెను. అనేక దేశములనుండి వచ్చుచున్న యాత్రీకులను వృద్ధులను యితర పెద్దలను అన్న పూర్ణా వ్రత విధానమునడుగుచుండెను. కాని ఆ వ్రతవిధానము తెలియలేదు. అనేక గ్రంథములు పరిశీలించెను. కాని వ్రత విధానము దొరుకలేదు.ఆ ధనంజయుడు అన్నపూర్ణా వ్రత విధానమును తెలుసుకొనవలయునను దృఢసంకల్పముచేత దేశ పర్యటనకుపక్రమించెను. అనేక తీర్థములు సేవించుచు, ప్రాగ్జ్యోతిషముచేరి (కామరూప దేశము) అచ్చట కామాక్షి దేవిని పూజించి, అక్కడ తిరుగుచుండెను. అక్కడ సమీపమున నొక పర్వతమునకుత్తర బాగము నందొక సరోవరము కనుపించినది. దాని సమీపమున దేవతా స్త్రీలు పార్వతీ దేవి పూజ చేయుచుండిరి. వారు పట్టు చీరెలు కట్టుకొని సహజమైన శృంగారముగల దేవతలనుగా చూచి వారి వద్దకు వెళ్లి వినయ పూర్వకముగా నడిగెను.

ఓ పతివ్రతలారా! మీరు యిక్కడ చేయుచున్న వ్రతమేమి? దీని విధానమేమి? యీ వ్రతము చేసినందున ఫలమేమి? అని ధనంజయుడు అడిగెను. (66-71)

**శృణుష్వైక మనా విప్ర! శ్రద్ధా భక్తిసమన్వితః।**
**సచ్చిదానన్ద రూపస్య శక్తి ర్యా పరమాత్మనః॥**
**ఏకధా బహుధా సాచ యయా సర్వమిదన్తతమ్।**
**శివ శక్త్యాత్మకం విద్ధి జగదేతచ్చరాచరమ్॥**
**యః శివః సహి విశ్వేశః శక్తిర్యా సా చ పార్వతీ।**
**మాయేతి కీర్త్యతే సృష్టౌ వన్నపూర్ణేతి పాలనే॥**
**సంహృతౌ కాళరాత్రీతి త్రిధా సైకా ప్రకీర్తితా।**
**తస్యాస్తదన్నపూర్ణాయాః వ్రత మేతచ్ఛుభప్రదమ్॥ (72-75)**

## వ్రతవిధానము

ఓ బ్రాహ్మణోత్తమా! శ్రద్ధ, భక్తి, నిశ్చలమయిన మనస్సుగలవాడవై వినుము. సచ్చిదానన్ద స్వరూపమగు పరమాత్మయే శక్తి. ఆ శక్తియే ప్రపంచమును సృష్టించుచున్నది. ఏక స్వరూపమైన ఆ శక్తియే అనేక రూపములుగ ప్రకాశించుచునన్నది. ఈ ప్రపంచమంతయు శివశక్తుల చేత వ్యాపింపబడియున్నది. శివుడే విశ్వేశ్వరుడు. శక్తియే పార్వతి. శక్తి సృష్టియందు 'మాయా' యనియు, పాలనయందు 'అన్నపూర్ణా' యనియు లయమునందు 'కాళరాత్రి' యనియు చెప్పబడుచున్నది. ఇక్కడ జరుగుచున్న వ్రతము శుభ ప్రదమయిన అన్నపూర్ణావ్రతము. (72-75)

**మార్గశీర్షేతు పంచమ్యాం కృష్ణాయాం ప్రాత రాప్లుతః।**
**పట్టసూత్ర మథోసూత్రం గృహీత్వా కుంకుమారుణమ్॥**
**దద్యాత్సప్తదశ గ్రంథీశ్చన్దనాగరు చర్చితాన్।**
**స్థాపయిత్వాన్నపూర్ణాం చ దోరకం ధారయేత్పునః॥**
**పూజయేదంబికాం దేవీముపచారై ర్మనోరమైః।**
**గృహీత్వా హరితా స్సప్తదశ విప్రాక్షతాని చ॥**
**ఓం అన్నపూర్ణే! దదస్వాన్నం పశూన్పుత్రాన్యశశ్శ్రియం।**
**ఆయురారోగ్య మైశ్వర్యం దేహి దేవి! నమోఽస్తు తే॥**
**అనేన దోరకం బధ్వా బాహుమూలేతు దక్షిణే।**
**పుమాన్వామే పునః నారీ సచేతా శృణుయాత్కథాం॥**
**గృహీత్వా హరితాః సప్తదశ విప్రాక్షతాంస్తథా।**
**కథాన్తే పూజయేత్తైస్తు మన్త్రేణానేన దోరకమ్॥**
**సర్వశక్తిమయీ యస్మా దన్నపూర్ణే! త్వముచ్యసే।**
**సర్వపుష్పమయీ దూర్వా తస్మాత్తుభ్యం నమోఽస్తుతే॥**
**శ్రుత్వైవం షోడశాహాని కథాం సంపూజ్య దోరకం।**
**దినే సప్తదశే ప్రాప్తే షష్ఠ్యాం పక్షే తథా సితే॥** **(76-83)**

మార్గశీర్ష కృష్ణ పంచమీ దినమునందు ఉదయమున లేచి నదియందు కాని తటాకమునందు కాని సరస్సునందు కాని స్నానము చేయవలయును. పట్టు దారమును పదహారు వరుసలుగ చేసి దానికి పదహారు ముళ్లు వేయవలయును. దానిని కుంకుమచేత బాగుగ తడుపవలయును. ఒక ఆసనము నేర్పరచి దానిమీద బియ్యము పోయవలయను. ఆ బియ్యము మీద యీ తోరము నుంచి అన్నపూర్ణా దేవిని ఆవాహనము చేయవలయును. ఆవాహనాది షోడశోపచార పూజలు చేయవలయును. దేవిని ఈ క్రింది విధముగ ప్రార్థించవలయును. "ఓ దేవీ! నాకు అన్నమును పుత్ర,కీర్తి,లక్ష్మి మొదలగు సంపదలనిమ్ము.ఆయురారోగ్య ఐశ్వర్యముల నిమ్ము. నీకు నమస్కారములు చేయుచున్నా"నని ప్రార్థించ వలయును. అటు తర్వాత ఆ తోరమును పురుషుడు కుడిచేతికి కట్టుకొన వలయును. స్త్రీ ఎడమ చేతికి కట్టుకొనవలయును. ఈ వ్రత కథను వినవలయును. యీ విధముగ పదహారు రోజులు వరకు ప్రతి దినము నదీ, బావి లేక కొళాయి స్నానము చేసి తోరమును కట్టుకొని వ్రతకథను వినుచుండవలయును. (76-83)

**శుక్లాంబరధరో రాత్రౌ వ్రతీ పూజాగృహే స్థితః।**
**శాలివల్లరిభిః క్లుప్తం స్థాపయేత్కల్పపాదపమ్॥**
**అధస్తాదన్నపూర్ణాయాః స్థాపయే న్మూర్తి ముత్తమమ్।**
**జపాపుష్ప ప్రతీకాశాం త్రినేత్రోల్లసితాననామ్॥**
**సుధాకరలసన్మౌళిం నవయౌవ్వన మండితామ్।**
**బంధూక బంధ నిచయాం దివ్యాభరణ భూషితామ్॥**
**స్మేరాననాం సుప్రశాన్తాం రత్నసింహాసనస్థితామ్।**
**వామే మాణిక్యపాత్రం చ పూర్ణమన్నేన దర్శయేత్॥**
**దక్షిణే రత్నదర్వీన్తు కరే తస్యాః ప్రదర్శయేత్।**
**కర్ణికాయాం లిఖిత్వైవం పద్మే షోడశపత్రకే॥**

**పూర్వాది పత్రేషు లిఖేన్నన్దినీ మథ మేదినీమ్ ।**
**భద్రాం గంగాం బహురూపాం తితిక్షాం దైశికోత్తమః॥**

**మాయాం హేతిం స్వసారం చ రిపుహన్త్రీం తథాన్నదామ్।**
**నన్దాం పూర్ణాం రుచినేత్రాం స్వామిసిద్ధాం చ హాసినీమ్॥ (84-90)**

పదిహేడవరోజు (అనగా) పుష్య శుద్ధషష్టి రోజున వ్రతము చేయువారు నదీస్నానముచేసి తెల్లని వస్త్రములను ధరించవలయును, రాత్రి కాగానే తనయింటిలో రంగులతో షోడశదళపద్మమును నిర్మించ వలయును. ఆ పద్మము మధ్యమునందు వరిధాన్యపు మొక్కలచేత కల్పవృక్షమును నిర్మించవలయును. ఆ వృక్షము క్రింద అన్నపూర్ణాదేవి విగ్రహము నుంచవలయును. ఆ దేవి విగ్రహమును యీ క్రింద చెప్పిన విధముగ అలంకరించిన విధముగ అలంకరించ వలయును. దాసాని పుష్పమువలె యెర్రని శరీర ఛాయ వుండవలయును. ముఖమునందు మూడు నేత్రము లుండవలయును. శిరస్సునందు అర్ధచంద్రబింబము ఉండవలయును. నవయవ్వనముట్టిపడునట్లుండవలయును. మంతెన (బందూక) దాసాని పుష్పములగుత్తులు నాలుగు వైపుల నుంచవలయును. ఆ మూర్తికి దివ్య భూషణములతో అలంకరించవలయును. ఆ మూర్తిని చిరునగవు కలదానినిగా చిత్రించవలయును. ఆ విగ్రహము బంగారు సింహాసనమునందు ప్రకాశించు చుండవలయును. ఆ మూర్తికి యెడమ చేతియందు అన్నముతో నిండిన మాణిక్యపాత్రనుంచవలయును. కుడిచేతి యందు రత్ననిర్మితమయిన గరిటెనుంచవలయును. షోడశదళ కమలము నందు తూర్పునుండి, వరుసగ నందిని, మోదిని, భద్ర, గంగ, బహురూప, తితిక్ష, మాయా, హేతి, స్వసా, రిపుహన్త్రీ, అన్నదా, నన్దా, పూర్ణా, రుచినేత్రా, స్వామిసిద్ధా, హాసినీ, అను దేవతా స్వరూపములను ప్రతిష్ఠిచంవలయును. (84-90)

గృహాణేమాం మయా దత్తాం పూజాం దేవి! నమోఽస్తు తే।

వరాభయప్రదాః బంధూక కుసుమప్రభాః॥

ఆవాహయేత్తతో దేవీం గృహీత్వా కుసుమాంజలిమ్।

ఏహ్యేహి దేవి! దేవేశి! దేవదేవేశ వల్లభే! ॥

గృహాణేమాం మయా దత్తాం పూజాం దేవి! నమోఽస్తుతే।

ఇత్యావాహ్య తతః పాద్యమన్నదాయై నమోఽర్చయేత్॥

అర్ఘ్యం గిరీశకాన్తాయై ఉమాయాచమనీయకమ్।

మధుపర్కం జగన్మాత్రే గిరిజాయై చ చందనమ్॥

దత్త్వా సంపూజయేత్పుష్పాక్షతాద్యై ర్మన్త్రముచ్చరేత్।

నమో గిరీంద్ర తనయాయై జగన్మంగళ మంగళే॥

శ్రీమహేశాత్మమహిషి! స్కందమాతర్నమోఽస్తుతే।

ధూపం దీపంచ నైవేద్యం వస్త్రం సిందూరభూషణమ్॥

తాంబూలం ముఖవాసంచ సర్వమేతేన దర్శయేత్।

తతః ప్రదక్షిణీకృత్య దండవత్ప్రణిపత్య చ॥

ఉత్తార్య దోరకం బాహో ర్దేవీ చరణయోర్న్యసేత్।

సర్వ సంవత్ప్రదే దేవి! దోరకం విధృతం మయా॥

వ్రతం సంపూర్ణమభవత్ గృహాణ! జగదంబికే!।

భృత్యోఽహం తవ దేవేశి! పాల్యం తవ జగత్త్రయమ్॥

వ్రతేనానేన వరదే! పాహి భృత్యమనుత్తమమ్।

కథాం శ్రుత్వా చ గురవే దత్త్వా సంతోష్య దక్షిణామ్॥

పాత్రాణి సప్తదశ చ పక్వాన్నైః పూరితాని చ।

కృత్వా తావద్ద్విజేభ్యోపి భోజయేచ్చసువాసినీః॥

స్వయం భుక్త్వా త్వలవణం కుర్యాద్రాత్రౌ మహోత్సవమ్।

ప్రాతర్విసర్జయేద్దేవీం ప్రణిపత్య క్షితిం గతః॥ **(91-102)**

యథావిధిగా ధ్యానావాహనాది షోడశోపచార పూజలు యథావిధిగ

చేయవలయును. తోరమును చేతియందు ధరించవలయును. కథా శ్రవణము చేయవలయును. వ్రతము చేయించిన బ్రాహ్మణుని గౌరవించి భూరిదక్షిణలిచ్చి సంతోష పరుపవలయును. భక్ష్యములతో నింపిన పదిహేడు పాత్రలను పదిహేడు మంది బ్రాహ్మణులకు ఇవ్వవలయును. బ్రాహ్మణులతోను, స్త్రీలతోను కలసి భుజించవలయును. రాత్రి ఉప్పు లేకుండ భోజనము చేసి, భక్తి గీతములతోను నృత్యములతోను జాగరణము చేయవలయును. (91-102)

**అహమేష వధూరేషా శిశవోమే తవానుగాః ।**
**మాత స్తవాంఘ్రికమల గతికా ఇతి చిన్తయ॥**
**క్షమస్వ త్రిజగద్ధాత్రి! కురు నిత్యం కృపాం మయి।**
**ధాన్య కల్పం తతో విప్ర బీజాదావుపయోజయేత్॥**
**భుంజీత వా స్వయం గేహే అన్యస్మై ప్రతిపాదయేత్।**
**తతః నప్త దశే వర్షే వ్రతోద్యాపన మాచరేత్॥**
**పాత్రాణి పూర్వవత్కృత్వా వస్త్రాచ్ఛన్నాని వస్తుభిః।**
**దద్యాద్ద్విజేభ్యో ధేనూశ్చ గురవేఽన్నం పటత్రయమ్॥**
**మహోన్త ముత్సనం కుర్యా ద్భుంజీత జ్ఞాతిభిస్సహ।**
**ఏ తత్తే కథితం విప్ర! సర్వసంపత్ప్రదం వ్రతమ్॥**
**న దద్యాన్నాస్తికాయైతద్వికల్పోపహతాత్మనే ।**
**భక్తిశ్రద్ధావిహీనాయ దాంభికాయ శఠాత్మనే॥**
**దేయం శ్రద్ధావతే దేవపితృభక్తాయ జ్ఞానినే।**
**తతః విస్మయావిష్టో విప్రో హృష్టతనూరుహః॥ (103-109)**

మరల ప్రాతః కాలమున లేచి అన్నపూర్ణాదేవికి సాష్టాంగ నమస్కారముచేసి దేవి ఉద్వాసన చేయవలయును. పూజాస్థలము నందుంచిన ధాన్యము యింటి యజమాని భుజించవలయును, ఇతరులకు యివ్వవచ్చును.

## ఉద్యాపన విధానము

పదిహేడవ సంవత్సరమునందు ప్రతి సంవత్సరము చేసిన విధముగనే పూజా కార్యమును పూర్తిచేయువలయును. పదిహేడు మంది బ్రాహ్మణులకు భక్ష్యములతో నిండిన పదిహేడు పాత్రలను వస్త్రములతో చుట్టి యివ్వవలయును. గోదానము చేయ వలయును. పురోహితునికి భోజనము పెట్టి మూడు పట్టు వస్త్రముల నివ్వవలయును. ఓ బ్రాహ్మణా! సంపద నిచ్చు యీ అన్నపూర్ణ వ్రతమును మేము తీకు తెలియచేసినాము. అహంకారము గలవానికి, చంచల స్వభావము కలవానికి, శ్రద్ధభక్తి లేనివానికి, యీ వ్రతమును చెప్పకూడదు. అని ఆ దేవతా స్త్రీలు చెప్పగ విని బ్రాహ్మణుడు సంతోషించినాడు. నా కష్టము నెరవేరిదని హర్షపులకిత గాత్రుడై ఆ దేవతా స్త్రీలకు నమస్కరించెను.

ఆ ధనంజయుడు వినయముతో దేవతా స్త్రీలతో కలిసి అన్నపూర్ణా వ్రతమును చేసెను. (103-109)

**చక్రే వ్రతం నమస్కృత్య సార్థం జానన్ కృతార్థతామ్।**
**మత్తమాతంగసంరుద్ధం తురంగైరుపబృంహితమ్॥**
**బభూవ తస్య భవనం స్వర్ణ సోపాన సౌధవత్।**
**దాస్యః కమలపత్రాక్ష్యో నిష్కకంఠ్యః సువాససః॥**
**విచరన్తి గృహే తస్య భృత్యా రాజసుతోపమాః।**
**లక్ష్మీ ర్న్యా శ్రవణస్యేవ వత్సరాభ్యన్తరేఽభవత్॥**
**అథ విప్రో యువా చక్రే వివాహ మపరం సుఖీ।**
**భిన్నసౌథాలయే కామీ కామయామాస కామినీమ్॥**
**ఏకదా జ్యేష్ఠ భార్యాయాః గృహే తిష్ఠన్ ద్విజాగ్రణీః।**
**మార్గశీర్షేఽన్న పూర్ణాయాః బబన్ధవ్రత దోరకమ్॥**
**యయౌ కనిష్ఠ భార్యాయాః గృహే భుక్త్వాఽథ కౌతుకీ।**
**స్ఫీత పర్యంకగః కాన్తోపాత్తవర్ణోఽథ(యో) భోగవాన్॥**

సంస్మర ద్బహూధాం క్రీడాం రేమే సంగమయన్ క్షపామ్।
రమమాణస్య సా దృష్ట్వా డోరకం స్త్రీస్వభావతః॥
సపత్నీ శంకితా ఖిత్వా దాస్యా వహ్నౌ న్యపాతయత్।
కామాక్షిప్త స్తదా విప్రో న బుబోధాన్య వాసరే॥ (110-117)

## వ్రత ఫలము

ఈ అన్నపూర్ణా వ్రత ప్రభావము చేత ఆ ధనంజయునికి విశాలమయిన దివ్య భవనము కలిగినది. బంగారు సోపానములు, బంగారు కప్పు కలిగినది. ద్వారమునందు ఏనుగులు ఘీంకరించుచున్నవి. అశ్వశాలయందు గుర్రములు సకిలించుచున్నవి. ఆ ధనంజయుని గృహము నందు సువర్ణ భూషణములు ధరించి మెడయందు రత్నాల హారములు ధరించి పట్టు వస్త్రములు కట్టుకొని విశాలమైన నేత్రములు కల దాసీజనము అటుయిటు తిరుగు చుండిరి. ఆయన సేవకులు రాజ కుమారులా అన్నట్లు వుండిరి. ఒక సంవత్సరములోనే ఇంత సంపద చేకూరినది. ఆ ధనంజయుడు యువకుడుగ నుండెను. బహు సుఖసంతుడుగ నుండెను.

ఆ ధనుంజయుడు గొప్ప అయిశ్వర్యము ననుభవించుచు రెండవ వివాహము చేసుకొనెను. మరియొక రాజ భవనములో ఆ రెండవ భార్యతో సుఖపడుచుండెను. ఒక పర్యాయము, ఆ ధనుంజయుడు పెద్ద భార్య ఇంటనుండగ మార్గశిర బహుళ పంచమి (అనగ) అన్నపూర్ణావ్రత దినము సంప్రా ప్తించినది. ఆరోజు అన్నపూర్ణావ్రతము చేసి తోరము కుడిచేతికి కట్టుకొని వెళ్లి ఆమె ఉపచారములనంది ఉపహారముల తీసుకొని ఆనందముతో దివ్యమైన తెల్లని పరుపు పరచిన మంచము మీద కూర్చుండెను. కామవతి అయిన రెండవ భార్య ఆనందదాయక మయిన తాంబూలము నివ్వగ తాంబూలమును వేసుకొని ఆనంద ప్రవాహముతో మునిగి నానా ప్రకారములయిన కామ క్రీడలతో మునిగి సరస సల్లాపము లొనర్చుచు సుఖించుచండెను.

ఆ బ్రాహ్మణుడు భార్యతోడి సరసలాపాది సుఖములలో మునిగియున్న సమయములో ఆయన రెండవ భార్య తన భర్త చేతికి కట్టబడియున్న తోరమును చూచినది. స్త్రీ స్వభావముచేత సత్యమును తెలుసుకొనక తన సవతి, భర్తను వశీకరణ చేసుకొనుటకు కట్టియుండునని తలచి ఆ తోరమును త్రెంపి ఆయనకు తెలియకుండ దాసి చేత అగ్నిలో పడవేయించినది. ఆ బ్రాహ్మణుడు కామాంధుడై యీ విషయమును గుర్తించలేదు. (110–117)

**కథాక్షణే దోరకస్తమపృచ్ఛత్ స నిజాన్జనాన్।**
**న కోఽ ప్యకథయత్తస్య తతోఽ సా వన్య దోరకమ్॥**
**బబంధాఽ థ తత స్తస్య క్షీణా లక్ష్మీ ర్దినేదినే।**
**వత్సరాన్తరే భూయః స ఏవాసీద్ధనంజయః ॥**
**భిక్షాపి నామిలత్తస్య ప్రాయశో వికలాత్మనః।**
**పునశ్చిన్తా కులోఽ వాదీ ద్ధన్త మే దోరకం హృతః॥**
**తతః ప్రభృతి మే భూయో దారిద్ర్యం సముపస్థితమ్।**
**కుర్వతోఽ పి వ్రతం దేవ్యా న మే సంధృశ్యతే ఫలమ్॥**
**భిక్షాపి లభ్యతే పూర్వమిదానీం సాపి మే గతా।**
**తత్త్వం పృచ్ఛామి కం నాస్య యథా న శ్రీ వినాశనమ్॥ (118–122)**

రెండవ రోజు మరల పూజలో కథా శ్రవణ సమయము వచ్చినది. అప్పుడు తోరము జ్ఞాపకము వచ్చినది, నా చేతి తోరమెట్లు పోయినదని సేవకుల నడిగెను. ఎవరికి తెలియదు. ఎవరు సమాధానము చెప్పలేదు. ఆ ధనంజయుడు మరల తోరమును కట్టుకొనెను. అయినను, ఆ దినము నుండి క్రమముగా సంపదంతయు క్షీణించినది. మరల పూర్వము వలెనే దరిద్రుడయ్యెను. భిక్షకూడా దొరకలేదు. ఆ బ్రాహ్మణుడు చింతా క్రాంతుడయ్యెను. నా చేతి తోరమెక్కడ పోయినది అప్పటినుండి దరిద్రము

మరల వచ్చినది. దేవీ పూజ చేసినప్పటికిని నాకు ఫలము కనుపించలేదు. యీ విషయము నెవరిని అడుగుదును. ఎవరిచేత నాకీ దరిద్రము పోవును. (118-122)

**తత్కామరూప మేవాహం గత్వా పృచ్ఛామి తాః స్త్రియః ।**
**ఇతి నిశ్చిత్య సోఽగచ్ఛత్తం దేశం వ్రత మాప్తవాన్॥**
**న తత్ర దృశ్యతే కించి త్పూర్వదృష్టం పురాదికమ్।**
**సర్వతోఽపి మహారణ్యం జన్తుసంచారవర్జితమ్॥**
**పక్షీ న లభ్యతే తత్ర కా కథా మనుజస్యహి।**
**ఇతస్తతః పరిభ్రమ్య చిన్తయామాస స ద్విజః॥**
**యేన పాపేన మే బాహో ర్దోరకః కేనచిద్ధృతః।**
**తేవ కిం భవితా లాభో విహత వ్రతకన్య మే॥**
**క గతా సా పురీ రమ్యా క్వ సరః క్వ సురాలయః।**
**నూనం మద్భాగ్యదోషేణ సమస్తం విధినా హృతమ్॥**
**ధిఙ్మాం దైవతం స్వర్గా ద్భ్రంశితం దుఃఖ భాజనమ్।**
**తత్కిమేభిర్మయా ప్రాణైః రక్షితైః క్లేశ కోటిదైః॥ (123-128)**

అని ఆలోచించి మరల కామరూపదేశము పోయి యా దేవతా స్త్రీలనే అడుగుదును. అని నిశ్చయము చేసుకొని ఆ కామరూప దేశమునకు పోయెను. కాని ఆ నాడు బ్రాహ్మణుడక్కడ చూచిన పట్టణము కాని, పర్వతము కాని కామాక్షి ఆలయము కాని యేది అగుపడలేదు. భయంకర మయిన అడవి మాత్రమే కలదు. దానిలో యే విధమైన జీవ జంతువులు కూడా లేవు. ఏమి తోచక అటు యిటు తిరుగుచు ఆలోచించుచుండెను. ఏ పాపముతో నా చేతి తోరము పోయినదో, ఏ పాపము చేత నా వ్రత భంగమయినదో ఆ పాపము చేత నాకు కొంచెము కూడా మంచి కలుగలేదు. అందమయిన పట్టణమేది? ఆ సరోవరమెక్కడ? ఆ దేవాలయమెక్కడ? నా భాగ్యదోషము చేత భగవంతుడె

అన్ని హరించినాడు. నేను భగవంతునికి అపకారముచేసి స్వర్గ భ్రష్టుడనై దుఃఖ మనుభవించుచున్నాను. కోట్లకొలది కష్టములనిచ్చు యీ ప్రాణముల నుంచుకొని యేమి చేయవలయును. యిట్లు ఆలోచించి మరణించవలయునను కోరిక చేత యెదురుగ నున్న బావిలో దూకెను. (123–128)

**ఇత్యుక్త్వా పురతః కూపే మర్తు కామోఽ పతత్తదా।**
**పతితో నిర్వ్యథోఽథాసౌ ప్రకాశం దదృశే తదా॥**
**పథా స ప్రయయౌ తేన ప్రకీర్ణం దేశముత్తమమ్।**
**నానోద్యానలతాకీర్ణం నానా మృగనిషేవితం॥**
**మయూరనృత్య సంశోభి సాను పర్వతమండితమ్।**
**మత్తకోకిల గీతాఢ్యం భృంగసంగీతపేశలం॥**
**కాననం దృశ్యతే తత్ర సర్వర్తు కుసుమోజ్జ్వలమ్।**
**ఫలన మ్రై స్తరువరైః రుచిరం కదలీచయైః॥**
**విస్మయోత్ఫుల్లనయన స్తదా పశ్య న్వ్రజన్ద్విజః।**
**దదర్శ సాగర ప్రాయంః సరః ప్రోత్ఫుల్లపంకజమ్॥**
**హంస కారండవాకీర్ణం చక్రవాకాకులాకులమ్।**
**మీన పుచ్ఛోచ్ఛలత్తోయ మిన్దుతారాంకితాంబరమ్॥**
**తరంగోత్తీర్ణ పవన శ్లిష్ట వేతసమండపమ్।**
**నానా మణితటాక్రీడ దేవకన్యా కృతార్చనమ్॥ (129–135)**

ఆ బావిలో పడగనే అతనికున్న బాధలన్ని పోయినవి. నాలుగు వైపుల బ్రహ్మాండమయిన వెలుతురు కనిపించినది. ఆ మార్గము నుండి పోవుచుండగ విశాల మయిన దేశము కనుపించినది. అనేక రకములయిన ఉద్యానవనములు కనుపించినవి. ఆ వనములు లతా పుంజములచేత శోభిల్లుచుండినవి. అనేక రకములయిన వన్యమృగములు తిరుగుచున్నవి. మత్త కోయిలలు కుహూ కుహూ యని అరచుచున్నవి.

తుమ్మెదలు జంజుమ్మను ధ్వనులు చేయుచున్నవి. ఆ వనమందు అన్ని ఋతువులందు పూయు పుష్పములు వికసించియున్నవి. శ్రేష్ఠములైన ఫలవృక్షములు ఫలముల బరువుచేత వంగియున్నవి. అరటి వృక్షములు వూగుచున్నవి. ఆశ్చర్యముతో సంతోషించుచు యీ యానందమును చూచుచు యా బ్రాహ్మణుడు నడిచి పోవుచుండెను.

## సరోవర వర్ణనము

ఎదుట ఆ బ్రాహ్మణునికి సముద్రము వలె విశాలమయిన నొక సరోవరము కనుపించినది. దానియందు వికసించిన కమలములున్నవి. హంసల చేతను, నీటి కోళ్లు (బాతుల) చేతను నిండివున్నవి. చేపలు తోక లాడించుటచేత నీరు కదలు చుండెను. రాత్రివేళ ఆకాశమునందున్న చంద్రుడు నక్షత్రములు సరోవరమునందు ప్రతిబింబించుచున్నవి. ఆ సరోవరము నందలి అలలు వొడ్డు వరకు వచ్చుచున్నవి. చల్లని మలయ మారుతము వీచుచున్నది. ప్రబ్బలి చెట్లతోను నానావిధ మణులతోను కూడిన సరోవరపు గట్లమీద ఆడుచు పాడుచున్న దేవతా స్త్రీలు పూజలు చేయుచుండిరి. (129-135)

**అథాపశ్యత్ సంగీతం సరసః పశ్చాత్తదా శ్రుణోత్ ।**
**షడ్జగాన్ధార జాత్యగ్రం దివ్య గేయ మనుత్తమమ్॥**
**మృదంగ వేణు పణవ కోకిలా స్వరమండితమ్।**
**శనైరనుసరన్రమ్య స్ఫటికావాస మద్భుతమ్॥**
**రత్న విద్రుమసోపానం చతుర్ద్వారం వ్యలోకయత్।**
**స వివేశ తతోభ్యన్తర్దదృశే మణిమండపమ్॥**
**తస్య మధ్యే ప్రనృత్యన్తం పురుషం స్ఫటికద్యుతిమ్।**
**చంద్రచూడం త్రినయనం జటిలం ఫణిభూషణమ్॥**
**నానా కారాంశ్చ పురుషాన్సంగీతం కుర్వతోఽద్భుతమ్।**
**తదగ్రే రత్నపర్యంకే సుఖాసీనాం మనోరమామ్॥**

నవయౌవన సంపన్నాం దివ్యాలంకారభూషితామ్।
కర్పూరశకలైర్మిశ్ర తాంబూలాపూరితాననామ్॥
బంధూక బంధునిచయాం బంధూకారుణవిగ్రహామ్।
కరపల్లవే వహన్తీం దివ్యతాంబూల వీటికామ్॥
చామరాన్దోలనోద్వేలత్కర్ణ పూరాలకాననాం।
ముఖవాసోప యోగ్యాస్యా నిత్యశ్లాఘూరసస్మితామ్॥
సఖీభి ర్దివ్యరూపాభిః సేవ్యమానాం మహేశ్వరీమ్।
కోఽయం కోఽయమితి వ్యగ్రస్త్రియా వేత్రేణ వారితః॥ (136-144)

## దేవీవైభవము

ఆ సరోవరము వెనుకవైపునుండి వచ్చుచున్న సంగీత ధ్వనిని ఆ బ్రాహ్మణుడు వినెను. ఆ సంగీతము షడ్జమ స్థాయిని చేరి ఉత్కృష్ట గంభీరమై యున్నది. మృదంగము (వేణు) పిల్లనగ్రోవి ధ్వనులు మృదువై కోయిల కంఠ స్వరమునకంటె మధురముగ నున్నవి. ఆ వాయిద్య మధ్యమము నందు స్ఫటిక మణివలె తెల్లని కాన్తిగల యొక పురుషుడు నృత్యము జేయుచున్నాడు. ఆ పురుషుని శిరమున చంద్రరేఖ, ముఖము నందు మూడవ నేత్రము కలదు. శిరమున జడలు కూడా వున్నవి. ఆ పురుషుడు సర్పములను భూషణములుగ ధరించియున్నాడు. అనేక మంది పురుషులు అక్కడ అద్భుతముగ గానము చేయుచుండిరి. వారికి ముందు రత్న నిర్మితమైన (మంచము) పీటమీద కూర్చొని అతి సుందరమై భగవతియైన మహేశ్వరిని ఆ బ్రహ్మణుడు చూచినాడు. ఆమెకు దివ్య సుందర శరీరముగల స్త్రీలు సేవచేయుచుండిరి. ఆ దేవి నవయౌవనము కలిగి దివ్యరత్నాభరణములతో అలంకరింపబడియున్నది. కర్పూర పరిమళ మిళితమైన తాంబూలమును వేసుకొని యున్నది. (బందూక) దాసాని, మంతెన, పుష్ప గుచ్ఛములు ఆ వేదకకు నాలుగు వైపుల కట్టబడియున్నవి. ఆ దేవి శరీరము (బంధూక) మంతెన దాసాని

పుష్పములవలె ఎఱ్ఱగా ప్రకాశించు చున్నది. ఆమె చేతియందు తాంబూల పేటిక యున్నది. ఆమెకు రెండు వైపుల చమరీ మృగ సిద్ధమయిన వ్యజనము లున్నవి. చెవులయందు పుష్పములు కదలుచున్నవి. ముఖ మండలము నందు ముంగురులు కదలుచున్నవి. పరిమళింపచేయు వస్తువులచేత సుగంధ మధుర రసభరితమై చిరునగవుతో ఆమె ముఖము మెరయుచున్నది. దివ్య రూపములు గల చెలికత్తెలు ఆమె చుట్టు సేవించుచుండిరి. ఆమెకు ఎదురుగ కొంచెము దూరములో నొక స్త్రీ చేతియందు బెత్తము పట్టుకొని తిరుగుచున్నది. అటువంటి దేవిని బ్రాహ్మణుడు సమీపించెను. ఆ పహరా నిచ్చుచున్న స్త్రీ యీ బ్రాహ్మణుని చూచి ఓ బ్రాహ్మణుడా నీవెవరవు. చెప్పమని తనచేతి వేత్ర దండముచేత నాపినది. (136-144)

**దేవ్యా భ్రూ సంజ్ఞయా భూయ స్తయైవాన్తర్నివేశితః।**
**దండవత్ప్రణి పత్యాథ విప్రః సాధ్వసపూరితః॥**
**న కించి ద్వక్తుమశకత్తేజసోపహత ప్రభః।**
**తమువాచ సమాశ్వాస్య సఖీ తాంబూలవాహినీ॥ (145-146)**

అంత, దేవి కనుసన్న చేసి ఆ బ్రాహ్మణుని లోనికి రానివ్వమనెను. లోపలికి పోయిన బ్రాహ్మణుడు భయకంపితుడయ్యెను. ఆ దేవి తేజస్సుచేత బ్రాహ్మణుని తేజస్సు కనుపించదయ్యె. ఆ బ్రాహ్మణుడా దేవికి సాష్టాంగ దండ ప్రణామము చేసి యేమియు మాట్లాడ లేకపోయెను. దేవికి తాంబూలమందించు స్త్రీ యా బ్రాహ్మణుని సేదదేర్చి యిట్లు చెప్పెను. (145-146)

**విప్ర! యస్యాః వ్రతం చక్రే భవాన్సర్వ సమృద్ధయే।**
**ఏషా త్రైలోక్యజననీ సాఽన్నపూర్ణా మహేశ్వరీ॥**

దుఃఖదారిద్ర్య శమనీ సర్వ సంపత్సమృద్ధిదా।
సృష్టిస్థితిసంహారకరో యోఽసౌ మహేశ్వరః॥

స ఏవ భగవాన్రుద్రో నృత్య తేఽస్యాః పురః ప్రభుః।
యోగమాయాం సమాసాద్య క్రీడతే యో మహేశ్వరః॥

శివ ఏష ఇయం శక్తిర్మాయేయం పురుషస్త్వసౌ।
యత్కిన్చిద్దృశ్యతే విప్ర! సర్వమేతద్ద్వయాత్మకమ్॥

న చాత్ర విస్మయః కార్యో దృష్ట్వా చేష్టిత మేతయోః।
లోకోత్తా రాణాం చరిత్రం కోహి విజ్ఞాతు మీశ్వరః॥

త్వంచ భూయః కురు బ్రహ్మన్! వ్రతం భక్తి సమన్వితః।
యత్సఖీభిః పురోద్దిష్టం కామరూపే సరస్తటే॥

ప్రాప్స్యసే విపులాం లక్ష్మీం కీర్తిమాయుః సుతాన్బహూన్।
ఇంద్రోపి విప్ర! భాగ్యాన్తే ప్రాప్నోతి విరహం శ్రియః॥

బ్రహ్మాదిదుర్లభం దేవ్యాః సంప్రాప్తం యేన దర్శనమ్।
తతో జగాద విప్రోఽసౌ దండవ త్ప్రణతః పునః॥ **(147-154)**

ఓ బ్రాహ్మణడా! నీవు సర్వ సమృద్ధమయిన ఫలము నిచ్చు యే వ్రతము చేసితివో? ఆ దేవియే యీమె. మూడు లోకములకు తల్లియైన మహేశ్వరి అన్నపూర్ణాదేవి! సమస్త సంపద నిచ్చు తల్లి. సృష్టి, స్థితి, లయ, కారకుడైన పరమ శివుడు దేవి యెదుట నృత్యము చేయుచున్నాడు. ఈమెయె యోగమాయ. ఓ బ్రాహ్మణుడ! వీరిరువురు శివ శక్తులు, యీమె శక్తి. యీమె మాయ(ప్రకృతి) అతడు పురుషుడు. ఏది కనుపించుచున్నదో అదంతయు శివ శక్తి స్వరూపముతో వ్యాప్తమై యున్నది. నీవీ కార్యక్రమమును చూచి ఆశ్చర్యపడవలసినది లేదు. ఎవరు లోకోత్తరులని చెప్పబడుచున్నారో అట్టి వారి చరిత్ర నెవరు తెలుసుకొనగలరు. ఓ బ్రాహ్మణా! నీవు భక్తి శ్రద్ధలు కలిగి మరల కామరూప దేశమునందు స్త్రీలు నీకు చెప్పిన వ్రతము నాచరింపుము.

ఓ బ్రాహ్మణా! భాగ్యాన్తమైనచో నింద్రుడు కూడా లక్ష్మీ వియోగమును బొందుచున్నాడు. ముందు నీవు చేసిన వ్రత ప్రభావము చేత బ్రహ్మాది దేవతలకు దుర్లభమయిన వీరి దర్శనము నీకు కలిగినది. అని యా స్త్రీ చెప్పగా నా బ్రాహ్మణుడు భూమిమీద సాగిలపడి సాష్టాంగ నమస్కారముచేసి యిట్లు ప్రార్థించెను. (147-154)

**దేవి ప్రసీద పరిపాలయ పాలనీయమ్।**
**దారిద్ర్య దుఃఖ మపనీయ జగత్పునీహి॥**
**ధన్యాస్త ఏవ గుణినః కులశీల యుక్తాః।**
**మాతస్త్వయా కరుణయా కిల వీక్షితా యే॥**
**అపారతర సంసార పారకృత్తవ దర్శనమ్।**
**తారయత్యఖిలం యోఽసౌ విశ్వేశ్వర నమోఽస్తు తే॥**
**తమువాచాన్నపూర్ణాథ విప్రైతన్మే వ్రతం శుభమ్।**
**యే కరిష్యన్తి లోకేఽస్మింస్తేషాం శ్రీః సర్వతోముఖీ॥**
**నాన్నదుఃఖం భవేత్తేషాం వియోగో న చ సంపదః।**
**కీర్తిమన్తో రూపవన్తః ఉదారా రాజపూజితాః॥**
**భవిష్యన్తి గుణాఢ్యాస్తే ధర్మశీలాః ప్రియంవదాః।**
**సదాహం న విమోక్ష్యామి తేషాం వేశ్మ ద్విజోత్తమ!॥**
**ఏషాం గేహే కథాప్యేషా లిఖితాపి భవిష్యతి।**
**తత్ర తత్ర గమిష్యామి పూర్వవద్వర్ధసేఽధునా॥ (155 -160)**

ఓ దేవీ! ప్రసన్నురాలవగుము. నన్ను క్షమించుము. రక్షించుము. దరిద్రమును బోగొట్టి ప్రపంచమును పవిత్రముగ జేయుము. నీవు కరుణామయివి. నీ దృష్టి యెవనిపైన నుండునో వాడే ధన్యుడు. వాడే సుగుణవంతుడు. వాడే సత్కులసంజాతుడు. వాడే శీలవంతుడు. ఓ పరమేశ్వరీ! మీ

దర్శనము అగాధమయిన సంసార సాగరమును తరింపచేయుచున్నది. సమస్త పాపములనుండి దాటుటకు నేను నమస్కరించుచున్నాను.

అప్పుడు అన్నపూర్ణాదేవి ఆ బ్రాహ్మణునితో నిట్లు చెప్పుచున్నది. ఓ బ్రాహ్మణుడా! ప్రపంచములో నెవరు యీ అన్నపూర్ణావ్రతమును జేయుదురో వారికి అన్ని విధములయిన సంపదలు చేకూరుచున్నవి. వారికెప్పుడు దుఃఖములు సంభవింపవు. సంపదలెప్పుడు తరిగిపోవు. యీ వ్రతము చేయువారు కీర్తివంతులుగను, రూపవంతులుగను, ఉదారులగను, రాజ పూజితులుగను, గుణవంతులుగను, ధర్మాత్ములుగను, ప్రియవాదులుగను ఉందురు. వారి యింట నేను సర్వకాలములందు నివసించుచుందును. ఎవరి గృహమునందీ వ్రత కథ చదువబడునో, వారి గృహమునందు నేను నివసించుచుందును. నేను సర్వదా ఆశీర్వదించుచుందును. (155-160)

**కురు వ్రతం సదా మహ్యం తవానుగ్రహకామ్యయా।**
**యాస్యామి కాశ్యాం విశ్వేశాద్దక్షిణే మే గృహం కురుః ॥**
**అథాబ్రవీద్ధరః ప్రీతః శృణు విప్ర! పురే మమ।**
**ప్రసన్నాననో మే గణో దండపాణిః ప్రియో మమ॥**
**స్థాస్యతి త్వత్ప్రియార్థం దదాత్యన్నం నృణాం సతామ్।**
**యే కరిష్యన్తి విప్రైతద్వ్రతం జగతి మానవా॥**
**తేషాం కులే న దారిద్ర్యం భవిష్యతి కదాచన।**
**అన్తే వారాణసీం ప్రాప్య గణో మమ భవిష్యసి॥**
**భార్యా తే పార్వతీ తుల్యా ధనంజయ భవిష్యతి।**
**తతః ప్రణమ్య విప్రోఽసౌ పార్వతీపరమేశ్వరౌ॥ (161-165)**

నేను నిన్ను అనుగ్రహించు బుద్ధిచేత కాశీకి వెళ్లుదును. నీవు కాశీ పట్టణమునందు విశ్వనాథ స్వామివారికి కుడివైపున నా కొక మందిరము నిర్మింపుము. అని చెప్పగా ఆ విశ్వనాథ స్వామి యిట్లు చెప్పుచున్నాడు.

ఓ బ్రాహ్మణడా! వినుము నా పట్టణములో నాకు ప్రియమైన గణములో ప్రసన్నవదనుడైన దండపాణి యున్నాడు. అతను నీకు ప్రసన్నుడుగ నుండును. అతను సత్పురుషులకు అన్నదానము చేయుచున్నాడు. ఓ బ్రాహ్మణుడా! ప్రపంచములో నెవరీ శుభప్రదమైన అన్నపూర్ణావ్రతము చేయుదురో, వారి వంశమునందు ఎన్నడును దారిద్ర్యముండదు. నీ జీవితాంతమున కాశిని చేరి నాకు భక్తుడవుగ నుందువు. నీ భార్య పార్వతితో సమానమైన మహా పతివ్రత కాగలదు. (161-165)

**కాశ్యాం గతస్తదా చక్రే త్వన్నపూర్ణా వ్రతం శుభమ్।**
**పక్వాన్నం సంచయం కృత్వా చాన్నకూటం చకార సః॥**
**ఏ తత్తే కథితం రాజన్వ్రతానాం వ్రతముత్తమమ్।**
**యత్కృత్వా రామచంద్రోఽపి లేభే సౌఖ్యం శ్రియం నిజామ్॥**
**శ్రియ మిచ్ఛసి రాజన్ త్వం వృద్ధిశ్చైవ యశః సుతాన్ ।**
**తదా కురు మహాబాహో వ్రత మేతత్స్వబంధుభిః॥**
**మయా హ్యేతద్వ్రతం రాజన్క్రియతే భక్తితః సదా।**
**ద్విత్రిషు భాగ్యవత్స్వేషు తదా వర్యో భవిష్యతి॥**
**ప్రాయేణ భాగ్యరహితా న కరిష్యన్త్యహో వ్రతమ్।**
**తే దగ్ధహృదయాః పాపాః సదా లాలాటికా నృప!॥**
**వృషభేంద్ర గతిం వన్దే చంద్ర చూడార్థ దారిణీమ్।**
**కరుణార్ద్ర దృశం దేవీమన్నపూర్ణాంగిరీం ద్రజాం॥ (166-171)**

అన్తనా బ్రాహ్మణుడు పార్వతీ పరమేశ్వరులకు నమస్కరించి, కాశీ పట్టణము చేరి, శుభప్రదమైన అన్నపూర్ణా వ్రతమును చేసెను. భగవతి యాజ్ఞానుసారము దేవ్యాలయమును నిర్మించెను. అన్నకూటమును కూడా నివేదించెను.

ఈ కథను శ్రీ కృష్ణ భగవానుడు చెప్పి, మరల ధర్మరాజుతో నిట్లు చెప్పుచున్నాడు.

ఓ ధర్మరాజా! నేను నీకు చెప్పిన యీ వ్రతమును శ్రీరామచంద్రమూర్తి చేసి సుఖమును రాజ్యలక్ష్మిని పొందెను. లక్ష్మి బుద్ధి, కీర్తి, పుత్రులను కోరుచున్న నీవు నీతమ్ములతో కూడి యీ వ్రతము చేయుము. నేను కూడా యెల్లప్పుడీ వ్రతమును చేయుచున్నాను. మానవుడీవ్రతమును చేయగనే భాగ్యవంతులలో శ్రేష్ఠుడగుచున్నాడు.

భాగ్యహీనుడైనవాడు యీ వ్రతమును చేయడు. వాని హృదయము తపించి పోవుచుండును. వాడు మహా పాపియై అన్నదరిద్రుడై యుండును.

చంద్రచూడుడై వృషభ వాహనముపై పోవుచున్న పరమేశ్వరునికి పరమేశ్వరుని అర్ధాంగియై కరుణార్ద్ర దృష్టి కలిగిన అన్నపూర్ణా దేవికిని నమస్కారము చేయుచున్నాను. (166-171)

**ఇది భవిష్యోత్తర పురాణాన్తర్గతమైన శ్రీకృష్ణయుధిష్ఠిర సంవాదము నందలి**
**అన్నపూర్ణా వ్రతకథ సంపూర్ణము.**

# కథా సంగ్రహము

శ్రీ అన్నపూర్ణా వ్రతకథను వనవాస సమయంలో అన్నార్తిచే బాధపడుచున్న ధర్మరాజుకు కృష్ణభగవానుడు, త్రేతాయుగంలో ఈ విధముగానే అన్నార్తులైన రామలక్ష్మణులకు అగస్త్యుడును చెప్పినట్లు భవిష్యోత్తరపురాణము.

పూర్వం కాశీనగరంలో దేవదత్త,ధనంజయులనే బ్రాహ్మణ సోదరులుండేవారు. వారిలో దేవదత్తుడు గొప్ప ధనాఢ్యుడు. ధనంజయుడు నిరుపేద. కటిక దరిద్రుడు. తనకు పిల్లలకు తినుటకన్నముకూడా కష్టమగుచుండుటవలన పరిపరివిధములుగా బాధపడి, ఈ విధమైన దారిద్ర్యమునకు తాను జన్మాంతరములో ఏయే పాపములను చేసినానా? అని చింతిస్తూ ఉండేవాడు.

కాశీవాసులకు శివానుగ్రహము తప్పక కలుగును. ఒకనాడు ధనంజయుడు మణికర్ణికలో స్నానముచేసి విశ్వనాధుని దర్శించి ముక్తిమంటపంలో రుద్రాధ్యాయ పారాయణ చేసుకుని, తనను కరుణించమని ప్రార్థించి రాత్రి పవిత్రమైన దర్భశయ్యపై నిద్రించాడు. స్వప్నంలో ఒక జటాధారి కనిపించి అతనికిలాచెప్పసాగాడు.

## స్వప్న వృత్తాంతము

కాంచీనగరంలో శత్రుమర్దనుడనే రాజకుమారుండేవాడు. అతని మిత్రుడు హేరంబుడు శూద్రజాతివాడైనా, శత్రుమర్దనుడు అతనికి తనతో సమానమైన గౌరవమర్యాదలను కలుగచేశాడు.

ఒకనాడు ఇరువురు గుఱ్ఱాలనెక్కి వేటకు బయలుదేరారు. అడవిలో ఒక అడవిపందిని వేటాడుతూ రాకుమారుడు చాలాదూరం దాన్ని వెంబడించి, ఎట్టకేలకు దాన్ని చంపుతాడు. ఈలోగా హేరంబుడు అతనిని వెదకుచు అతనిని కలుసుకుంటాడు. ఆకలిదప్పులతో వారు నీటికై వెదుకుతూ, అటుగా వచ్చుచున్న ఒక మునిని నీటికై సంప్రదిస్తారు. ఆముని వారిద్దరినీ తన ఆశ్రమానికి తీసికొని వెళ్ళి, వారిని సత్కరించి, సేదతీరిన పిమ్మట తాను పవిత్రంగా సంపాదించిన ఉంచిన ధాన్యంతో నిండిన అన్నము, సుత్తపిండి (పేలపిండి) తో భోజనం పెడతాడు.

శత్రుమర్దనుడు ఎంతో ఆదరంతో అన్నాన్ని తింటాడు. కాని నడమంత్రపు సిరినందిన హేరంబుడు మాత్రం, ఆ అన్నం బాగోలేదని దుర్భాషలతో విమర్శిస్తూ, కొంతతిని కొంత విడిచి, మధ్యలో లేచిపోతాడు. రాకుమారుడు మాత్రం ఆ అన్నమును అత్యంత గౌరవంతో కళ్లకద్దుకుని, క్రిందపడిన దానిని కూడా మహాప్రసాదంగా స్వీకరిస్తాడు. తరువాత ఇద్దరూ ఇల్లు చేరుకుంటారు.

పవిత్రమైన ఆ యన్నమును భుజించినందువల్ల ఇరువురకు మోక్షపురియైన కాశీవాసం, మరియు ఉత్తమమైన బ్రాహ్మణవంశంలో జన్మ లభించాయి. అన్నమును అత్యంత గౌరవంతో తిన్నందువల్ల శత్రుమర్దనుడు బహుధనసంపదలు కలవాడైనాడు. అన్నమును నిందించిన కారణంగా, హేరంబుడు కటిక దరిద్రుడైనాడు. ఆ శత్రుమర్దనుడే మీ యన్న దేవదత్తుడు. హేరంబుడే నీవు. నీకు దారిద్ర్యము తొలగవలెనన్న శ్రీ కాశీపురాధీశ్వరి యైన **అన్నపూర్ణా వ్రతము**చేసి, ఆమె యనుగ్రహమును పొందుము" అని చెప్పెను. వ్రతవిధానమును అడుగునంతలో అతనికి మెలుకవ వచ్చెను.

## ధనంజయుని తపన

నాటినుండి ధనంజయుడు వ్రతవిధానము కొరకు బహుగ్రంథములను పరిశీలించి, పలువురుపండితులను సంప్రదించి, ఎట్లయినను దానిని తెలిసుకొనవలెనని చాలా దేశములు తిరుగుతూ, కామరూపదేశానికివచ్చి, కామాక్షీ దేవిని పూజించి, అక్కడ ఒక సరోవరతీరములో కొందరు స్త్రీలు పార్వతీదేవిని పూజించడం చూసి, వారినడిగి వారు చేస్తున్నది **అన్నపూర్ణాదేవి వ్రత**మనిన్నీ, దాని విధానాన్ని పూర్తిగా తెలిసికొని సంతోషముతో ఇంటికి తిరిగి వచ్చి యథావిధముగా వ్రతమునాచరించి అన్నపూర్ణాదేవి కృపకు పాత్రుడై బహుధనవంతుడైనాడు.

ధనాధిక్యముచే కామాతురుడై ద్వితీయ వివాహము కూడా చేసికొని సుఖించుచుండెడివాడు. సుఖలాలసతోనున్నను అన్నపూర్ణావ్రతమును మాత్రము వీడక చేయుచుండెడివాడు. వ్రతదీక్షలో తోరమును ధరించి, అతడు రెండవ భార్యతో నొకరాత్రి గడిపెను. ఆ సమయాన ఆమె అతని కుడిచేతికున్న

తోరమును చూచి, అది సవతియతనిని వశీకరణమునకై కట్టినదని తలంచి, దానిని నెమ్మదిగా సంగ్రహించి, దాసికి యిచ్చి దానిని నిప్పులో పడవేయించెను.

మరునాడు ధనంజయుడు వ్రతసమయంలో తోరము లేకపోవుట చూచి మరియెక తోరమును పూజించి ధరించెను. కాని వ్రతము ఫలించకపోగా మునపటి కన్నా దారిద్ర్యము ఆకలి బాధలననుభవించవలసి వచ్చెను. పూర్వమిట్టి దశలో లభించిన బిచ్చము కూడా యిప్పుడు లభించకపోగా, తుదకు ఆత్మహత్య చేసికొనదలచి బావిలో పడెను. అట్లు బావిలోపడి అతడు మరణించలేదు సరికదా, ఒక మార్గముగుండా శ్రీ అన్నపూర్ణా విశ్వనాథులు కొలువున్న ప్రదేశమును చేరుకుని, వారి కృపకు పాత్రుడయ్యెను.

అన్నపూర్ణాదేవి అతనిని అనుగ్రహించి మరల కాశీనగరమునకేగి విశ్వనాథుని మందిరమునకు దక్షిణముగా తనకు మందిరము నేర్పరచి యథావిధిగా వ్రతము నాచరింపుమని, తానచ్చట స్వయముగా అవతరించుదునని అనుగ్రహించెను. విశ్వనాథుడు దండపాణి అతనికి సహకరించునని వరమిచ్చెను.

ధనంజయుడానందముతో కాశీకి వచ్చి, అన్నపూర్ణా మందిరమును నిర్మించి, శ్రీఅన్నపూర్ణావ్రతాన్నాచరించి, అన్నకూటమును నివేదించి, అన్నపూర్ణామాత అనుగ్రహమునకు పాత్రుడై, తరించినాడు.

ఇట్లీ కథను శ్రీకృష్ణుడు ధర్మరాజునకు చెప్పి, శ్రీరామచంద్రమూర్తి కూడా ఈ వ్రతమునాచరించినట్లు చెప్పి, ఈ వ్రతము నాచరించిన వారందరూ ఇహమున భాగ్యవంతులై, తుదకు అన్నపూర్ణాదేవి సాయుజ్యమును పొందుతారని చెప్పి చివరగా–

**వృషభేంద్ర గతిం వన్దే చంద్రచూడార్ధధారిణమ్।**

**కరుణార్ద్రదృశాం దేవీం అన్నపూర్ణాం గిరీంద్రజామ్॥** –అని అన్నపూర్ణా విశ్వనాథులకు నమస్కరించి విరమించెను.

స్వల్పసమయం(ఒక రోజు)లో వ్రతాన్నాచరింపదలచినవారుకూడా, ఈ అన్నపూర్ణావ్రత కథాసంగ్రహమును పఠించి తరించగలరు.

**<u>శుభం భూయాత్</u>**

## అన్నపూర్ణాష్టోత్తరశతనామస్తోత్రమ్

శ్రీమాతా–శ్రీమహాదేవీ–శ్రీమతీ–శ్రీప్రదాయినీ।
అన్నపూర్ణా–సదాపూర్ణా–పూర్ణబ్రహ్మస్వరూపిణీ॥ (1–7)
ఆనందపూర్ణా–చానందా–ఆనందవనవాసినీ।
నిత్యాన్నదాననిరతా–నిత్యానందప్రదాయినీ॥ (8–12)
అన్నదా–వసుదా–శ్రీదా–ఆఖణ్డలసమర్చితా।
అన్నార్తిహారిణీ–నిత్యా–నిఖిలాగమసంస్తుతా॥ (13–19)
అన్నప్రదానసంతుష్టా–క్షుద్బాధావినివారిణీ।
అన్నాహుతిసమారాధ్యా–అన్నరాశికృతాలయా॥ (20–23)
భిక్షాన్నదాననిరతా–భిక్షుకీకృతశంకరా।
కుక్షిస్థాఖిలబ్రహ్మాణ్డ సంరక్షణపరాయణా। (24–26)
కనత్కనకదర్వీకా–కలశాంచత్కరాంబుజా।
దరహాసకృతాహ్వాన సమర్చితసదాశివా॥ (27–29)
అవ్యాజకరుణాపూర్ణా–కరుణావరుణాలయా।
కాశీపురాధినాథా చ–కాశీవాసఫలప్రదా॥ (30–33)
విశ్వేశ్వరప్రాణనాథా–విశాలాక్షీ–విభూతిదా।
విశ్వనాథసమారాధ్యా–విశ్వకల్యాణకారిణీ॥ (34–38)
విశ్వసూ–ర్విశ్వనాథా చ–విశ్వనాథవిలాసినీ।
మాధవార్చ్యా–మాధవశ్రీః–మాధవీపరిసేవితా॥ (39–44)
శ్రీఢుంఢిరాజజననీ–దణ్డపాణిసమర్చితా।
కాలభైరవసంసేవ్యా–వారాహీపరిరక్షితా॥ (45–48)
కాశికాకాశినీ–కాశీ–కాశికాపురగౌరవా।
కాశికాకల్పలతికా–కాశీనాథకుటుంబినీ॥ (49–53)
గుహాంబా–గురుమూర్తిశ్చ–గుహ్యకేశార్చితాంఘ్రికా।
గుహావాసా–గుహారాధ్యా–గుహ్యగోప్త్రీ–గుణిప్రియా॥ (54–60)
గంగారాధ్యా చ–గంభీరా–గంగాతీరకృతాలయా।
గంగాజలాభిషేకార్చ్యా–గంగాధరప్రియాంగనా॥ (61–65)

భవానీ–భావనాగమ్యా–భవసాగరతారిణీ।
మణికర్ణికాభిషిక్తాంఘ్రిః–మణికర్ణీపవిత్రిణీ॥ (66–70)
షట్పంచాశద్గణేశార్చ్యా–షడాననసమర్చితా।
గణేశార్చనసంతుష్టా–మూలాధారసముత్థితా॥ (71–74)
హవ్యవాహనసంసేవ్యా–స్వాధిష్ఠానసముజ్జ్వలా।
మణిపూరార్చితా–సౌమ్యా–జలతత్త్వానుభావితా॥ (75–79)
విశుద్ధిచక్రసంపూజ్యా–శుద్ధవిద్యా–సదాశివా।
ఆజ్ఞాచక్రాంతరాళస్థా–చిత్కళా–చిన్మయీ–శివా॥ (80–86)
సహస్రారసమారూఢా–సుధాసారాభివర్షిణీ।
షట్చక్రమధ్యగా–శాంతా–సదాశివసమన్వితా॥ (87–90)
శివదా–శర్మదా–శ్రీదా–సుఖదా–శాంతిదా– శుభా।
శాంభవీ–శాంభవారాధ్యా–శంకరీ–శంకరాన్నదా॥ (91–100)
నిత్యానురక్తభిక్షాన్నసంతర్పితసదాశివా।
నమస్కృతజనాభీష్టవరదానసముత్సుకా॥ (101–102)
ఆదిశక్తి–రమేయాత్మా–జ్ఞానవైరాగ్యమోక్షదా।
శ్రీపాదుకార్చితపదా–సర్వదా–సర్వమంగళా॥ (103–108)

---0---



# శ్రీఅన్నపూర్ణాష్టోత్తరసహస్రనామస్తోత్రమ్

విశ్వేశం మాధవం ఢుంఢిమన్నపూర్ణాం చ కాశికాం।
భైరవం దణ్డపాణిం చ నమస్కృత్య తదాజ్ఞయా॥
కాశీవాసం ప్రకల్ప్యాశు సుధీః శ్రీపాదుకాభిధః।
పరాపూర్వకానంద నాథోఽయం కురుతే స్తవమ్॥

నాయం కర్తా న భోక్తాత్ర సర్వం సర్వేశ్వరేశ్వరీ।
గురోరనుగ్రహశ్చైవ నిదానమితి మన్మహే॥

దేశికం శంకరాచార్యమాదౌ నత్వా యథావిధి।
గుర్వాశిషం పమాసాద్య తదనుగ్రహలబ్ధధీః॥
'శ్రీపాదుకా' నామధృత్వా కేదారస్థం మహేశ్వరం।
గౌరీం గణపతిం బాలాం బ్రహ్మవిద్యామనుస్మరన్॥
అన్నపూర్ణాపరాంబాయాః దివ్యం నామసహస్రకం।
దీక్షితః కురుతే చైవం కాశీవాసవ్రతే రతః॥

హరిః ఓం శ్రీ మహాగణాధిపతయే నమః। శ్రీగురుభ్యో నమః।
అస్య శ్రీ అన్నపూర్ణాష్టోత్తరసహస్రనామస్తోత్ర మాలామహామంత్రస్య,
'శ్రీపాదుకా' ఋషిః। అనుష్టుప్ఛన్దః। జ్ఞానవైరాగ్యమోక్షదా శ్రీఅన్నపూర్ణేశ్వరీ
పరాదేవతా। ఐం బీజమ్। హ్రీం శక్తిః। శ్రీం కీలకమ్। మమ
శ్రీఅన్నపూర్ణాంబానుగ్రహసిద్ధ్యర్థే జపే వినియోగః-

## ధ్యానమ్

శ్లో॥ కుక్షిస్థాఖిలలోకరక్షణకరీ శ్రీకుణ్డలీ శ్రీకరీ।
సాక్షాన్మోక్షకరీ సదా శివకరీ సౌభాగ్యసంపత్కరీ।
మోక్షద్వారకవాటపాటనకరీ కాశీపురాధీశ్వరీ।
భిక్షాం మే ప్రదదాతు భక్తవరదా మాతాఽన్నపూర్ణేశ్వరీ॥

లం పృథ్వీ తత్త్వాత్మికాయై అన్నపూర్ణాదేవ్యై నమః గంధం లేపయామి।
హం ఆకాశతత్త్వాత్మికాయై అన్నపూర్ణాదేవ్యై నమః పుష్పం పూజయామి।
యం వాయుతత్త్వాత్మికాయై అన్నపూర్ణాదేవ్యై నమః ధూపమాఘ్రాపయామి.
రం వహ్నితత్త్వాత్మికాయై అన్నపూర్ణాదేవ్యై నమః దీపం దర్శయామి.
**వం అమృతతత్త్వాత్మికాయై అన్నపూర్ణాదేవ్యై నమః అమృతోపహారనైవేద్యం సమర్పయామి.**
**సం సర్వతత్త్వాత్మికాయై అన్నపూర్ణాదేవ్యై నమః సర్వోపచారపూజాంసమర్పయామి.**
(మంత్రోపదేశము పొందినవారు ఋషిచ్ఛందోన్యాసపురస్సరముగా మూలమంత్రమును యథాశక్తి 108లేదా 1008 పర్యాయములు జపించి ఈ స్తోత్రమును మాలామహామంత్రముగా జపించవచ్చును. మంత్రోపదేశము లేనివారు– **"మమ జ్ఞానవైరాగ్యమోక్షాది సర్వవిధ శ్రేయస్సిద్ధ్యర్థం శ్రీఅన్నపూర్ణాంబాష్టోత్తరసహస్రనామ స్తోత్రపారా యణమహం కరిష్యే"**–అని సంకల్పించి స్తోత్రమును పారాయణ చేసుకోవచ్చును. ఇతరచింతనలు వీడి పారాయణచేసికోవడం వల్ల పరిపూర్ణంగా పరదేవతానుగ్రహం కలుగుతుంది.)

------0-----

## అథ శ్రీ అన్నపూర్ణాష్టోత్తరసహస్రనామస్తోత్రమ్

### శ్రీంబీజనవనామావళిః –

శ్రీమాతా– శ్రీమహాదేవీ– శ్రీమతీ– శ్రీమహేశ్వరీ।
శ్రీంబీజజపసంతుష్టా– శ్రీంబీజకృతసంస్థితిః॥ (01–06)
శ్రీంబీజార్చితపాదాబ్జా– శ్రీంబీజాంబుజభృంగికా।
శ్రీంబీజసంవిదుత్ఫుల్ల సహస్రారకృతాలయా॥ (07–09)

### మంత్రోద్ధారగర్భితనామావళిః –

ఓంకారపంజరశుకీ– చోంకారాంగణదీపికా।
ఐంబీజజపసంతుష్టా– ఐంకారాంబుధిచంద్రికా॥ (10–13)
హ్రీంకారీ– హ్రీంస్వరూపా చ– హ్రీంబీజాంగణదీపికా।
శ్రీంబీజార్చనసంతుష్టా– శ్రీధామా– శ్రీప్రదాయినీ॥ (14–19)
క్లీంబీజార్చితపాదాబ్జా– క్లీంబీజజపసంస్తుతా।
నమోఽన్తమంత్రసంతుష్టా– నమస్కృతవరప్రదా॥ (20–23)
భగవత్యన్నపూర్ణేశీ– భవసాగరతారిణీ।
మమతాఽహన్తాదిద్వంద్వ నిర్మూలనకరీ– శివా॥ (24–27)
అభిలషితంప్రయచ్ఛన్తీ– అనఘాఽన్నార్తినాశినీ।
అన్నం బహుకుర్వన్తీ–అన్నపూర్ణాఽమరార్చితా॥ (28–33)
దేహిదేహాంతరస్థా చ– దివ్యజ్ఞానప్రదాయినీ।
స్వాహాస్వధాదిసంసేవ్యా– స్వస్వరూపప్రబోధినీ॥ (34–37)

### పాదుకాదిమకుటాంతనామావళిః –

పాదుకీకృతశ్రీపాదుకార్చితాంఘ్రిసరోరుహా।
పాదాధఃస్థలసంశోభిశంఖచక్రాదిలాంఛనా॥ (38–39)
నమస్కృతజనాభీష్ట వరప్రదపదాంబుజా।
సురాసురశిరోరత్న శాణీకృతనఖాంగుళిః॥ (40–41)
సమున్నతక్రమోల్లాసి ప్రపదద్వయశోభితా।
గూఢగుల్ఫా– పీనజంఘా– వామోరూ–ర్వరదాయినీ॥ (42–46)

విశాలజఘనా చైవ-అణుసూక్ష్మకటిస్థలీ।
మరాళీమందగమనా-శింజన్నూపురనిక్వణా॥ (47-50)
సముదంచత్కటీశోభి క్వణత్కింకిణిమేఖలా।
అరుణారుణవర్ణాభ దుకూలపరిశోభితా॥ (51-52)
వళిత్రయీసమాశ్లిష్ట కృశోదరసుమధ్యమా।
నాభీకుణ్డసముద్భూత రోమరాజివిరాజితా॥ (53-54)
లసత్సంగీతసాహిత్య సంభావితస్తనద్వయీ।
కనకాంగదకేయూర కమనీయభుజాన్వితా॥ (55-56)
కనత్కనకదర్వీక కలశాన్వితహస్తకా।
దరహాససముత్థాన సమర్చితమహేశ్వరా॥ (57-58)
నిత్యపాయసభిక్షాన్న సంతర్పితసదాశివా।
చరాచరప్రాణికోటి క్షుద్బాధావినివారిణీ॥ (59-60)
నానారత్నమనోహారి హారశోభితకంధరా।
ముఖదర్పణవృంతాభ చుబుకశ్రీవిరాజితా॥ (61-62)
బింబోష్ఠీ- కంబుకంఠీ చ-హాసోల్లాసికపోలభూః।
దాడిమీబీజసందోహ దంతపంక్తివిరాజితా॥ (63-66)
జితచంపకనాసాభా-నాసాభరణభాసురా।
చంద్రార్కానలనేత్రా చ-చంద్రికాశీతలేక్షణా। (67-70)
కబరీభరసంశోభి దివ్యపుష్పసుగంధికా।
ద్వాదశాదిత్యరత్నాఢ్య మకుటాంచితమస్తకా॥ (71-72)

## మాతృకాక్షరనామావళిః

### -అ-

'అథ' స్వరూపాఽన్నదాత్రీ- అకారాద్యక్షరాత్మికా।
అన్నదాఽన్నరూపాచ- అన్నరాశికృతాలయా॥ (73-78)
అన్నార్థికల్పలతికా- అన్నదానరతోత్సవా।
అమృతాన్నప్రదాత్రీచ-అన్నార్చితసదాశివా॥ (79-82)

అన్నరాశ్యైకనిలయా- అన్నరాశిప్రవర్ధినీ।
అన్నప్రసూతి-రన్నేశీ- అన్నార్తిహరణోద్యతా॥ (83-87)
అన్నార్చనసుసంప్రీతా- అర్చితానందవర్ధినీ।
అన్నపూర్ణేశ్వరీ చైవాఽన్నాహుతిసమర్చితా॥ (88-91)
అవ్యక్తానంతమహిమా- అన్నమాహాత్మ్యదర్శినీ।
అదితిశ్చాఽమరేశీ చ- అమరేశార్చితాంఘ్రికా। (92-96)
అరూపా-ఽనేకరూపా చ-అప్రమేయా-ఽఖిలా-ఽవ్యయా।
అరుణా- ఽవ్యాజకరుణాఽఽభరణా-ఽరివినాశినీ। (97-105)
అమలా- ఽచంచలా-ఽవ్యక్తా-అణుసూక్ష్మసుమధ్యమా।
అద్రిజా-ఽద్భుతచారిత్రా- ఽపర్ణా -ఽనుల్లంఘ్యశాసనా॥ (106-113)
అభీష్టసిద్ధిదాత్రీ చ-అణిమాద్యష్టసిద్ధిదా।
అద్వైతవిద్యాసర్వస్వా- అఖిలాగమపూజితా॥ (114-117)
అహంతామమతాహంత్రీ- అద్వయానందవర్ధినీ।
అనంతదాఽనంతాక్షీ- అనంతగుణశాలినీ॥ (118-122)
అభవాఽభయదా చైవ-అభవానందదాయినీ।
అజ్ఞానాంధకారనాశి-న్యాశుసిద్ధిప్రదాయినీ॥ (123-127)

## ఆ

ఆకారరూపి-ణ్యాద్యా చ- ఆఖణ్డలసమర్చితా।
ఆధారాంబురుహారూఢా- ఆధారాధేయవర్జితా॥ (128-132)
ఆదిదేవీ-చాదిశక్తిః-ఆత్మారామవరప్రదా।
ఆదిదేవాంకపీఠస్థా-ఆదిమధ్యాంతవర్జితా॥ (133-137)
ఆదిత్యతేజా-చాంబా చ-ఆకాశాదిజగత్ప్రసూః।
ఆదిమాతా-చాదిలక్ష్మీః-ఆధివ్యాధివినాశినీ॥ (138-143)
ఆబ్రహ్మకీటజననీ-ఆగమాంతప్రకీర్తితా।
ఆత్మానాత్మవివేకాతిశయజ్ఞానప్రదాయినీ॥ (144-146)
ఆశాపాశవినిర్ముక్తా- ఆంతరస్థా-ఽశుసిద్ధిదా।
ఆదితేయార్చితపదా- ఆనందవనవాసినీ॥ (147-151)

ఆత్మారామా-ఽఽత్మసంతుష్టా-చాత్మారామానుచింతితా।
ఆత్మజ్ఞా-చాఽఽత్మనిష్ఠాచ- ఆత్మజ్ఞానప్రదాయినీ॥ (152-157)
ఆత్మసూ-రాత్మరూపాచ-ఆంతరస్థా-ఽఽఽశుతోషిణీ।
ఆబాలగోపవిదితా- చాపన్నజనపాలినీ॥ (158-163)

**ఇ**

ఇకారరూపి-ణీకార స్తుత్యా-చేరమ్మదప్రభా।
ఇష్టదా-చేంద్రసంసేవ్యా-ఇంద్రాణ్యర్చితపాదుకా॥ (164-169)
ఇహాముత్రార్థఫలదా- ఇందిరారమణార్చితా।
ఇచ్ఛాశక్తిస్వరూపా చ- ఇందీవరసులోచనా॥ (170-173)
ఇతిహాసపురాణాను కీర్తితా-చేందిరార్చితా।
ఇంద్వగ్నిరవినేత్రా చ-ఇందుబింబాననద్యుతిః॥ (174-177)
ఇలాధారా-చేంద్రశక్తిః- ఇంద్రచాపసమప్రభా।
ఇజ్యాసమర్చితా-చేభ గామినీ-చేష్టదాయినీ॥ (178-183)

**ఈ**

ఈకారరూపా-చేశానీ- ఈప్సితార్థఫలప్రదా।
ఈశప్రియా-చేశ్వరేడ్యా- ఈశ్వరాన్నప్రదాయినీ॥ (184-189)
ఈశ్వరీశక్తి- రీకార శుక్తిమౌక్తికరూపిణీ।
ఈకారకల్పవృక్షశ్రీః- ఈంబీజామృతవర్షిణీ॥ (190-194)
ఈంచతుష్టయవాచ్యశ్రీః- ఈంబీజార్చితపాదుకా।
ఈశ్వరోగ్రతపస్సిద్ధిః-ఈశ్వరప్రాణవల్లభా॥ (195-198)
ఈశా-చేశానసంపూజ్యా-ఈశ్వరార్ధాంగరాజితా।
ఈశానబద్ధమాంగల్యసూత్రరాజితకంధరా॥ (199-202)

**ఉ**

ఉత్తమాన్నప్రదాత్రీ చ- ఉద్ధూతాఖిలకల్మషా।
ఉత్తారితాశ్రితజనా-ఉత్తుంగస్తనమణ్డలా॥ (203-206)
ఉమాదేవీ-చోజ్జ్వలాభా-ఉత్ఫుల్లాబ్జదళేక్షణా।
ఉద్యద్భానుసహస్రాభా-ఉత్తరోత్తరవృద్ధిదా॥ (207-211)

ఉత్సంగధృతవిఘ్నేశీ- ఉడురాజసమర్చితా।
ఉత్సంగాసీనషడ్వక్త్రా-ఉత్తరాశాద్రివాసినీ॥ (212-215)

**ఊ**

ఊకారరూపి-ణ్యూర్ధ్వాచ-ఊహాపోహవివర్జితా।
ఊర్జస్వతీ-చోర్ధ్వగామి- న్యూర్ధ్వరేతానుౖ చిన్తితా॥ (216-221)

**ఋ**

ఋకారార్చ్యా- ఋషిస్తుత్యా- ఋషిమణ్డలసేవితా।
ఋగాదివేదసంస్తుత్యా- ఋషిధర్మప్రవర్తినీ॥ (222-226)
ఋతుకర్త్రీ-ఋక్షసేవ్యా- ఋక్షాధిపకిరీటినీ।
ఋగ్యజుస్సామమంత్రార్చ్యా- ఋణత్రయవిమోచనీ॥ (227-231)
ఋతంభరా- ఋతప్రీతా- ఋజుమార్గప్రవర్తినీ।
ఋగాదివేదజననీ- ఋభ్వర్చితపదాంబుజా॥ (232-236)

**ౠ**

ౠకారార్చితపాదాబ్జా- ౠంబీజన్యస్తయంత్రిణీ।
ౠంబీజజపసంతుష్టా- ౠక్షాకారాంకుశోజ్జ్వలా॥ (237-240)

**ఌ**

ఌకారరూపా- ఌంబీజ న్యాసశోభితయంత్రకా।
ఌంబీజజపసంప్రీతా- ఌంబీజన్యస్తమాతృకా॥ (241-244)

**ౡ**

